ఏప్రిల్ 2020 • ₹ 15

సరస సలిల

Saras Salil

రాజకీయ సామాజిక మాసపత్రిక

ఈ రోజు కూడా నేను 'పింక్ గర్ల్'నే – తాప్సీ పన్నూ

గ్రామీణ బాలికల్లో పెళ్లికి ముందు సెక్స్

మితిమీరుతున్న కులతత్వ విషం

సబ్ స్క్రైబ్ చేయడానికి 7093990343 నెంబర్ కు మెసేజ్ చేయండి.లేదా delhipress.in చూడండి.
తదుపరి 'ఇ-సంచిక ఉచితం' గా పొందేందుకు పై నెంబర్ కు మెసేజ్ చేయండి.

ZEE LABORATORIES

కోట్లమంది వాడుతున్నారు

ముడతలు | నల్లటి వలయాలు | మచ్చలు

MYFAIR

రూపాన్ని తీర్చిదిద్దండి, చర్మాన్ని మెరిపించండి

- క్రీమ్
- సబ్బు
- సన్ స్క్రీన్
- ఫేస్ వాష్

సంపూర్ణ కాస్మెటిక్ శ్రేణి
అన్ని ప్రముఖ మెడికల్ స్టోర్లలో లభిస్తుంది
9896134500

A Product of
ZEE LABORATORIES LTD.

Online Shopping:
www.myfair.in

క్లియర్ హ్యాండ్ శానిటైజర్
ఇక్కడి నుంచి మీరు పొందవచ్చు
amazon

కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించండి

ZEELAB PHARMACY

సబ్బుతో పదే పదే చేతులు కడుక్కోండి.
ఇంటి బయట తక్షణం క్రిములను చంపేందుకు హ్యాండ్ శానిటైజర్ వాడండి.
మీకు జలుబు, దగ్గు జ్వరం లేదా శ్వాస పీల్చటంలో ఇబ్బంది ఉన్నట్లయితే డాక్టర్ సలహా తీసుకోండి.

జీ ల్యాబ్ ఫార్మసీ తరపున ప్రజా ప్రయోజనార్థం జారీ

హెల్ప్‌లైన్ నెంబర్
9896062855
9896062292

సరళి

(రాజకీయ, సామాజిక మాసపత్రిక)

వ్యవస్థాపకులు
విశ్వనాథ్ *(1917-2002)*

ఏప్రిల్ 2020 సంచిక - 276

Saras Salil (Telugu) April 2020

ఎడిటర్ & పబ్లిషర్ పరేష్‌నాథ్

***Editor, Publisher & Printer** PARESH NATH.*
Head Office: Delhi Press, E-8, Jhandewala Estate, Rani Jhansi Road, New Delhi - 110 055

ఎడిటర్ & పబ్లిషర్ పరేష్‌నాథ్

ప్రధాన సంపాదకీయ కార్యాలయం & వ్యాపార ప్రకటనలు : ఢిల్లీ ప్రెస్ భవన్, ఇ - 8, జండేవాలా ఎస్టేట్, రాణి ఝాన్సీ రోడ్, న్యూ ఢిల్లీ - 110 055. స్థానిక సంపాదకీయ కార్యాలయం : 122, చెనాయ్ ట్రేడ్ సెంటర్, 116, పార్క్‌లేన్, సికింద్రాబాద్ - 500 003. ఫోన్ : 27896947, ఇ-మెయిల్ : **delhipresshyd@rediffmail.com** బ్రాంచి ఆఫీసులు : 31, గ్రౌండ్ ఫ్లోర్, నారాయణ్ ఛాంబర్స్, ఆశ్రమ్ రోడ్, అహ్మదాబాద్ - 380 009 నెం. 11, ఫస్ట్ క్రాస్, బబ్సా గార్డెన్, శివాజీ నగర్, బెంగళూరు - 560 051 ఎ - 4, శ్రీరాం ఇండస్ట్రియల్ ఎస్టేట్, జిడి అంబేద్కర్ మార్గ్, వడాలా, ముంబై - 400 031 16 ఎ, అమృతా బెనర్జీ రోడ్, మొదటి అంతస్తు, కాళీఘాట్, కోల్‌కతా - 700 026 14, మొదటి అంతస్తు సీవన్స్ కాంప్లెక్స్, 150/80, హామిల్టన్ రోడ్, చెన్నై - 600 008 ఫ్లాట్ నెం: బి - జి 3, 4, సుభూమార్, లక్నో - 226 001 111, ఆషియానా టవర్స్, ఎగ్జిబిషన్ రోడ్, పాట్నా - 800 001 జి - 7, పయనీర్ టవర్స్, మెరీన్ డ్రైవ్, కొచ్చిన్ - 682 031 గీతాంజలి టవర్, షోపు నెం: 114, డా॥ వ్యాస్ హాస్పిటల్ ఎదురుగా, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302 006 12 - బి, మహారాణా ప్రతాప్ నగర్, జోన్ 1, భోపాల్ - 462 011.

© ఢిల్లీ ప్రెస్ వారి ప్రాథమ్యపూర్వక అనుమతిలేదే ఈ పత్రికలో ప్రచురితమైన ఫోటో, కథ, వ్యాసం, మరే ఇతర రచన గానీ అనువదించటానికి అనుమతించబడదు.
పరస పలిలలో ప్రచురితమైన రచనలు, వాటిలోని ఊరి పేర్లు, పాత్రలు, సంఘటనలు కేవలం కల్పితాలు మాత్రమే. ఇవి ఏ వ్యక్తిని, సంస్థను ఉద్దేశించి ప్రచురించినవి కావు.

ఢిల్లీ ప్రెస్ పత్ర ప్రకాశన్ ప్రైవేట్ లిమిటెడ్ కోసం ప్రచురణ, ముద్రణకర్త పరేష్‌నాథ్ ద్వారా ఢిల్లీ ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్, డీఎల్‌ఎఫ్ - 50, ఇండస్ట్రియల్ ఏరియా, ఫరీదాబాద్, హర్యానా - 121003 : ఢిల్లీ ప్రెస్, ఇ-8, జండేవాలా ఎస్టేట్, న్యూఢిల్లీలో ముద్రణ, ఇ-8 ఝాండేవాలా ఎస్టేట్, న్యూఢిల్లీ నుంచి ప్రచురితం.
రచయితలకు : మీ రచనలతోపాటు స్టాంపు అంటించిన చిరునామా కవరు తప్పక పంపండి. లేకపోతే తిప్పి పంపలేము. మీ రచనలను తెల్ల కాగితంపై స్పష్టమైన పదాలతో వ్రాయండి. టైపు చేసి పంపిన కథలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

Printed, Published and Edited by Paresh Nath on behalf of Delhi Press Patra Prakashan Private Limited at E-8, jhandewala Estate, New Delhi-110055. Printed by PSPC Press Private Limited 50 DLF Industrial Area Phase-1, Faridabad, Haryana - 121003

COPYRIGHT NOTICE
© DELHI PRESS PATRA PRAKASHAN PTE. LTD., NEW DELHI - 110 055. INDIA.
No article, story, photo or any other matter can be reproduced from this magazine without written permission. **THIS COPY IS SOLD ON THE CONDITION THAT JURISDICTION FOR ALL DISPUTES CONCERNING SALE, SUBSCRIPTION AND PUBLISHED MATTER WILL BE COURTS / FORUMS / TRIBUNALS AT DELHI AND IT WILL NOT BE EXPORTED OUT OF INDIA WITHOUT EXPRESS PERMISSION OF THE PUBLISHERS.** The Publishers retain the right to stop any unauthorised export and claim damages.

ప్రధాన డిస్ట్రిబ్యూటర్
ఢిల్లీ ప్రకాశన్ వితరణ్ ప్రై. లి.
ఇ-8 జండేవాలా ఎస్టేట్, రాణీ ఝాన్సీ మార్గ్,
న్యూ ఢిల్లీ - 110055

Rates : Inland : One copy Rs. 15.
One year Rs.295, Two years Rs. 570. Regd Post

సంపాదకీయం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌లో 36 గంటల పర్యటన కోసం దేశంలో చేసిన ఏర్పాట్లు మితిమీరిన వెర్రితనానికి నిదర్శనం. డొనాల్డ్ ట్రంప్ అమెరికాలో ఎన్నికైన దేశాధ్యక్షుడే, బహుశా 2020 ఎన్నికల్లో కూడా మరోసారి గెలుపొందవచ్చు. కానీ ఆయన ప్రపంచ నాయకుడో లేక అమెరికా ప్రజా నాయకుడో కాదు. ఆయన కేవలం అవకతవకలు, రష్యా దయతో అమెరికాలోని తెల్లవారి డిమాండ్లు తీర్చే ఫక్తు వెర్రి వ్యాపారవేత్త. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో చొరబడి వ్యాపారం తరహాలోనే వైట్ హౌస్‌ని నడిపిస్తున్నాడు.

ఆయన అమెరికాలోని సర్వోన్నత పదవిలో ఉన్నందున గౌరవానికి అర్హుడే. కానీ మనం పూర్తిగా మనసును, హృదయాన్ని అర్పించేంత అవసరం లేదు. ఆయనకు స్వాగతం ఒక సాధారణ దేశాధ్యక్షుడుని తరహాలోనే ఉండాల్సింది. ఆయనతో వ్యాపారం, విదేశాంగ విధానాలపై ఒప్పందం చేసుకోవాల్సింది. కానీ ఇంత హడావిడి సృష్టించటమంటే మన బలహీనతను ప్రదర్శించుకోవటమే.

అమెరికా ఇప్పుడు భారత్‌లాంటి దేశాలకు ఏమీ ఇవ్వలేదు. ఒకప్పుడు పబ్లిక్ లా 480 ప్రకారం అమెరికా భారత్‌లోని కరువు ప్రాంతాలకు ఉచితంగా గోధుమలు ఇచ్చింది. ఇవాళ మన గోదాములే నిండుగా ఉన్నాయి. భారత్ అమెరికా నుంచి ఏది పొందినా అవి ఖరీదుకే, కానీ ఉచితం కాదు. అమెరికా భారతీయ విదేశాంగ విధానంలో ప్రత్యేక సహాయం ఏమీ చేయట్లేదు. అమెరికాలో లక్షల మంది భారత సంతతి పౌరులు, ఇతర రకాల వీసాలపై పని చేస్తున్నారు. కానీ ఇదేమీ దేశాధ్యక్షుని దయ కాదు. వారి పని అమెరికాకు అవసరం.

అమెరికా ఇప్పుడు అత్యంత దృఢమైన రెండో ప్రజాస్వామ్య దేశమనే దర్పం కూడా చూపలేదు. ఎందుకంటే భారత్, అమెరికా రెండింట్లో పౌరుల స్వేచ్ఛ నేడు తీవ్ర ప్రమాదంలో పడింది. అమెరికన్ జైళ్లు లక్షల మంది ఖైదీలతో నిండిపోయాయి. భారతీయ జైళ్లు పీడిత కేంద్రాలయ్యాయి. శిక్ష పడకుండానే ఏళ్ల తరబడి ఖైదీలుగా మగ్గుతున్నారు. భావ ప్రకటన స్వేచ్ఛపై అమెరికా, భారత్ రెండింట్లో ప్రభుత్వం లేదా వ్యాపార గ్రహణం పట్టింది.

అమెరికా ఇప్పుడు ఏ కోణంలోనూ ప్రపంచానికి పెద్దన్న కాదు. భారత్ ఏ తీరుగనూ ఆదర్శవంతమైన అభివృద్ధి చెందుతున్న దేశం కాదు. ఇలాంటప్పుడు అమెరికా అధ్యక్షుడికి మోకరిల్లటం మూర్ఖత్వమే. అందుకే డొనాల్డ్ ట్రంప్‌పై జనంలో పెద్ద క్రేజ్ ఏమీ లేదు. టీవీ మీడియా దాన్ని తమాషా తరహాలో చూపించింది. కిరాయి జనం మాత్రమే రోడ్ల మీదికొచ్చి కనిపించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఈ పర్యటన తాత్కాలిక ఉత్తుత్తి ప్రహసనమే.

★★★

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం నేడు ప్రభుత్వానికి ఏమాత్రం బాధ కలిగించట్లేదు. పురాణాల్లో పదే పదే ఇలా చెప్పే వారు. శూద్రులు, అరణ్యవాసులు తక్కువ స్థాయిలోనే బతికేందుకు అలవాటు పడాలి. రాజులు వారి నుంచి ఏదైనా లాక్కోవచ్చు. ఇలా పురాణంలో రాసారు. రాజులు ప్రజల నుంచి ధనం వసూలు చేసి బ్రాహ్మణులకు దానం చేయాలి. ఇప్పుడు దేశమంతటా ప్రభుత్వాలు ఇదే చేస్తున్నాయి. ఇందులో పార్టీ తేడా లేదు. రిజర్వేషన్ వల్ల శతాబ్దాలుగా అణిగిపోయిన రైతులు, కార్మికులు, కూలీలు, కళాకారులు, సంచారజాతులు, వెట్టి పని వారు, నిరాశ్రయులు, భూమి లేని వారు తమ పిల్లల్ని చదివించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందేలా చేస్తారన్న ఆశ ఉండేది. కానీ ఇప్పుడు అది కూడా చెదిరిపోతోంది. ఉపాధి హామీ లాంటి పథకం కూడా నీరుగారిపోతోంది. స్కూళ్లలో అన్నం పెట్టడంలో కూడా అంటరానితనం ఎంతగా ప్రబలిందంటే నిమ్న జాతుల పిల్లలు బడికి వెళ్లేందుకే భయపడుతున్నారు. ఈ పేద వర్గాలకు ఇప్పుడు తమకు ఒరిగేది ఏమీ లేదని అర్థమైపోయింది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే గత 2 ఏళ్లలో 12 లక్షల కంటే ఎక్కువమంది నిరుద్యోగులైపోయారు. ఇప్పుడు వాళ్లంతా తమ కుటుంబాలకు భారమే. పేదల ఇళ్లలో ఒక్కరు నిరుద్యోగి అయినా ఆదాయం తగ్గిపోతుంది. అంతకు ముందున్న నివాస వసతులు ఇంకొక నిరుద్యోగి వల్ల మరింత తగ్గిపోతాయి. ప్రతి ఇంట్లో గొడవలు మొదలవుతున్నాయి.

మందిరాలు, ఆశ్రమాలు, పూజావ్రతాలు ఇటీవల విపరీతంగా పెరిగి ఊరూ వాడల్లో పరిస్థితిని ఇంకా చెడగొట్టాయి. ఖాళీగా కూర్చునే వారంతా మందిరాల నుంచి సంపాదించటం కోసం గుళ్ల పక్కన దుకాణాలు తెరుచుకున్నారు. అక్కడ దొరికేది చిటికెడే, కానీ భగవంతుడు కరుణిస్తాడని నమ్మకం మాత్రం ఉంటుంది.

ప్రభుత్వ ఖజానాలో డబ్బు తగ్గిపోతోంది. ఎందుకంటే ఒకవైపు పన్ను రాబడి తగ్గింది. మరోవైపు సర్కారీ వ్యర్థ ఖర్చులు పెరుగుతున్నాయి. దేశమంతటా పోలీసులపై ఖర్చు భారీగా పెరుగుతోంది. పౌరసత్వ సవరణ చట్టంతో దేశంలో అల్లర్లు చెలరేగాయి. దీంతో వీధివీధిన పోలీసులను నియమించారు. ఎలాగైనా వారికి డబ్బు చెల్లించాల్సిందే కదా. కశ్మీర్‌లో ఎన్నో లక్షలమంది సైనికులు, పారా మిలిటరీ దళాలు, పోలీసులు ఉన్నారు. లక్షల మందిని పౌరులపై నిఘా కోసం నియమించారు. మందిరాలపై ప్రభుత్వం లెక్కలేనంత ఖర్చు చేస్తోంది. 'ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన' ఒక చిన్న నమూనా. ఇందులో గత సంవత్సరం 6 లక్షల మంది కార్మికులు పనిచేస్తే ఈసారి లక్షన్నరే మిగిలారు. దేశంలో ఎక్కడా బావులు తవ్వటం లేదు, డ్యామ్‌లు కట్టటం లేదు. కాల్వల తవ్వకం లేదు, అడవులనూ పెంచటం లేదు.

దేశవ్యాప్తంగా 16-27 ఏళ్ల మధ్య వయసున్న పావు భాగం అబ్బాయి, అమ్మాయిలు నిరుద్యోగంలో ఉన్నారు. కానీ ప్రభుత్వం మందిరాలు కట్టుకుంటోంది. జీఎస్‌టీ కారణంగా లక్షలాది చిన్న దుకాణదారులు పనులు మానుకున్నారు. ఎందుకంటే వారి పనులన్నీ నగదుతో నడుస్తాయి. కానీ జీఎస్‌టీలో ఇది వీలు కాదు. ఈ దుకాణాల్లో పనిచేసేవారు నేడు నిరుద్యోగులయ్యారు. దేశంలో నూతనంగా గృహనిర్మాణాలు చేపట్టడం తగ్గిపోయింది. కూలీలకు పని దొరకటం లేదు. వాహనాల విక్రయం తగ్గి పెట్రోలు వినియోగం కూడా తగ్గటంతో రోడ్డు పక్కన ఉన్న మెకానిక్ షాపులు మూతపడుతున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో 22 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కానీ భర్తీ చేయకుండా కేవలం ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఇది తప్ప వేరే పని జరగట్లేదు. ఇదంతా దేశంలోని విపత్కర పరిస్థితులపై ఒక తేలిక విశ్లేషణ, కానీ ఇదంతా పురాణ వాక్యాలను ప్రతిబింబిస్తుంది. ●

మితిమీరుతున్న కులతత్వ విషం

మదన్ కోథునియా



ఏ మతం, జాతి విద్రోహం నుంచి ప్రమాదం పొంచి ఉందో, అదిప్పుడు జుగుప్సాకరంగా మన ముందు నిలిచి ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా విస్తరిస్తున్న విద్వేష బీజాలు ఇప్పుడు ఫలాలుగా మారి పెరగడం మొదలుపెట్టాయి.

21వ శతాబ్దపు భారతదేశంలో 70 సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా ప్రజాస్వామ్యం ఈ పరిస్థితిలో ఉంటే దానిపైనే ప్రశ్న ఎదురవుతుంది. రాజస్థాన్ రాష్ట్రం ప్రతాప్‌గఢ్ జిల్లాలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన ఒక దుర్ఘటన, దాంతో చెలరేగిన అగ్నిజ్వాలల్లో ఎవరో ఒక అనామక వ్యక్తి కాదు, దేశ వ్యాప్తంగా రాజ్యాంగం, ప్రజాస్వామ్యం మంటగలిసింది.

ప్రతాప్‌గఢ్ జిల్లాలో జరిగిన ఈ సంఘటన ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. నిజానికి ప్రతాప్‌గఢ్ జిల్లా దరియాబాద్ తాలూకాకి చెందిన గ్రామ పంచాయితీ 'ఖంతా' రాజకీయ ఆదర్శ ఉన్నత, మాధ్యమిక విద్యాలయం ప్రిన్సిపాల్ గణతంత్ర దినోత్సవం రోజున జండా ఎగరేయలేక పోయాడు. ఎందుకంటే అతను ఆదివాసీ గ్రూపు నుంచి వచ్చిన వాడు. తర్వాత ఆ ప్రిన్సిపాల్ జండా ఎగరేసాడు. కానీ పెత్తందార్లు బహిరంగంగానే అతన్ని బెదిరించడం మొదలుపెట్టారు. ఆ వీడియో కూడా బయటకు వచ్చింది.

ఇదంతా ఒక స్థానిక పాఠశాల వారు తమను సమర్థించే వాళ్లతో చేసారు. ఎందుకంటే ప్రిన్సిపల్ ధారాసింగ్ మీనా ఈ విద్యాలయానికి వచ్చినప్పటి నుంచి ఈ ప్రభుత్వ పాఠశాల బోర్డు పరీక్ష ఫలితాలు వందకు వంద శాతం వచ్చాయి. దీని కారణంగా పెత్తనం చెలాయించే స్కూల్ మేనేజర్ భయపడుతూ ఉండేవాడు. దాంతో ప్రిన్సిపాల్‌ని బెదిరించడం మొదలుపెట్టాడు. దళితులు, ఆదివాసీ గ్రూపు విద్యార్థులు స్కూలులో నీళ్లు తాగే కుండను విడిగా పెట్టడం, వారిని క్లాసులో అందరి కంటే వెనకాల కూర్చోబెట్టడం, పొరపాటున ఉన్నత జాతి వాళ్ల టిఫిన్ బాక్స్‌లు ముట్టుకుంటే, బెదిరింపులకు పాల్పడటం లాంటి కేసులు అప్పుడప్పుడు బయటకు వస్తూనే ఉంటాయి. వీటిలో మంచితనంగా ఉన్న దళితులు, ఆదివాసీల విద్యార్థులను స్కూలులో ఆటల పోటీల్లో, ఇతర పనుల్లో వారిని దూరంగా పెట్టిన కేసులు కూడా బయటకు వచ్చాయి.

న్యాయం మీద నమ్మకం

దళితులపై బెదిరింపులకు పాల్పడటం, వివక్ష చూపించడం సభ్య సమాజంలో వారి స్థానం ఎక్కడ ఉందో చెప్పడం, పలుకుబడి చూపించడం, దోపిడీలపై వీళ్లు ఎన్నిసార్లయినా పోలీసుల దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు. కానీ పోలీసులు అరాచకాలకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయడానికి ముందుకు రారు.

చట్టం తమ చేతుల్లో ఉందని భావించిన జవహర్‌లాల్ నెహ్రూ పౌరసత్వం దళితులు, ఆదివాసీలను అవసరానికి మించి తలపై ఎక్కించుకున్నది. దాంతో రిజర్వ్‌డ్ సీటు ఉన్న వాళ్లు రిజర్వేషన్‌తో డాక్టర్‌గా తయారవుతారు. తర్వాత తప్పుడు ఆపరేషన్లు చేసి రోగులను చంపేస్తారు.

భైరవ, హరిజన్, రేబారీ, మేఘవాల్, ఉరాంవ్, కోల్, భీల్, గోండ్, పాసీ, కోయరీ, నిషాద్, ధోబీ, దుసాధ్, తేలీ, కుమ్మరి, కుంజడే లేదా కేవట్ లాంటి వాళ్లను కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ సీట్లో కూర్చోవడం చూసి మనసులోనే కుళ్లు కుంటారు. తమలో తాము సప్పుకుంటూ వారి 'ప్రభుత్వ అళ్లుల్లు' లాంటి పేర్లతో పిలుస్తారు.

ఎవరైనా దళితులు, ఆదివాసీలు ఇలాంటి కించ పరిచే మాటలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే కూడా సోకాల్డ్ వ్యక్తులు భయపడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే సుప్రీం కోర్టు జస్టిస్ ఏ.కే.గోయల్, జస్టిస్ యు.యు. లలిత్ 2018, మార్చి 20న ఎంతో స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు ఏ దళితుడు లేదా ఆదివాసీ ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే అరెస్టు చేయలేరు. ఏ ప్రభుత్వ అధికారి లేదా సివిలియన్‌ని అయినా షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్ చట్టం అనుసరించి అరెస్టు చేయడానికి ముందు పోలీసులు పూర్తిగా దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. పోలీసుల్లో డీఎస్పీ ర్యాంక్ అధికారి ముందుగా ఈ విషయాన్ని దర్యాప్తు చేస్తాడు. ఆరోపణలో దమ్ము ఉందా లేదా లేక కేవలం 'సూపర్ ఫిషియల' అన్నది తేల్చుతాడు.

ప్రతిక్షణం అవమానం

షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్ చట్టాన్ని మరింత ఎక్కువ బలంగా మార్చాలన్న డిమాండ్ కోసం ఏర్పడిన దళిత సంస్థలో ఒక

జాతీయ సంస్థ చెబుతున్న ప్రకారం దేశంలో సరాసరిగా ప్రతి 15 నిమిషాల్లో నలుగురు దళితులు, ఆదివాసీలపై అత్యాచారాలు జరుగు తున్నాయి. ప్రతి రోజూ ముగ్గురు దళిత స్త్రీలు బలత్కారానికి గురవుతున్నారు. 11 మంది దళితులు దెబ్బలు తింటున్నారు. ప్రతి వారం 13 మంది దళితులు హత్యకు గురవుతున్నారు. ఐదుగురు దళితుల ఇళ్లు తగలబెడుతున్నారు. ఆరుగురు దళితులను ఎత్తుకెళుతున్నారు.

ఈ సంస్థ చెబుతున్న ప్రకారం గడచిన 15 సంవత్సరాల్లో దళితులపై అత్యాచారాల కేసులు 5 లక్షలకు పైగానే నమోదు అయ్యాయి. మొత్తం ఒకటిన్నర కోట్ల మంది దళితులు, ఆదివాసీలు

ప్రభావితమయ్యారు.

2013లో దళితులపై అరాచక కేసులు 39,346 నమోదు అయ్యాయి. తర్వాతి సంవత్సరం ఈ సంఖ్య పెరిగి 40,300కి చేరుకుంది. ఆ తర్వాత 2018లో దళితులపై అరాచకాల కేసులు 48,000కి పైగా నమోదు అయ్యాయి.

దళితులు, ఆదివాసీలపై అరాచకాల ఈ రికార్డు లెక్కలు షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్ జాతుల అత్యాచార నివారణ చట్టం రూపొందిన తర్వాతవి.

సుప్రీం కోర్టు ఉన్నత జాతికి చెందిన ఇద్దరు జడ్జీలు షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ చట్టాన్ని దళితులు, ఆదివాసీల రక్షణకు బదులుగా బ్రాహ్మణుల భద్రతా చట్టంగా మార్చివేసారు. సుప్రీం కోర్టులో షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్‌కి చెందిన జడ్జీలు ఎవరూ లేరు.

అడుగడుగున జాతి విద్వేషం

'నేను తక్కువ కులం వాడినని స్కూలులో చదువుతున్నప్పుడే నాకు తెలిసింది. నేనప్పుడు 9వ తరగతి చదువుతున్నాను. ఏదో ఫారం నింపుతున్నాను. అందులో నా క్యాస్ట్ రాయాల్సి ఉంది. మిగిలిన పిల్లలలాగానే నేను కూడా రాసాను. ఇది అందరి దృష్టిలో పడింది. దాంతో అకస్మాత్తుగా అందరు మారిపోయారు'

'నేను తక్కువ కులం వాడినని నాకు చెప్పారు. ప్రతి క్షణం ఇది గుర్తు చేసే వారు కూడా. స్కూలులో అందరూ నా విషయంలో ప్రవర్తన మార్చుకున్నారు. నాతో రోజంతా ఆడుకునే స్నేహితులు నాతో ముభావంగా ఉండటం మొదలు పెట్టారు. టీచర్ల దృష్టిలో కూడా నేను విచిత్రంగా కనిపించడం మొదలుపెట్టాను'

'నేను మా ఇంటికి వెళ్లి నాన్నను అడిగాను. నాతో అందరూ ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు' అని అడిగితే 'నాన్నా మనం దళితులం. మన విషయంలో ఎప్పటికీ ఇలాగే జరుగుతుంది' అని చెప్పాడు.

'ఆ సమయంలో నాకు ఎక్కువగా అర్థం కాలేదు. కానీ మెల్ల మెల్లగా అంతా అద్దం లాగా కనిపించేసింది' అని రాజస్థాన్ విశ్వవిద్యాలయం, లా ఫాకల్టీ డా.సుమన్ మేఘవంశీ చెప్పారు.

సునిధి సంవారియా మాట్లాడుతూ 'నాకు ఇప్పటి వరకు రిజర్వేషన్‌కి సంబంధించి ఎలాంటి లాభం కలగలేదు. చదువులో గానీ, ఉద్యోగంలో గానీ ఇది ఉపయోగపడలేదు. నేను ఎమ్‌బిఏ చేసాను. జైపూర్‌లో లక్ష్మివిలాస్ హోటల్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నా' అని చెప్పింది.

'నేను రిజర్వేషన్ ఉపయోగించుకోలేదు. ఎందుకంటే నాకు దాని అవసరం అనిపించలేదు. కానీ దళితుల్లో ఒక పెద్ద సెక్షన్‌కి నిజంగా ఇది అవసరం ఉంది. వారు రిజర్వేషన్ తీసుకోవలసిందే. అది వారి హక్కు' అని చెప్పింది.

సునిధి సంవారియా ఇంకా మాట్లాడుతూ 'ప్రజలు ఇప్పుడు ఆర్థిక పరిస్థితి ఆధారంగా రిజర్వేషన్‌లు పెట్టాలంటున్నారు. నాకు ఇందులో ఏ అభ్యంతరమూ లేదు. ఐడియా బాగుంది. ఆర్థిక స్థితి ఆధారంగా రిజర్వేషన్ తీసుకురావాలి. కానీ మీరొకటి గ్యారంటీ ఇవ్వగలరా దీని తర్వాత మనతో కులం కారణంగా వివక్ష సమసిపోతుందని చెప్పగలమా. మనపై జరిగే పీడన ఆగిపోతుందా?' అని ప్రశ్నించింది.

'మీరు గ్రామాల్లోకి వెళ్లి చూడండి. ఉన్నత కులం వాళ్ల బావిలో నీళ్లు తోడుకోవడానికి అభ్యంతరం చెబుతారు. చాలా స్కూళ్లలో పిల్లలను విడిగా లైనులో కూర్చోబెడతారు. అన్నం షేర్ చేసుకోకుండా చేస్తారు. ఇతర పిల్లలను వారితో కలిసి కూర్చొని తినవివ్వరు. ఇదంతా ముగిసిపోతుందా?'

'నేను బాగా చదువుకున్నాను. ఉద్యోగం కూడా చేస్తున్నాను. కానీ కుల రక్కసి నా వెనకాలే వస్తుంది. వదిలిపెట్టదు. నేను కోటా నగరంలో ఉద్యోగం చేస్తున్నప్పుడు కొందరు స్నేహితులతో మాట్లాడుతున్నప్పుడు నా కులం ఏమిటో వారికి తెలిసిపోయింది'

'ఇప్పుడు నేను ఆ తర్వాత ఏం జరిగిందో చెప్పాల్సిన అవసరం ఉందా? ఏం జరిగిందంటే నేను ఎంతగా సపరేట్ అయ్యానంటే చివరికి నేను ఉద్యోగమే వదలాలని నిర్ణయం తీసుకున్నాను. గతంలో స్నేహితులుగా ఉన్న వాళ్లు ఇప్పుడు రకరకాలుగా కామెంట్స్ చేయడం మొదలుపెట్టారు. నాతో మాట్లాడటం మానివేసారు. నేను ఉద్యోగం వదిలిపెట్టకపోతే డిప్రెషన్‌లోకి వెళ్లిపోతాను'

'దీని తర్వాత నేను ఏది ఏమైనా గానీ నా కులం గురించి చెప్పకూడదని అనుకున్నాను. నేను నిస్సహాయురాలిని. ఇప్పటి వరకు ఎక్కడ పనిచేసినా అక్కడ కూడా నా కులం చెప్పలేదు' అని చెప్పింది.

జైపూర్ సమీపంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ రామ్ గోపాల్‌వర్మ మాట్లాడుతూ 'ఇప్పుడు నేను ఓపెన్‌గా ప్రపంచం ముందుకు రావాలని అనుకుంటున్నాను. అవును. నేను దళితున్ని. నేను ఎలాంటి తప్పు పని చేయలేదు. మమ్మల్ని తప్పు చేసిన వారిలాగా చూడటం మానుకోండి. నేను రాష్ట్రంలో రెండు ప్రభుత్వాలు ఏర్పడటం చూసాను. కానీ ఇప్పటి వరకు పరిస్థితిలో ఏ మార్పు చూడలేదు. గెహ్లాట్ దళితుల అడ్వకేట్‌గా చెప్పుకున్నప్పటికీ, వారి పనుల్లో నాకు దళితుల సంక్షేమం కోరుకున్నట్లు ఏమీ కనిపించలేదు' అని చెప్పాడు.

రాజస్థాన్‌లోని కోటా జిల్లాలోని సంగోద్‌లో భారతీయ జనతా పార్టీ మునిసిపాలిటీ అధ్యక్షుడు ఒక పశువుల కాంట్రాక్టర్ రాజ్‌కుమార్ వాల్మీకిని బూతులు తిడుతూ బెదిరించి ఇష్టమొచ్చినట్లు కొట్టాడు.

భాజపా నేత దేవకీనందన్ రాథోడ్ వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన వ్యక్తి. అతను ఈ విషయంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసాడు. రాజ్‌కుమార్ వాల్మీకి మృతి చెందిన అవును ఎందుకు ఈడ్చుకుని వెళ్లాడు? అతడు తన తలపై ఎత్తుకుని ఎందుకు తీసుకువెళ్లలేదు? రోడ్డుపై ఈడ్చుకు వెళ్లి గోమాతను అగౌరవ పరిచాడు. దానికి శిక్ష రాజ్‌కుమార్ వాల్మీకికి గుంపు ముందే పడింది. రాళ్లు, తాళ్లతో కొడుతూ రాజ్‌కుమార్‌ని మేము మా మృత తల్లిని గమ్య స్థానానికి చేరవేసే బాధ్యత నీకు అప్పజెప్పాము. దాన్ని నీ భుజాలపై మోసుకువెళ్లి ఉండాల్సింది అని నచ్చజెప్పాం' అని చెప్పాడు.

విద్యపై జాత్యహంకార ఆధిపత్యం

పోయిన ఏడాది ముంబైలో మెడికల్ స్టూడెంట్ డాక్టర్ పాయల్ తడ్వీ ఆత్మహత్య చేసుకున్నాడు. కుల వివక్ష ఆరోపణలు ముందుకు వచ్చిన తర్వాత కాలేజీ క్యాంపస్‌లలో జాతి వివక్ష అంశం కూడా ముందుకు వచ్చింది. ఈ సంఘటనలో మూడు ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగింది. ఉన్నత విద్యా సంస్థలలో కులవివక్ష, ఆదివాసీ, దళిత వర్గాల నుంచి వచ్చే విద్యార్థుల మానసిక, భావాత్మక ఇబ్బందులు, విద్యార్థుల ఈ ఇబ్బందుల విషయంలో జనంలో ఉదాసీనత వైఖరి ఈ మూడు అంశాలు.

పాయల్ తడ్వీ ఆత్మహత్య కేసు తర్వాత చాలామంది విద్యార్థులు మీడియా, సోషల్ మీడియాలో తమ గళాన్ని విప్పారు. మెడికల్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్ క్షితిజ మాట్లాడుతూ 'కొంత మంది నువ్వు కేటగిరిలో ఉన్నావని అంటారు. వాళ్లు మమ్మల్ని దెప్పి పొడుస్తుంటారు. నువ్వు నీచ జాతి నుంచి వచ్చావని అంటారు. నువ్వు ముందుకు వెళ్లే హక్కులేదంటారు. కానీ మాకు చదువుకునే హక్కు ఉంది. మాకు మా వర్గాన్ని ముందుకు తీసుకువెళ్లే హక్కు ఉంది' అని చెప్పింది.

ఉదయ్‌పూర్‌కి చెందిన ధనుంజయ్ జైపూర్‌లో సామాజిక శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్నాడు. అతను మాట్లాడుతూ 'మా వర్గానికి చెందిన తెల్లని అమ్మాయిలను తరచుగా ఒక ప్రశ్న అడుగుతుంటారు. మీరు ఇంత అందంగా ఉన్నారు. అలాంటప్పుడు మీరు దళితులెలా అవుతారు?'

'ఇది కూడా జాతి వివక్షకు చెందిన ఒక ఉదాహరణ. పాయల్ తడ్వీ కేసు ముంబైలో ఉన్న కారణంగా చర్చల్లోకి వచ్చింది. కానీ ఇలాంటి సంఘటనలు ఎన్ని జరిగాయో, వాటి గురించి ప్రజలకు పట్టింపు కూడా లేదు' అని చెప్పాడు.

కాలేజీ క్యాంపస్‌లలో జాతి వివక్ష ఇంతగా ఉందా? అన్న ప్రశ్నకు ఫ్రీలాన్స్ జర్నలిస్టు, బహుజన కార్యకర్త భంవర్ మేఘవంశీ దీనికి జవాబు అవునునే చెబుతాడు. ఇలా వందల కేసులు ఉంటాయి. వాటిపై ఎవ్వరూ ఫిర్యాదు చేయరు. బయటికి రావు కూడా' అన్నాడు.

'కాలేజీలో, యూనివర్సిటీల్లో జాతి వివక్ష వేర్వేరు దశలలో జరుగుతుంది. ఉదాహరణకు విద్యార్థులు, విద్యార్థుల మధ్య, ప్రొఫెసర్ ప్రొఫెసర్ మధ్య, స్టూడెంట్స్ ప్రొఫెసర్ మధ్య'

'పెద్ద కాలేజీల్లోకి వెళ్లే చాలామంది

దళితులు, ఆదివాసీ స్టూడెంట్స్ సాధారణంగా మొదటిసారి లేదా రెండవ సారి పీడనకు గురవుతారు. వాళ్లు ఎన్నో ఆశలతో కాలేజీకి వెళతారు. వారికి అంతా మంచి జరుగుతుంది అనిపిస్తుంది. కానీ అక్కడికి వెళ్లిన తర్వాత మొదటిసారి మిగిలిన వారి దెప్పి పొడుపులను ఎదుర్కొంటారు. వారు మమ్మల్ని పర్ ఫెక్ట్‌గా ఇంగ్లీషు మాట్లాడలేరు అనీ, మీరు రిజర్వ్‌డ్ కోటాలో వచ్చారని, మీరు దుస్తులు కూడా సరిగ్గా వేసుకోరని కామెంట్ చేస్తారు. వారు మాట్లాడే ప్రతి మాటలో జాతి వివక్ష మూలాలు కనిపిస్తాయి. దీంతో దళిత, ఆదివాసీ విద్యార్థులలో మానసిక ఒత్తిడి పెరిగిపోతుంది. నేను స్వయంగా దీన్ని అనుభవించాను' అని చెప్పాడు.

దళితులు, ఆదివాసీ వర్గాలకు చెందిన ప్రతిభవంతమైన యువకులు ఎన్నోసార్లు అర్ధాంతర చావుకు గురి కావలసి వస్తోంది. గడచిన 10-12 సంవత్సరాల్లో జరిగిన ఇలాంటి సంఘటనల్లో ఆత్మహత్య చేసుకున్న వారిని లెక్క పెడితే పెద్ద లిస్టు తయారవుతుంది. 2008లో తమిళనాడుకి చెందిన సెంథిల్‌కుమార్ తన హాస్టల్ గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు.

2010 సంవత్సరంలో దేశంలోని వైద్య విజ్ఞాన సంస్థ ఎయిమ్స్‌లో చదువుతున్న బాల్ ముకుంద్ భారతి కూడా తన జీవితాన్ని ముగించుకున్నాడు. 2012 సంవత్సరంలో ఎయిమ్స్‌లోనే మరొక విద్యార్థి అనిల్‌కుమార్ మీనా తన ప్రాణాలు తీసుకున్నాడు. 2013లో హైదరాబాద్‌లో పీహెచ్‌డీ చేస్తున్న వెంకటేశ్ ఆత్మహత్య చేసుకున్నాడు.

2016 సంవత్సరంలో హైదరాబాద్‌లో మరొకరు ఆత్మహత్యకు కేంద్ర బిందువయ్యారు. పిహెచ్‌డి స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడు.

ఈ సంఘటనలన్నీ పరిశీలిస్తే, వారు ఏ కారణంతో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడానికి దారి తీసిన బలమైన కారణా లేమిటి అన్న ఆలోచన వస్తుంది.

2007లో ఎయిమ్స్‌లో కుల వివక్ష ఫిర్యాదులు వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో ఒక సెర్చ్ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ప్రముఖ అర్థశాస్త్రవేత్త యూజీసీ ఛైర్ పర్సన్ సుఖ్‌దేవ్ ధోరాత్ నేతృత్వం వహించారు.

దళితులు, ఆదివాసీ విద్యార్థుల విషయంలో నిజంగా వివక్ష చూపిస్తున్నారా? అన్నది ఈ కమిటీ ఏర్పాటు ఉద్దేశం. కమిటీ సమర్పించిన రిపోర్టు విద్యాసంస్థల కళ్లు తెరిపించేలా చేసింది.

తమ ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసిన తర్వాత కమిటీ ఒక నిర్ధారణకు వచ్చింది. ఎయిమ్స్‌లో దాదాపు 72 శాతం దళితులు, ఆదివాసీ విద్యార్థులు ఏదో ఒక రకమైన కుల వివక్షకు గురయ్యారు. 85 శాతం విద్యార్థులు తమ ప్రాక్టికల్ ఎగ్జామ్స్‌లో ఇన్విజిలేటర్లు తమ కులం ఆధారంగా వివక్ష చూపించినట్లు చెప్పారు.

సగానికంటే ఎక్కువమంది విద్యార్థులు తాము ప్రొఫెసర్లతో సహజంగా మాట్లాడలేమని, ఎందుకంటే ప్రొఫెసర్లు తమపై ఉదాసీనత ప్రదర్శిస్తారని చెప్పారు. మూడువంతుల విద్యార్థులు తమ ప్రొఫెసర్లు కులం కారణంగా తమతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని చెప్పారు.

ప్రొఫెసర్ సుఖ్‌దేవ్ మాట్లాడుతూ

'గతంలో కేవలం సోకాల్డ్ ఉన్నత వర్గాల పిల్లలు ఉన్నత విద్య గురించి ఆలోచించేవారు. కానీ ఇప్పుడు వెనుకబడిన ప్రాంతాల దళిత, ఆదివాసీ, ముస్లిమ్ అబ్బాయిలు, అమ్మాయిలు అందరూ కాలేజీలకు వస్తున్నారు. అన్ని తరగతుల వాళ్లు, బ్యాక్‌గ్రౌండ్ ఉన్న విద్యార్థులు కాలేజీకి వస్తుంటారు. వాళ్లు తమ పాత ఆలోచనలు, పూర్వ భావనలతో ఇక్కడికి వస్తుంటారు. అందుకే కాలేజీలు, యూనివర్సిటీల్లోనూ ఈ ఛాందస భావాలు స్పష్టంగా కనిపిస్తాయి' అని చెప్పారు.

రిటైర్డ్ ప్రొఫెసర్ ఖేమరాజ్ బైరవ అభిప్రాయం ప్రకారం ఎన్నోసార్లు జాతి వివక్ష స్పష్టమైన రూపంలో మన ముందుకు వస్తుంది. ఎన్నోసార్లు కనిపించని రూపంలో ఉంటుంది. ఇది ఏ రూపంలో ఉన్నాసరే దాంతో దళితులు, ఆదివాసీ విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుంది.

ప్రొఫెసర్ ఖేమరాజ్ బైరవ ఇంకా చెబుతూ 'రిజర్వ్‌డ్ కోటాలో ఉన్న విద్యార్థులను మిగిలిన వాళ్లు తక్కువగా అంచనా వేస్తారు. మీడియా మిగిలిన ఏరియాల్లోనూ ఇదే ఆలోచన కొనసాగుతుంది. రిజర్వేషన్‌లో లాభం పొందే దళితులు, ఆదివాసీ విద్యార్థుల మెరిట్‌పై ప్రశ్న తలెత్తుతుంది.

అక్కడ మరోవైపు కాంపిటీషన్ పరీక్షల్లో తక్కువ స్కోరు వచ్చిన విద్యార్థులు భారీ మొత్తంలో డబ్బులు పెట్టి మేనేజ్‌మెంట్ కోటాలో ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్ తీసుకుంటారు. ఆదివాసీ, దళిత విద్యార్థులు తమ కోటాలో అడ్మిషన్ పొందుతాడు. కానీ పెద్ద శిక్షణా సంస్థల్లో వారి జీవితం అంత సాఫీగా గడవదు' అని చెప్పాడు.

బానిసలుగా మార్చే వ్యూహం

విద్యావేత్త శివనారాయణ్ మాట్లాడుతూ 'కుల వ్యవస్థ సమాజాన్ని మానసికంగా, బానిసలుగా మార్చే వ్యూహం పెట్టుకుంది. ఇప్పటికీ ఇదే ప్రణాళిక కొనసాగుతోంది. దీన్ని పరుల కష్టార్జితాన్ని దోచుకునే ఒక అత్యాచార వ్యవస్థగా భావించాలి. ఇది సమాజాన్ని విడదీస్తుంది. ఇది ఒక తరం నుంచి మరో తరం పీడించే ఒక వ్యవస్థ. సామాజికంగా, మానసికంగా అత్యాచారానికి పాల్పడటం దీన్ని భరించడానికి సిద్ధం చేయడం... ఇదంతా ఒక వ్యూహం'

'ఇది శతాబ్దాల పురాతన వ్యవస్థ. ఇంతగా సామాజిక మార్పులు జరిగినా, కుల వ్యవస్థ మాత్రం మారలేదు. పైగా మరింత బలంగా నాటుకుంది. ఎవ్వరు ఇండియాకు వచ్చినా, వారు ఈ వ్యవస్థను స్వీకరించారే తప్ప దాన్ని మార్చలేదు'

'ఈ కారణంగానే ఈ రోజు ఇస్లామ్‌లోనూ కులాలు ఏర్పడ్డాయి. క్రైస్తవం, సిక్కు మతం, అన్ని మతాల్లోనూ కులాలు చేటు చేసుకున్నాయి. కులాల మధ్యలో ఉపకులాలు కూడా ఏర్పడ్డాయి. అందులో ఎగువ దిగువలు ఉన్నాయి. మన వ్యవస్థ దీన్ని ఎంత బలంగా మార్చి వేసిందంటే మన పేరుతోపాటు కులం పేరు కూడా రాయడం మొదలుపెట్టారు. మన జనన మరణాలతోనూ కలిపేసారు. దీనిని వ్యతిరేకంగా మాట కూడా మాట్లాడకూడదని మన మెదళ్లలో నింపేసారు'

'ఈ కుల వ్యవస్థ 'మనుస్మృతి'లో ఉంది. దీన్ని వర్ణవ్యవస్థ అంటారు. ఇది హైందవ మత గ్రంథాల్లో కనిపిస్తుంది. ఇందులో ఒక వర్గీకృత సామాజిక నమూనా తయారుచేసారు. ఇందులో వాళ్లు ఈ కుల వ్యవస్థలో ధన సంపదను కూడా పంచేసారు. అందుకే ఈ వర్ణ వ్యవస్థలో కేవలం కుల వర్గ విభజన కనిపించదు. ఇందులో ఆర్థిక విభజన కూడా కనిపిస్తుంది. వైశ్యులు, శూద్రులకు సంపద పొందే అధికారం లేదు. ఒకవేళ వీరి దగ్గర సంపద ఉంటే దాన్ని లాక్కునే అధికారం బ్రాహ్మణులకు, క్షత్రియులకు ఉంటుంది'

'ఇందులో పూర్తిగా పక్కా ప్రణాళికతో రెండు వర్గాలను విభజించారు. అందులో ఒక వర్గం పెట్టుబడిదారులైన బ్రాహ్మణులు, క్షత్రియులు కాగా రెండో వర్గం వైశ్యులు, శూద్రులు. వీరు కష్టపడి తమ జీవితాన్ని గడుపుతారు. ఇందులో కూలీలు, రైతులు, దుకాణదారులు ప్రముఖంగా కనిపిస్తారు. ఇందులో కూడా రెండు వర్గాలు ఉన్నాయి. ఒకరు పెట్టుబడి దారులు, రెండవ వర్గం కూలీ రైతులు'

'బ్రాహ్మణుడు, క్షత్రియుడు, ఒక రాజు, ఒక జ్ఞాని ఇద్దరు సమాజంలో తెలివైన వాళ్లు. ముందుగా తెలివినుపయోగించి నియమాలు తయారుచేస్తారు. రాజుగారికి చెప్తారు. తర్వాత దీన్ని అమలు చేయిస్తారు. వినకపోతే వారికి శిక్ష విధింపచేస్తారు. దీంతోపాటు వారికి ఇంకొకటి అనిపించింది. దీని తర్వాత కూడా వ్యతిరేకిస్తే ఎలా? దానికి మతాన్ని జోడించారు. బ్రాహ్మణులతోనే ఈ వర్గం జన్మించిందని చెప్తారు'

'భారతీయ జనతా పార్టీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వాళ్లు ఈ మనుస్మృతిని ఇప్పటికీ పూజిస్తుంటారు. దాన్ని వారు హిందూ రాష్ట్ర రాజ్యాంగంగా చెప్పుకుంటారు. దీనిని బట్టి వారి మానసిక స్థితిని అర్థం చేసుకోవచ్చు. వారికి ఈ మనుస్మృతి సమాజం ఇప్పటికీ రావాలని ఉంది. ఇదే వీరి రాజకీయ చాణక్యం. దీనితోనే వాళ్లు సాధారణ ప్రజలను బానిసలుగా మార్చడంలో విజయం సాధిస్తారు. ఇదే వారు ఆశిస్తున్నది. అందుకే వీళ్లు కులవాదం, మతోన్మాదాన్ని మరింత విషపూరితం చేస్తారు. దాంతో సాధారణ ప్రజలు తమకు జరిగే దోపిడీ అర్థం చేసుకోలేరు. ఈ పనికిరాని చర్చలో స్వయంగా మునిగిపోతారు'

'న్యూయార్క్‌లో నేను చూసాను. పెద్ద పెద్ద విద్వాంసులు, కోట్లాధిపతులు, సినిమా స్టార్లు, నాయకులు కూడా తమ టాయిలెట్లను తామే శుభ్రం చేసుకుంటారు. వారు ఏమాత్రం సంకోచించరు'

'గాంధీజీ ఇతరుల టాయిలెట్లు కూడా స్వయంగా శుభ్రపరిచేవారు. శుభ్రతతో తప్పేముంది? వారి అవసరాలు కూడా ఉన్నతంగా ఉంటాయి. షరతులు లేకుండా దీన్ని కూడా మనం ఉన్నతమైన పనిగా భావించాలి. కష్టపడే పనులన్నింటిని మనం తక్కువగా చూడటం సిగ్గుపడాల్సిన విషయం. వాటిని కొన్ని వర్గాకే రిజర్వ్ చేయడం సిగ్గుచేటు. ఈ కారణంగానే మనం ఈ వర్గాలను కూడా తక్కువగా భావించడం మొదలుపెట్టాం' అని చెప్పారు శివనారాయణ్. ●

మహిళల సమస్యలు ఇక ఉండవు

వాడండి ఆయుర్వేద ఔషధం

టానిక్‌తో పాటు పొందండి
20 ట్యాబ్లెట్లు **Free**

67 అరుదైన వనమూలికలతో తయారైన 'సచ్చీ సహేలీ'
ఆయుర్వేద టానిక్ కింది సమస్యల్లో ప్రత్యేక సహాయకారి

- పొత్తి కడుపులో నొప్పి
- నొప్పుల్లో వాపు
- అలసట
- చికాకు
- నడుము పట్టేయటం
- రక్త హీనత

సచ్చీ సహేలీ®

24x7 Helpline : 0171-3055171 | www.facebook.com/sachisaheli | Available at all medical & general stores

కునారిల్లుతున్న ప్రభుత్వ పాఠశాలలు

వేణిశంకర్ పటేల్ 'బ్రజ్'

మధ్య ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో చదువులో నాణ్యత పెంచడానికి గత 10-20 సంవత్సరాల్లో కొత్త కొత్త ప్రయోగాలు ఎన్నో చేసింది. కానీ ఈ పాఠశాలల్లో టీచర్ల కొరత తీర్చడానికి, దాంతోపాటు ఇందులో చదువుకునే పిల్లల అవసరాలు పూర్తి చేసే దిశగా ఎలాంటి ముఖ్యమైన ప్రణాళికలు రూపొందించలేదు.

ఫలితంగా పాఠశాలల్లో విద్యా స్థాయి పెరగడానికి బదులు రోజురోజుకీ పడిపోవడం మొదలుపెట్టింది. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రైవేటు బడులవైపు ఆకర్షితులవుతున్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఇప్పటికీ అర్హత కలిగిన టీచర్లు అందుబాటులో లేరు. దీనికి కారణం వారికి లభించే జీతాలు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు చెప్పే టీచర్లకు ప్రస్తుతం నెలకు 50 నుంచి 70 వేల రూపాయల జీతం లభిస్తున్న చోట, వారి జీతంతో పోలిస్తే ప్రైవేటు పాఠశాలల్లో చదువు చెబుతున్న వారికి అతి కష్టంగా 10 వేల నుంచి 15 వేల రూపాయలు నెలకు లభిస్తున్నాయి.

చదువుకున్న యువకులు కూడా టీచింగ్ జాబ్‌లోకే రావాలని అనుకుంటారు. వాళ్లు అర్హతా పరీక్ష పాసై ప్రభుత్వ పాఠశాలల్లో సెలెక్ట్ అవుతుంటారు. ఆ అర్హత పరీక్షలో నెగ్గని వారు ప్రైవేటు స్కూళ్లలో ఉద్యోగం చేస్తుంటారు.

నరసింహపూర్ జిల్లాలోని ఆదిత్య పబ్లిక్ స్కూల్‌లో ఇంగ్లీషు చెప్పే సచిన్ నేమా మాట్లాడుతూ 'తనకి 2011 సంవత్సరంలో టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్‌లో రెండు ర్యాంకులు తక్కువ వచ్చినందున ప్రైవేటు స్కూలులో నెలకు 15 వేల రూపాయల జీతానికి రోజుకి 5 పీరియడ్లు తీసుకుంటున్నానని దీంతోపాటు స్కూలు మేనేజిమెంట్ తనకి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసే ఎక్స్‌ట్రా వర్క్ కూడా అప్పజెబుతుంటారని' చెప్పింది.

ప్రైవేటు పాఠశాలల్లో చదువు చెప్పే పద్ధతి 'బట్టీ' పట్టడంగా మారిపోయింది. చిన్న చిన్న పిల్లలకు బోలెడంత హోమ్ వర్క్ ఇస్తారు. ఈ హోమ్‌వర్క్ పిల్లల కన్నా ఎక్కువ వారి తల్లిదండ్రులే చేస్తారు.

సామాజికవేత్త, విద్యావేత్త డా.సుశీల్ శర్మ మాట్లాడుతూ 'ప్రైవేట్ పాఠశాలల్లోనూ ఇప్పుడు చదువు సరిగ్గా కొనసాగడం లేదు' అని చెప్పారు. ఆయన స్వయంగా సిటీలోని ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి గమనించారు. అక్కడ ప్రతి విషయంలో పిల్లలను బట్టీ పట్టిస్తున్నారు. స్కూళ్లలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరత దీనికి ముఖ్య కారణం.

పని భారం

విద్యా నిబంధనల కోడ్ అనుసరించి విద్యా హక్కు చట్టం

నిబంధనల ప్రకారం జాతీయ ప్రాముఖ్యత కలిగిన పని. జనాభా లెక్కలు మినహాయించి మరే ఇతర పనుల్లో ఉపాధ్యాయులను తీసుకోకూడదు. బోధనేతర సిబ్బంది సేవలను తీసుకోకూడదు. కానీ వీటిని ధిక్కరిస్తూ టీచర్లతో బలవంతంగా పని చేయిస్తున్నారు. ఓటరు లిస్టు అప్‌డేట్ చేయించడానికి పంపిస్తున్నారు. పిల్లల కులం సర్టిఫికెట్లు తయారుచేసే పని కూడా టీచర్లతో చేయిస్తున్నారు.

గత ఏడాది మధ్యప్రదేశ్‌లోని సింగరేలీ జిల్లాలో ప్రభుత్వం జరిపిస్తున్న సామూహిక వివాహ కార్యక్రమంలో కలెక్టర్ ఆదేశాలతో జిల్లా విద్యా శాఖ అధికారి 28 మంది టీచర్లను పూరీ, పప్పు, కూరగాయలు వడ్డించడానికి పెట్టాడు.

ఈ రకంగా వేర్వేరు జిల్లాల్లో గ్రామాలు, పట్టణాలలో బహిరంగ మల విసర్జన నిర్మూలన చేయించడానికి వార్డు వార్డు వెళ్లి బహిరంగ స్థలాల్లో మల విసర్జన చేసే వారిని ఆపడానికి టీచర్లకు డ్యూటీలు వేసారు.

మధ్యప్రదేశ్‌లోనే 83,969 ప్రైమరీ స్కూళ్ల చదువు నాణ్యత భారీ స్థాయిలో తగ్గిపోయింది. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ప్రాథమిక అవసరాల లోపంతో కునారిల్లిపోతున్నాయి.

స్థానిక ప్రభుత్వ పాఠశాలలు కేవలం ప్రభుత్వ పథకాలను దండోరా వేస్తూ కనిపిస్తున్నాయి. ఎయిర్ కండిషన్డ్ గదుల్లో కూర్చొని ఆఫీసర్లు, మంత్రులు ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త ప్రయోగాలు చేసి చదువును మరింత దిగజారే స్థాయికి తీసుకువెళుతున్నారు.

టీచర్ కూడా అపరాధి

చదువులో నాణ్యత భారీగా పడిపోవడానికి ప్రభుత్వ విధానాలే కాదు, టీచర్ కూడా అపరాధి అవుతాడు. విద్యార్థి చదువుకోవడానికి పాఠశాలకు వెళతాడు. కానీ అక్కడ టీచర్లే అనర్హులుగా ఉంటున్నారు.

మధ్య ప్రదేశ్‌లో 2018 సంవత్సరంలో హైస్కూల్ ఫైనల్ ఎగ్జామ్‌లో 30 శాతాని కంటే తక్కువ రిజల్ట్ ఇచ్చే పాఠశాలలో చదువు చెప్పే టీచర్లకి ప్రభుత్వం పరీక్ష పెట్టింది. ఈ పరీక్షలో చాలామంది టీచర్లు ఫెయిల్ అయ్యారు.

తర్వాత ఈ టీచర్లకు మరొక్కసారి పరీక్ష రాయడానికి అవకాశమిచ్చారు. అప్పుడు పుస్తకాలు వారికి ఇచ్చి పరీక్షలో ప్రశ్నాపత్రానికి జవాబులు రాయమని చెప్పారు. ఇలా చేసినప్పటికీ 16 శాతం టీచర్లు ఫెయిలైపోయారు.

దక్షిణ కొరియాపై పందెం

గత కొన్ని సంవత్సరాలుగా ఢిల్లీ కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల ముఖచిత్రం మార్చడానికి ఎంతో ప్రయత్నిస్తోంది. ఫలితాలు కూడా రాబట్టింది. కానీ మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులకు మాత్రం దక్షిణ కొరియా విద్యావిధానం కావాలనిపించింది. అక్కడి

విద్యా విధానాన్ని పరిశీలించడానికి ప్రభుత్వ విద్యావిభాగం అధికారులు, పెద్దలు, ప్రిన్సిపాళ్ల టీమ్ మూడు వారాల పాటు దక్షిణకొరియా యాత్రకు వెళ్లి ఎంజాయ్ చేసి వచ్చింది.

ఒకప్పటి టీచర్ అయిన భాజపా మాజీ ఎమ్ఎల్ఏ మురళీధర్ పాటీకర్ ఈ యాత్రపై ఒక ప్రశ్న సంధించారు. 'స్థానిక పాఠశాలల్లో టీచర్ల కొరత తీర్చడానికి, స్కూళ్లలో మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడానికి ఏడ్నే ఈ అధికార్లు కోట్ల రూపాయలు ఖర్చు చేసి యాత్రకు బయలుదేరారు. వచ్చాక దక్షిణ కొరియా విద్యా విధానం అమలు చేస్తామని మాట్లాడుతున్నారు. కానీ ఇది మన దేశంలో ముందు నుంచే ఉంది' అని అన్నారు.

దేశంలో ఎడ్యుకేషన్ పాలసీ అనుసరించి 5వ తరగతి, 8వ తరగతి బోర్డు పరీక్షలను పూర్తి చేసి ప్రతి పిల్లవాడిని తర్వాతి తరగతిలోకి పాస్ చేయించే నియమం ఉన్నప్పటికీ విద్యార్థుల్లో, టీచర్లలో చదువుపై, పదివించడంపై ఇష్టం ఉండటం లేదు. ఇప్పుడు ఏ టీచర్, ఉద్యోగి, ఆఫీసర్‌గానీ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో పదివించడం లేదు. దాంతో ప్రభుత్వ పాఠశాలలపై ఎవరి నియంత్రణ ఉండడం లేదు.

ప్రైవేటు పాఠశాలల ఇష్టారాజ్యం

ప్రైవేటు స్కూళ్లు ఎడ్యుకేషన్‌ని ఒక ప్రొడక్టులాగా అమ్ముకుంటున్నాయి. కొత్త అకడెమిక్ ఇయర్ ప్రారంభం కాగానే స్కూల్ వాళ్లు తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేసే పనిలో పడతారు. దీనికోసం వాళ్లు ఎన్నో రకాల ఉపాయాలు కనిపెడతారు. ముందుగానే తమకు ఇష్టం వచ్చిన రీతిలో స్కూలు ఫీజు పెంచేస్తారు. ఒక్కో స్కూలులో వారికంటూ ప్రత్యేక పుస్తకాలు ఉంటాయి.

కోర్సుకు సంబంధించిన పుస్తకాలు, యూనిఫార్మ్ కోసం షాపు వాళ్లతో కమీషన్ మాట్లాడుకుంటారు. దాంతో దుకాణాదారుల సహాయంతో తమకు నచ్చిన ధర నిర్ణయించి వాటిని అమ్మేసి పిల్లల తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేస్తారు.

స్కూలు పేరు, మోనోగ్రామ్ ప్రింట్ చేసిన నోటు పుస్తకాలను కూడా తల్లిదండ్రుల నుంచి తమ రేటు ప్రకారమే డబ్బులు వసూలు చేస్తారు. మోనోగ్రామ్ లేని నోటు పుస్తకాలను కొని పిల్లలకు ఇస్తే వాటిని స్కూలులో తిరస్కరిస్తారు. పిల్లలను ఆందోళనకు గురి చేస్తారు.

చాలావరకు ప్రైవేటు పాఠశాలలు ఒక పెద్ద కౌంటర్ పెట్టి బస్తాల కొద్దీ కోర్సు మెటీరియల్ అమ్మే వ్యాపారం చేస్తుంటాయి.

నోటు పుస్తకాలు, టెక్స్ట్‌బుక్స్‌తోపాటు మొత్తం స్టేషనరీ సామాను ఓపెన్‌గా అమ్ముతుంటారు. ఈ ప్రైవేటు స్కూళ్లలో అడ్మిషన్ టైమ్‌లో కూడా డొనేషన్ పేరుతో తల్లిదండ్రుల నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తారు.

ప్రైవేటు పాఠశాలలపై ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధికారుల నియంత్రణ ఉండదు. ఎందుకంటే పేరున్న, డిమాండ్ ఉన్న ప్రైవేటు పాఠశాలల నిర్వహణ ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తల చేతుల్లో నడుస్తుంది.

పెరుగుతున్న మోత బరువు

స్కూలుకు వెళ్లే పిల్లల వీపుల పుస్తకాల మోత బరువు తగ్గించడానికి భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ 2018 అక్టోబర్‌లో కొత్త గైడ్‌లైన్స్ విడుదల చేసింది. దీని ప్రకారం క్లాసు ఆధారంగా పిల్లల పుస్తకాల బరువు నిర్ణయించాలి.

ఉదాహరణకు మొదట, రెండవ తరగతికి పుస్తకాల బరువు కిలోన్నర ఉంటే మూడవ తరగతి నుంచి 5వ తరగతి పిల్లల పుస్తకాల బరువు రెండు నుంచి మూడు కిలోలు ఉండాలి. 6వ తరగతి, 7వ తరగతికి నాలుగు కిలోలు, 8, 9వ తరగతులకు నాలుగున్నర కేజీలు బరువు ఉండాలి. 10వ తరగతికి 5 కిలోల బరువు ఉండాలి.

నిజానికి పిల్లల వీపుపై పుస్తకాల భారం ప్రభుత్వం నిర్ణయించిన సిలబస్ భారంకి నేరుగా సంబంధం ఉంటుంది. మన సిలబస్ పిల్లల వయసు, వారి తెలివి గురించి ఆలోచించి ఏర్పాటు చేయలేదు. చిన్న వయసులోనే వాళ్లు చాలా విషయాల్లో అవసరానికి మించి చదవాల్సివస్తోంది.

నరసింహాపూర్, ఉత్కర్ష్ విద్యాలయం టీచర్ డాక్టర్ అశోక్ ఉదేనియా అభిప్రాయం ప్రకారం స్కూలు సిలబస్ తయారుచేసే కమిటీలో యూని వర్సిటీ చాన్సలర్, కాలేజీ ప్రిన్సిపల్, ప్రొఫెసర్‌లు ఉంటారు.

వీళ్లు స్కూలు పిల్లల సిలబస్ తయారుచేస్తారు. వీరికి స్కూలు, పిల్లల మానసికస్థాయి, గ్రామాలు, పట్టణ ప్రాంతాల పరిస్థితిపై ఏమాత్రం అనుభవం అవగాహన ఉండదు. ●

DELHI PRESS

NOW YOUR FAVOURITE MAGAZINE GOES DAILY

Grihshobha Digital

Log on to www.grihshobha.in

There is always more to Grihshobha to be enjoyed anytime of the day. Log on and join the world of Grihshobha as it showcases content that you find relevant and interesting.

Videos | Fashion tips | Recipes | Health | Society | Much more everday.....

गृहशोभा

You can also connect with us on https://www.facebook.com/GrihshobhaMagazine
For print subscription call our toll free 1800 103 8880 or log on http://www.delhipress.in/subscribe
For digital edition click on estore.delhipress.in

విచిత్ర పరిస్థితిలో బీహార్ పోలీసులు

వేణిశంకర్ పటేల్ 'బ్రజ్'

బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన జగన్నాథ్ మిశ్రా చనిపోయిన తర్వాత అతని భౌతిక కాయాన్ని ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారం నిర్వహించడానికి గంగానదీ తీరానికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రితో పాటు చాలామంది మంత్రులు, అధికారులు అక్కడికి చేరుకున్నారు. 21 సార్లు రైఫిల్స్‌తో గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనం చేయడానికి పోలీసులు క్యూలో నిలుచున్నారు.

ఎన్నో వివాదాల తర్వాత గాల్లోకి ఫైరింగ్ జరపమని సూచన ఇచ్చారు. సూచన అందగానే పోలీసులు ఒకేసారిగా తమ తమ రైఫిల్ ట్రిగ్గర్ నొక్కేసారు. కానీ ఏమైందో తెలియదు. రైఫిల్ గర్జనలకు బదులు అక్కడ నిశ్శబ్దం ఆవహించింది. పోలీసులు గాల్లోకి కాల్పులు జరపలేదు. రైఫిల్స్ అస్పష్ట శబ్దాలతోపాటు బీహార్ పోలీసుల భద్రతా లొసుగులు కూడా బయటపడ్డాయి.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వం, అధికారులకు తల తీసేసినట్లయింది. పోలీసు డిపార్టుమెంట్‌కి చెందిన పెద్ద తల కాయలు పరస్పరం ముఖాలు చూసుకున్నారు.

పరిస్థితిని గమనించిన పోలీ సులు అప్రమత్తమై ఆగమేఘాలమీద దీనిపై ఎంక్వైరీ చేయిస్తామని ప్రక టించారు. పోలీసులు చేసిన విచారణలో వారు వాడిన రైఫిల్స్‌లో పనికిరాని మందు వాడినట్లు తేలింది. ఇలాంటి ఆయుధాలతో పోలీసులు నేరస్తులను ఎదుర్కొంటే వారి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది.

విచారణలో ఇంకో విషయం కూడా బయటపడింది. మందుగుండు సామగ్రి ఏం వాడుతున్నారన్న విషయం గత కొన్నేళ్లుగా పరిశీలించడమే లేదని తేలింది. దానికి ఎక్స్‌పైరీ సమయం ఉంటుంది.

ఎస్ఎస్‌పి పోలీస్ హెడ్ క్వార్టర్‌కి రాసిన లేఖలో పోలీస్‌లైన్ ఆయుధాగారం శిథిలావస్థకు చేరిందని పేర్కొన్నాడు. వర్షం కారణంగా అందులోకి నీళ్ల చేరుతున్నాయని చెప్పాడు.

పట్నా జిల్లాలోనే దాదాపు 7,000 మంది పోలీసు కానిస్టేబుళ్ల 1,000 మంది ఎస్సైలు, 150 మంది ఇన్‌స్పెక్టర్లు గత పదేళ్లుగా ఒక్కసారి కూడా ఫైరింగ్ రేంజ్‌లో ప్రాక్టీసు చేయలేదు. రూల్స్ ప్రకారం ప్రతి సంవత్సరం ఫైరింగ్ ప్రాక్టీసు చేయాలి.

2010 సంవత్సరం నుంచి 2019 సంవత్సరం మధ్య 5,000 కానిస్టేబుళ్లను నియమించారు. కానీ ట్రైనింగ్ తర్వాత ఎన్నడు కూడా వారిని ఫైరింగ్ ప్రాక్టీసుకి పంపించలేదు.

బీహార్‌లో ప్రతి లక్ష జనాభాకు రక్షణ కొరకు కేవలం 70 మంది పోలీసులను నియమించారు. దేశంలో మొత్తం 70 లక్షల పోలీసులు ఉన్నారు. మరోవైపు దేశంలో మొత్తం 3,600 విఐపీలు ఉన్నారు. వారికి రక్షణ కల్పించడానికి 13,000 పోలీసు కానిస్టేబుళ్లను నియమించారు.

జాతీయ స్థాయిలో ఒక లక్ష జనాభాకు 147 మంది పోలీసులను నియమించాలి. బీహార్‌లో ఒక్క మంత్రి భద్రత కోసం 2 నుంచి 8 ఎస్కార్ట్‌లను ఏర్పాటు చేసారు. ఇందులో ఒకరి నుంచి నలుగురు పోలీసులు ఎప్పుడూ మంత్రి దగ్గర ఉంటారు. మిగిలిన వారిని ఇంటి భద్రత కోసం పెట్టుకుంటారు.

వీరితోపాటు ముగ్గురు బాడీగార్డులు, స్పెషల్ బ్రాంచ్‌కి చెందిన ముగ్గురు కానిస్టేబుళ్లు కూడా మంత్రి చుట్టుపక్కలే ఉంటారు. ఒక్కో ఎమ్మెల్యేకి, ఎమ్మెల్సీకి ముగ్గురు బాడీగార్డులను ఏర్పాటుచేసారు.

కేంద్ర హోమ్ శాఖ బీహార్‌లోని 11 మంది పెద్ద నాయకులకు సెంట్రల్ జెడ్, వై కేటగిరి రక్షణ ఏర్పాటు చేసింది. ఇందులో 5 గురు నేతలకు వై ప్లస్ భద్రత ఏర్పాటు చేసింది. కేవలం ముఖ్యమంత్రికి జెడ్ ప్లస్ కేటగిరి భద్రత ఏర్పాటు చేసారు. జెడ్ ప్లస్ కేటగిరీలో 36 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉంటారు. అందులో 10 మంది ఎన్ఎస్‌జి పోలీసులు ఉంటారు. అదే జెడ్ కేటగిరీలో 22 మంది సెక్యూరిటీ గార్డులు ఉంటారు. వై కేటగిరీలో 11 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉంటే, అందులో ఒకరిద్దరు కమెండోలు ఉంటారు. ఎక్స్ కేటగిరీలో ఇద్దరి నుంచి ఐదుగురు పోలీసులను ఏర్పాటు చేస్తారు.

ఇక సాధారణ వ్యక్తి భద్రత విషయంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుంది. పరిస్థితి ఎలా ఉందంటే బీహార్ పోలీసుశాఖలో కానిస్టేబుళ్ల 22,655 పోస్టులు, సబ్ ఇన్‌స్పెక్టర్ 4,546 పోస్టులు, డ్రైవర్ (కానిస్టేబుల్) 2,039 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో చట్ట వ్యవస్థను పటిష్టంగా ఉంచడంలో చాలా ఇబ్బంది ఏర్పడుతోంది.

2019 ఆగస్టులో దాఖలైన ఒక ప్రజాహిత వ్యాజ్యంలో పట్నా హైకోర్టు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఘాటుగా విమర్శించింది. కోర్టు ప్రభుత్వం సాధారణ పౌరుల భద్రతపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని స్పష్టమవుతోందని వ్యాఖ్యానించింది.

రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులను నింపడానికి నాలుగేళ్లు పడుతుందని చెప్పాడు. దీంతో ఆగ్రహించిన హైకోర్టులు ముఖ్యమంత్రి, హోమ్ మినిస్టర్‌ని ఖాళీగా ఉన్న పోస్టులను తక్కువలో తక్కువ ఎంతకాలంలో భర్తీ చేస్తారని అడిగింది.

ఐపిఎస్ అధికారులకీ సమస్య

బీహార్ కార్య నిర్వాహక వ్యవస్థ ఐఏఎస్ అధికారుల కొరతతో సతమతమవుతోంది. బీహార్‌లో ఐఏఎస్ అధికారుల సంఖ్య నిర్ణయించిన కోటా కన్నా 25 శాతం తక్కువగా ఉంది. రాష్ట్రంలో మొత్తం ఐఏఎస్ అధికారుల పోస్టులు 342 ఉన్నాయి. కానీ అందులో 248 మాత్రమే నియామకాలు జరిపారు. 94 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

దీని ప్రభావం బీహార్ నుంచి డిప్యుటేషన్‌పై కేంద్రంలో నియమించే పోస్టులపై కూడా పడుతోంది. రాష్ట్రంలో కేంద్రంలో నియమించడానికి 74 ఐఏఎస్ పోస్టులు ఉంటే అందులో 34 మంది అధికారులు మాత్రమే కేంద్ర డిప్యుటేషన్‌లో ఉన్నారు. ఐఏఎస్ అధికారుల కొరత కారణంగా చాలామంది అధికారుల భుజ స్కంధాలపై ఒకటి కంటే ఎక్కువ కార్యాలయాలు చూసుకునే భారం పడుతోంది. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ స్థాయిలో 10, ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో 18, సెక్రటరీ, స్పెషల్ సెక్రటరీ, అదనపు కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ స్థాయిలో మొత్తం 159 పోస్టులు ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వం ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఐఏఎస్ అధికారుల కోటా పెంచుతుంది. గతంలో 2014లో రివైజ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం 14 పోస్టులను పెంచాలని కేంద్రానికి ప్రతిపాదన పంపించింది. రాష్ట్రంలో మొత్తం 342 ఐఏఎస్ పోస్టులు ఉంటే అందులో 104 పోస్టులను ప్రమోషన్ ఇచ్చి స్టేట్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ నుంచి భర్తీ చేసారు. ప్రస్తుతం 2016 సంవత్సరం బ్యాచ్‌కి చెందిన 15 పోస్టులు, 2017 సంవత్సరం బ్యాచ్ 17 పోస్టులు 2018 సంవత్సరం బ్యాచ్ 15 పోస్టులు ప్రమోషన్‌పై భర్తీ చేయవలసి ఉంది.

ఆలోచించాల్సిన విషయమేమిటంటే 2017 ఏప్రిల్‌లో బీహార్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో 2020 వరకల్లా మొత్తం పోస్టులన్నీ భర్తీ చేస్తానని చెప్పింది.

సుప్రీం కోర్టు ఈ కేసులో మానిటరింగ్ బాధ్యత పట్నా హైకోర్టుకి అప్పజెప్పింది. ఇప్పుడు హైకోర్టులో ఇవి భర్తీ చేయడానికి 2023 వరకు సమయం పడుతుందని చెబుతోంది.

పేదవాళ్ల నుంచి లంచం

దేశవ్యాప్తంగా పోలీసులు లంచాల గురించి వేల సంఖ్యలో భారీగా కథలు ఉన్నాయి. బీహార్ పోలీసులు కూడా ఇందులో ఉన్నారు. బీహార్ పోలీసుల లంచాలు తీసుకునే పద్ధతి ప్రత్యేకంగా ఉంటుంది. లంచంలో అన్నీ నడుస్తాయి. డబ్బులు మాత్రమే కాదు చెప్పులు కూడా కొనుగోలు చేసి పంపించవచ్చు. కూరగాయలు తెచ్చివ్వచ్చు. చికెన్, మటన్ కూడా పంపించవచ్చు. మెమోస్ కూడా నడుస్తాయి. పరుగెత్తే భూతం, లంగోటీ అయినా ఫరవాలేదు.

కొన్ని రోజుల క్రితం పట్నాలోని దీఘా పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పంకజ్ కుమార్ కేస్ డైరీ తగ్గించడానికి బదులుగా బాధితుల నుంచి 7,000 రూపాయలు డిమాండ్ చేసాడు. బాధితుడు తన పేదరికాన్ని చెప్పుకుని డబ్బులు ఇచ్చే పరిస్థితి లేదని విన్నవించుకున్నాడు. దాంతో ఇన్‌స్పెక్టర్ మనసు కరిగి పోయింది.

అతడు ఒక బ్రాండెడ్ షూ తీసుకురమ్మని డిమాండ్ చేసాడు. బాధితుడు 2,500 రూపాయల షూ తీసుకువచ్చి ఇన్‌స్పెక్టర్‌గారికి పంపించాడు. దాంతో ఇన్‌స్పెక్టర్ అతని పని పూర్తి చేసాడు. అయితే తర్వాత ఈ కేసు మొత్తం వీడియో వైరల్ అయ్యింది. ఇన్‌స్పెక్టర్‌ని సస్పెండ్ చేసారు. దీంతో వసూళ్ల కథ తీవ్రత తెలుస్తోంది.

2019 మార్చిలో పట్నా కొత్వాలీ పోలీసులు రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఒక పికప్ వ్యాన్‌ని నిలిపి వేసారు. వ్యానులో మేకలు ఉన్నాయి. వాటితోపాటు మేకల వ్యాపారి మందు తాగిన మైకంలో ఉన్నాడు. పోలీసుల పంట పండింది.

మద్యనిషేధం ఉన్న రాష్ట్రంలో తాగుబోతును పట్టుకోవడంలో పోలీసులకు ఒక లాటరీ తగిలినట్లనిపించింది. పికప్ వ్యాన్‌తోపాటు వ్యాపారిని పట్టుకుని పోలీసుస్టేషన్‌కి తీసుకుని వచ్చారు.

వ్యాపారిని జైలుకి పంపించారు. కానీ పికప్ వ్యాన్ వాళ్లు పోలీసువాళ్లను తమను విడిచిపెట్టమని అడిగితే పోలీసులు వారిని పదిలిపెట్టడానికి బదులు 'మటన్‌పార్టీ' ఏర్పాటు చేయమని అడిగారు.

పట్నాలోని మౌర్యలోక్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఒక ఇన్‌స్పెక్టర్ రోడ్డువారగా బండి పెట్టి, కజ్జికాయలు అమ్మే వాహనం తీసేయమని బెదిరించి, ఉచితంగా కజ్జికాయలు స్వాహా చేసేసాడు.

ఇన్‌స్పెక్టర్ చేసిన ఘనకార్యం ఎస్ఎస్‌పి వరకు వెళ్లింది. ఎస్ఎస్‌పి ఇన్‌స్పెక్టర్‌ని పిలిచి దుమ్ము దులిపేసాడు. దాంతో అతడు తిన్న కజ్జికాయలు రుచి ఇసుక రుచిలా మారిపోయింది.

రాష్ట్రంలో సైబర్ నేరాలు వేగంగా పెరిగిపోతున్నాయి. మోసగాళ్ల సాధారణ వ్యక్తులకు కోట్ల రూపాయల శఠగోపం పెడుతున్నారు. మరోవైపు బీహార్ పోలీసులు సైబర్ మోసాల కేసుల్లో పెద్దగా ఏమీ చేయట్లేదు. సైబర్ ఫ్రాడ్ కేసులు వచ్చినప్పుడు పోలీసులు సైతం ప్రైవేటు ఏజెన్సీల సహాయం తీసుకుంటున్నారు.

ఇప్పుడు ప్రభుత్వం ఇలాంటి కేసుల్లో తెలివిగా ప్రవర్తిస్తున్నట్లు కనిపిస్తోంది.

బీహార్ పోలీసుస్టేషన్లలో నియమితులైన ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్‌లను సైబర్ ఎక్స్‌పర్ట్‌గా తీర్చిదిద్దే ప్రయత్నంలో పడింది. పట్నా పోలీసు కార్యాలయంలో దీని కోసం వర్క్‌షాప్ ఏర్పాటు చేయనుంది.

సిటీ ఎస్‌పి (మిడిల్) వినయ్ తివారీ మాట్లాడుతూ 'ఇప్పుడు సాధారణ ప్రజలకు సైబర్ నేరాల కారణంగా భారీ నష్టం వాటిల్లుతోంది, ఎంతో ఇబ్బంది పడుతున్నారు.

ఫిర్యాదులు త్వరగా పరిష్కారం కావటానికి ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ సైబర్ ఎక్స్‌పర్ట్‌లు కావడం తప్పనిసరి. పోలీసుస్టేషన్‌లో ఎంపిక చేసిన ఏఎస్ఐలను సైబర్ కేసుల్లో ఎక్స్‌పర్ట్‌గా తీర్చిదిద్దుతాం. వారికి క్రైమ్ సీన్, సాక్ష్యం ఎలా భద్రపరచాలన్నది నేర్పిస్తామని' చెప్పాడు.

దీంతోపాటు సోషల్ సైట్, సీడీఆర్, ఎనాలసిస్, ఏటీఎమ్, బ్యాంకుల గురించి వివరిస్తాము అని చెప్పారు. ●

ప్రత్యేక అంగాల పరిశుభ్రత

భరత్ భూషణ్ శ్రీవాస్తవ్

నేటికి దాదాపు 23 ఏళ్ల ముందు దీపక్ కుశ్వాహ భోపాల్ సమీపంలోని బెర్సియా ప్రాంతంలో జనరల్ స్టోర్ తెరిచినప్పుడు దుకాణంలో నామమాత్రంగా లేడీస్ ఐటమ్స్ ఉండేవి. కానీ ఇప్పుడు దీపక్ దుకాణంలో ఇప్పుడు సగానికి పైగా లైడీస్ ఐటమ్స్ నిండిపోయాయి. అందులో శానిటరీ నాప్కిన్స్, హెయిర్ రిమూవర్, అండర్ గార్మెంట్స్, క్రీమ్, పౌడర్‌తోపాటు రకరకాల ఇతర సామాన్లు ఉన్నాయి.

దీపక్ ఈ మార్పుకి కారణం చెబుతూ 'అక్షరాస్యత, జాగరూకత పెరిగాయి. దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అమ్మాయిలు, మీడియా ప్రకటనల ద్వారా ఇవి తెలుసుకుంటున్నారు' అన్నారు.

పట్టణంలోని హైస్కూల్స్‌లో అడ్మిషన్లు పెరిగాయి. దీంతో కొత్త కొత్త ఐటమ్స్ కోసం డిమాండ్ పెరిగింది. అంతేగాక కాలేజీలు పెరగటంతో అమ్మాయిల్లో సంకోచం కూడా మరింత దూరమైపోతోంది. ఇప్పటి పరిస్థితి చూస్తే అమ్మాయిలు కొనుగోలుకు ఏమాత్రం సిగ్గుపడటం లేదు.

దీపక్ కుశ్వాహ మాటల్లో చెప్పాలంటే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మాయిల్లో అందం, ఆరోగ్యంపై చక్కని అవగాహన ఏర్పడింది. వాళ్లు బాహ్యంగానేగాక లోపలి పరిశుభ్రతపై కూడా శ్రద్ధ చూపుతున్నారు. వీటి విషయంలో వారికి ఇళ్లలో కూడా తోడ్పాటు లభిస్తోంది. ఈ కారణంగా పట్టణాల్లో అన్ని బ్రాండెడ్ కంపెనీల హెయిర్ రిమూవర్స్, శానిటరీ నాప్కిన్స్ దొరుకుతున్నాయి. వాటిని కొనేందుకు సమీప గ్రామాల అమ్మాయిలు నిస్సంకోచంగా వస్తున్నారు.

కాకపోతే ఈ అమ్మాయిలకు నేటికీ ఎదురవుతున్న ఒక పెద్ద సమస్య ఏమిటంటే ప్రత్యేక అంగాల పరిశుభ్రత గురించి సరైన సమాచారం దొరకట్లేదు. అసంపూర్ణ పరిజ్ఞానం కారణంగా కొన్నిసార్లు సమస్యలు కూడా ఎదురవుతుంటాయి. ఇళ్లలో అమ్మలు లేదా వదినలు పాత తరపు ఉపాయాలు చెబుతుంటారు. కానీ ఇప్పుడు అన్నీ కొత్తతరం ఆచార వ్యవహారాలే నడుస్తాయి.

ఉదాహరణకు పైవేటు భాగాల సమీపంలోని కేశాల శుభ్రత గురించి మాట్లాడుకుంటే ఇప్పటి అమ్మాయిలు స్కూళ్లకు వెళ్లే వయసులోనే హెయిర్ రిమూవర్ వాడటం మొదలు పెడుతున్నారు. గతంలో ఇందు కోసం బ్లేడు, కత్తెర ఎక్కువగా వాడేవారు. నిజానికి ఇది ఇప్పటికీ కనిపిస్తోంది. కానీ చాలా తక్కువ. ఇవి వాడే అమ్మాయిలు గుర్తుంచుకోవాల్సింది ఏమిటంటే ఎప్పుడైనా పాత బ్లేడు వాడకూడదు. దీంతో ఇన్‌ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది.

ఈ రోజుల్లో మార్కెట్‌లో పైవేటు పార్ట్స్, చంకల్లో రోమాలు తొలగించేందుకు ప్రత్యేకమైన చిన్న బ్లేడ్స్ ఉండే బ్రాండెడ్ రేజర్స్ దొరుకుతున్నాయి. వీటిని వాడితే చాలా సురక్షితంగా ఉంటాయి.

విధానాలు ఏవి అనుసరించినా సమయానుసారంగా రోమాలు తొలగించటం మాత్రం తప్పనిసరి. ఎందుకంటే ఈ రోమాలపైనే చెమట పేరుకుని దుర్వాసన వస్తుంది.

హెయిర్ రిమూవర్ వాడితే కేశాలు ఒకేసారి పూర్తిగా తొలగిపోతాయి. దీన్ని ఉపయోగించే ముందు కొద్ది మొత్తాన్ని చేతిలోకి తీసుకొని కాసేపు పరీక్షించి చూడాలి. మంటగా లేకపోతే హాయిగా వాడుకోవచ్చు. ఇంతేగాక లోపలి అంగాలను రోజూ ఒకసారి గోరువెచ్చని నీటితో తప్పక శుభ్రం చేసుకోవాలి. అలాగే మూత్ర విసర్జన తర్వాత శుభ్రమైన నీటితో కడుక్కోవాలి. సాధ్యమైనంత వరకు పైవేటు భాగాలను పొడిగా ఉంచే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం శుభ్రమైన బట్ట లేదా టిష్యూతో తుడుచుకోవాలి. దీంతో అనేక రోగాల నుంచి రక్షణ కలుగుతుంది. దుర్వాసన కూడా ఉండదు.

రోమాలు తొలగిపోతే భాగస్వామికి కూడా సెక్సులో మజా వస్తుంది. అతడు మనసుకు తోచిన రీతిలో ప్రేమను వ్యక్తం చేయటానికి సంకోచించడు. కానీ పైవేటు భాగాల్లో ఎప్పుడైనా ఘాటైన పెర్ఫ్యూమ్, సబ్బులు వాడకూడదు. దీనివల్ల ఇన్‌ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుంది.

రుతుక్రమంలో 5 రోజులు ఇబ్బందిగా ఉండొచ్చు. కానీ ఈ రోజుల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. న్యాప్కిన్ ప్రతి 4 గంటలకోసారి మార్చుకోవాలి. లేదంటే దుర్వాసన పెరగటంతోపాటు అనేక రోగాల భయం కూడా ఉంటుంది. అండర్‌వేర్ కూడా ఈ రోజుల్లో ఉతికి, ఆరబెట్టి ధరించాలి. చౌకైన, లోకల్ శానిటరీ న్యాప్కిన్, అండర్ గార్మెంట్స్‌కి బదులు బ్రాండెడ్‌వే తీసుకోవాలి. ఇవి నమ్మకమైనవి, మంచి నాణ్యత కలిగి ఉంటాయి.

దీపక్ ప్రకారం గ్రామాల్లోని చౌక మార్కెట్లో తక్కువ ధరలో లోకల్ న్యాప్కిన్లు, అండర్ గార్మెంట్లను భారీగా అమ్ము తుంటారు. కానీ వీటి క్వాలిటీ బాగుండదు. పైగా ధరిస్తే ఇబ్బందులు ఎదురవుతుంటాయి.

ఈ అంగాలపైనా శ్రద్ధ చూపండి

నాభి, స్తనాలు, పిరుదులు, తొడలు, వీపు భాగాలు కూడా ముఖ్యమైనవే. వీటి పరిశుభ్రతపై అమ్మాయిలు తక్కువ శ్రద్ధ చూపుతారు. ఈ అంగాల పరిశుభ్రతకు మంచి సబ్బు వాడాలి. ఆరోగ్యంతో పాటు ఈ అంగాలు సెక్సులో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయి.

అందుకే వీటిని నిర్లక్ష్యం చేయకూడదు. కొందరు అమ్మాయిలకు తొడలు, పిరుదులపై కూడా చిన్న రోమాలు పెరుగుతుంటాయి. ఇవి హార్మోన్ అసమానత వల్ల ఏర్పడే లక్షణాలు. ఈ రోమాలను కూడా రేజర్ రిమూవర్‌తో తొలగించుకోవాలి.

ముఖ్యమైన అంగాల శుభ్రతపై కనిపిస్తున్న జాగరూకత మంచి సంకేతమే. దీని వల్ల అమ్మాయిలకు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. కాకపోతే ఈ జాగరూకత ప్రతి ఇంటికీ చేరాలి.

కొత్త పద్ధతులు, ఉపాయాలు, ఉత్పత్తుల సమాచారం కోసం అమ్మాయిలకు ప్రత్యేకంగా వెలువడే మ్యాగజైన్ 'గృహశోభ' తప్పక చదవాలి. ఇందులోని ఉపయోగకరమైన వ్యాసాలు, ఫ్యాషన్, ఆరోగ్యం, అందం, శృంగారంతో పాటు జీవితానికి సంబంధించిన ఇతర అనేక కోణాల గురించి అవగాహన పెరుగుతుంది. ఇది సమస్యలకు సరైన పరిష్కారం చూపటమేగాక అమ్మాయిలను కొత్త తరంతో కూడా జోడిస్తుంది. ●

ఇలా ఉండాలి మీ కలల రాజకుమారుడు

కిరణ బాలా

అమ్మాయిలు పెళ్లి చేసుకుని తన భర్త ఇంటికి వెళ్లాల్సి వస్తుంది. జీవితాంతం వారితో పాటు ఉండవలసి వస్తుంది. తమ జీవితం ఎవరి చేతిలోకో వెళ్లిపోతున్నప్పుడు తమ భవిష్యత్ భాగస్వామి విషయంలో సీరియస్‌గా ఆలోచించడం అవసరం.

ఒకవేళ తాను అనుకున్నట్లుగా జీవిత భాగస్వామి దొరికితే, అతను మంచి వాడైతే, తాను ఎంతో అదృష్టవంతురాలని అనుకుంటుంది. ఇలాంటి స్థితిలో వారి వైవాహిక జీవితం సంతోషాలతో నిండిపోతుంది.

యుక్త వయసులో ఉన్న అబ్బాయిలకు ఒక విషయం తప్పకుండా తెలిసి ఉండాలి. ఇప్పటి అమ్మాయిలు ఎలాంటి జీవిత భాగస్వామిని ఇష్టపడుతున్నారు? వీళ్లు మాట మీద నిలబడగలరా? లేకపోతే భవిష్యత్తులో పెళ్లి కూతురు కోసం తాము మారిపోగలరా అన్నది గ్రహించాలి.

అమ్మాయిలు ఎంతో భావుకతతో ఉంటారు. వారికి ఎలాంటి భర్త కావాలంటే వారి భావాలను గౌరవించాలి. వాటిని తోసి పుచ్చవద్దు. వారు బాధలో ఉంటే, ఉదాసీనంగా ఉన్నా వారికి ధైర్యం కలిగించాలి. ఊరట అందించాలి.

అమ్మాయిలు తమ భాగస్వామి తమను మనస్ఫూర్తిగా ప్రేమించాలని కోరుకుంటారు. తమను తప్ప ఇంకెవరివైపు చూడకూడదు అని అనుకుంటారు. వాళ్లు తమ భర్త మనసా వాచా తమకు అంకితమై ఉండాలని, జీవితాంతం కలిసి ఉండాలని కోరుకుంటారు.

ఒక అమ్మాయి తాను ఎవరిని పెళ్లి చేసుకుంటుందో, ఆ అబ్బాయి చదువుకుని ఉండాలి. బుద్ధిమంతుడై ఉండాలని అర్థం చేసుకునేలా ఉండాలని కోరుకుంటుంది. ప్రతి సందర్భంలో తనను అర్థం చేసుకోవాలని, అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని కోరుకుంటుంది. అలా అర్థం చేసుకునే భర్త ఉంటే ఎంతో గర్వంగా భావిస్తుంది.

అమ్మాయిలు ఎలాంటి వ్యక్తిని ఇష్టపడతారంటే స్త్రీలను గౌరవించే వారిని, ఆడవాళ్లను తమ కాలి చెప్పులాగా భావించని వారిని, సమాన హోదా కల్పించే వారిని కోరుకుంటారు.

జీవిత భాగస్వామిగా వాళ్లు ఎలాంటి మగవారిని ఇష్టపడతారంటే శాంత స్వభావి, నవ్వు ముఖం ఉన్న వారిని, క్షణాల్లో కోపం తెచ్చుకోని వారిని, సహనం ఉన్న వారిని, నిజాయితీగా మాట్లాడే వారిని, ఎట్టి పరిస్థితిలోను విచారపడకుండా ఆలోచించే వారిని కోరుకుంటారు.

అమ్మాయిలు ఎలాంటి అబ్బాయిలను పెళ్లి చేసుకోవాలనుకుంటారంటే, ఎవరిలోనైతే 'ఇగో' ప్రాబ్లమ్ ఉండదు, తనను తాను సుపీరియర్ అని భావించరో. అలాంటి వారిని ఇష్టపడతారు. అహంకారం, గర్వం ఉన్న అబ్బాయిలతో పెళ్లి చేసుకోవడానికి ఇష్టపడరు.

అమ్మాయిలు సకారాత్మక ఆలోచన ఉన్న పురుషులు, అబ్బాయిలను, బతకాలన్న ఉత్సాహం ఉన్న వారిని, ఉల్లాసంగా ఉండేవారిని, కాలంతోపాటు ఆలోచన చేసే వారిని ఇష్టపడతారు.

అమ్మాయిలు ఎలాంటి జీవిత భాగస్వామి రావాలని అనుకుంటారంటే, వారు తమను సరిగ్గా అర్థం చేసుకునే వారై ఉండాలి. మీనమేషాలు లెక్కబెట్టకుండా ప్రశంసాపూర్వకంగా పని చేసేవారై ఉండాలి. తాము ఉద్యోగం చేస్తానంటే కాదనకూడదు. ఉద్యోగం చేస్తున్నప్పుడు వారి ప్రవర్తనపై అనుమానం పెట్టుకోకూడదు.

వాళ్లు ఉద్యోగం చేసే భార్య కష్టాలను అర్థం చేసుకోవాలి. ఇంటి పనిలో ఆమెకు సహకరించాలి. పిల్లలు ఉంటే వారి ఆలనాపాలనలోనూ సమాన భాగస్వామ్యం తీసుకోవాలి.

సాధారణంగా అమ్మాయిలు ఎలాంటి పురుషున్ని కోరుకుంటారంటే వాళ్లు కేవలం శారీరకంగానే కాదు మానసికంగానూ మెచ్యూర్ అయి ఉండాలి. భర్త మెచ్యూర్ అయితే అతని భార్యకు సేఫ్టీ ఇవ్వగలుగుతాడు. ఆమెను సరిగ్గా చూసుకోగల్గుతాడు. అతను అందరి దృష్టిలో పర్‌ఫెక్ట్‌గా కనిపిస్తాడు.

అమ్మాయిలు తమను సినిమాలు పిక్నిక్‌లకు తీసుకెళ్లే వారిని, విదేశీ ప్రయాణాలకు తీసుకెళ్లే వారిని, తమ కలలను సాకారం చేసే వారిని ఇష్టపడతారు. వాళ్లు వంటింటి కుందేలుగా ఉండడానికి ఇష్టపడరు.

అమ్మాయిల దృష్టిలో భర్త ఎలా ఉండాలంటే వాళ్లు ఎప్పుడూ తమను సుఖపెట్టాలి. వారి పుట్టినరోజు ఎన్నడూ మరిచిపోకూడదు. ముఖ్యమైన రోజుల్లో వారికి మంచి గిఫ్ట్ ఇస్తుండాలి. అప్పుడప్పుడు సర్‌ప్రైజ్ చేస్తుండాలి.

అమ్మాయిలు ఎలాంటి భాగస్వామిని కోరుకుంటారంటే ఎవరి దగ్గరైతే తమతో గడిపే సమయం ఉంటుందో వారిని ఇష్టపడతారు. ఎక్కువ బిజీగా ఉండే వారిని అమ్మాయిలు పెళ్లి చేసుకోవాలని కోరుకోరు.

అమ్మాయిలు ఎలాంటి భర్త కావాలనుకుంటారంటే, సెక్స్‌లో తమ ఇష్టాలను దృష్టిలో పెట్టుకునే వారిని కోరుకుంటారు. బలాత్కారం చేసే వారిని ఇష్టపడరు.

అమ్మాయిల దృష్టిలో ఎప్పుడూ తీయగా మాటలు మాట్లాడే వాళ్లు, నిజాయితీగా ఉండే వాళ్లు మంచి వ్యక్తులు. గట్టిగా అరిచేవాళ్లు, తిట్టే వారు, బెదిరించే వాళ్లు వారికి రుచించరు.

అమ్మాయిలు తమ భర్తలో మంచి గుణాలను చూడాలనుకుంటారు. అంటే వారికి ఏ రకమైన దుర్వ్యసనాలు ఉండకూడదు. బీడీ సిగరెట్, మద్యం, పొగాకు లాంటివి తీసుకునే వారికి దూరంగా ఉండాలనుకుంటారు.

అమ్మాయిలు శారీరకంగా, మానసికంగా పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరుకుంటారు. ఫిట్‌గా ఉండాలను కుంటారు. అమ్మాయిలు తమ అమ్మ వాళ్లను కూడా గౌరవించాలని అను కుంటారు. మళ్లీ మళ్లీ వారిని విమర్శిస్తే సహించరు. వారికి బంధాల్లోని మాధుర్యం తెలియాలి.

అమ్మాయిలు తమ ఇష్టాలను పూర్తి చేసే వారిని, తమను గౌరవించే వారిని, తమలో ఉన్న క్రియేటివిటీని ప్రోత్సహించే వారిని భాగస్వామిగా కోరుకుంటారు. అమ్మాయిలు ఎవరి నోటినుంచైనా వచ్చే చెడు వాసన భరించలేరు. అందుకే ఇలా నోటి నుంచి దుర్వాసన వచ్చే వారిని వాళ్లు భర్తగా స్వీకరించరు.

అమ్మాయిలు తమ మ్యారేజీ లైఫ్ కలర్‌ఫుల్‌గా చేసే వారిని, సంతోషాలతో నింపే వారిని పెళ్లి చేసుకోవాలను కుంటారు. ప్రేమించడమే కాదు దాన్ని వ్యక్తం చేసే వారిని వాళ్లు కావాలను కుంటారు. ఐ లవ్ యూ చెప్పడంలో ఏమాత్రం సంకోచించని, ముఖ్యంగా బెడ్‌పైకి వెళ్లినప్పుడు అసలు తటపటా యించని వారిని పెళ్లి చేసుకోవడానికి ఇష్టపడతారు.

పేదల అతి పెద్ద శత్రువు మతం

శంభూ శరణ్ సత్యార్థి

బీహార్‌లో చాలా వరకు పేదల పరిస్థితి స్వాతంత్ర్యం రాక పూర్వం ఎలా ఉందో అలాగే ఉంది. ఇప్పటికీ నిరుపేదలు తిండి, గుడ్డ, గూడు, విద్య, వైద్యం లాంటి ప్రాథమిక అవసరాలకు ఆమడ దూరంలో ఉన్నారు. సమాజంలో పురోహితులు, మౌలాలు, నాయకులు కలిసి సాధారణ ప్రజలను మత కర్మకాండలు, భూతప్రేత పిశాచాలు, యజ్ఞాలు, యాగాల మాయాజాలంలో పడేసారు.

పురోహిత వర్గం దళితులు, బలహీన వర్గాల మధ్య ఎలాంటి పరిస్థితి సృష్టించారంటే, వీరు తమ పనీపాటలు వదిలేసి మత ఉత్సవాలు, పూజలు, పునస్కారాలు, మండపాల తయారీ, చందాలు వసూలు చేయడం, ఆటలు, పాటలు, యజ్ఞాలు, యాగాలు చేయడానికి

తమ సమయాన్ని ఖర్చు చేయడం మొదలు పెట్టారు.

పల్లెలు, గ్రామాల్లోనూ మహాత్ముల ప్రవచనాలు, రామాయణ కథాగానాలు, పుత్రోష్టి యాగాలతో ఎన్నో రకాల మత కార్యక్రమాలు జరిపిస్తుంటారు. ఈ కార్యక్రమాలతో సాధువులు, సన్యాసులు, పురోహితులు లాంటి వారు లాభం పొందుతారు.

గ్రామాల్లో యజ్ఞాలు చేస్తుంటారు. ఈ యజ్ఞం ఘాటాభిషేకంతో మొదలవుతుంది. నది నుంచి వేల సంఖ్యలో అమ్మాయిలు, స్త్రీలు తలపై మట్టి కుండల్లో నదీజలాన్ని నింపుకుని ఎంతో దూరం నడిచి ప్రతిపాదిత స్థలానికి చేరుకుంటారు. ఈ పనిలో చాలామంది అమ్మాయిలు, స్త్రీలు దళితులు, వెనుకబడిన వర్గాలకు చెందిన వారుంటారు. వీరితోపాటు గుర్రపు స్వారీ, ఏనుగు స్వారీపై ఉన్నత వర్గాల వారు ఉంటారు.

యజ్ఞం జరిగే చోటు చుట్టుపక్కల గ్రామాల్లోని దళితులు, వెనుకబడిన జాతి వాళ్లు తమ పనంతా వదిలేసి ఈ కార్యక్రమాల్లో బిజీగా ఉంటారు. అంటే అగ్రవర్ణాలకు వేదికల ఏర్పాటు, పూజా పునస్కారాలు, యజ్ఞాలు, యాగాలు చేయించడంలో, యజ్ఞ నిర్మాణంలో ఉంటే నీటి వసతి ఏర్పాటు లాంటివి అంటే శారీరక వనులు దళితులు, వెనుకబడిన వారు చేస్తుంటారు.

దళితులు, వెనుకబడిన వర్గాల పిల్లలు తమ చదువు సంధ్యలు అటకెక్కించి ఈ కార్యక్రమాల్లో బిజీ అయిపోతారు. గ్రామంలోనూ అగ్ర వర్ణాల పిల్లలు మాత్రమే చదువుకోవడానికి వెళ్లిపోతారు. ఈ కార్యక్రమాల్లో కోట్ల రూపాయలు నీళ్లలాగా ప్రవహిస్తాయి.

ప్రతి గ్రామంలో శివుని చర్చ పరదలాగా వ్యాపిస్తుంది. స్త్రీలు, మగవాళ్లు తమ ఇంటి పనులు వదిలేసి శివుని చర్చలో మునిగిపోతారు. వీరితో తమ ఇళ్లలో శివనామ జపం హోరెత్తించేలా చేయిస్తారు. ఇలా జపం చేసే వారికి తమ కొడుకు కష్టపడితేనే ఉద్యోగం లభించిందని తెలియదు. ఓమ్ నమ శివాయ జపిస్తేనే వచ్చిందని నమ్ముతారు. ఒకవేళ జపంతోనే పనులన్నీ జరిగితే ప్రజలు పనీపాట, చదువు సంధ్యలు వదిలేసి జపమే చేస్తారు.

మతం మహిమ

ఈ మత కార్యాల్లోకి నితీష్ కుమార్, రామ్ విలాస్ పాశ్వాన్, లాలూ ప్రసాద్ యాదవ్, ఉపేంద్ర కుశవహ, సుశీల్ కుమార్ మోడీతో పాటు మరో నాయకుడు అంటే వెనుకబడిన వర్గాల దళిత నేత వెంట వస్తారు. కార్యక్రమాన్ని మహిమాన్వితం చేస్తారు. వాళ్ల బ్రాహ్మణవాద వ్యవస్థ మరింత బలోపేతం చేయడానికి తమ కుర్చీలను కాపాడుకోవడానికి అప్పుడప్పుడు ఇలా చేస్తుంటారు.

పురోహిత వర్గం ద్వారా ప్రజల మెదళ్లలో తమ పేదరికానికి కారణం పోయిన జన్మలో చేసిన పాపమన్న భావన ఏర్పడింది. ఈ జన్మలో మంచి పని చేస్తే అంటే పూజారులకు, పురోహితులకు, మతాచారాలకు ఖర్చు పెడితే వచ్చే జన్మలో వారికి స్వర్గం లభిస్తుంది అంటారు.

పిల్లలకు జన్మ పత్రిక రాయించడం, వారు కొంచెం పెద్దయ్యాక శిరోముండనం చేయించడం, వయసులోకి వచ్చాక వారికి పెళ్లి చేయించడం, గృహప్రవేశం, ఎవరైనా చనిపోతే వారి పేరిట కర్మకాండలు నిర్వహించడానికి ఇప్పటికీ బ్రాహ్మణులను ఎంతో గౌరవంగా పిలుస్తారు. దాన దక్షిణలు కూడా ఇస్తారు. వీళ్లు శ్రామిక వర్గం పంపాదించే దాంట్లో ఒక పెద్ద భాగం ఏమాత్రం కష్టపడకుండా పరాన్న జీవుల్లా తరతరాలుగా ప్రజలను మూర్ఖులను చేసి లూటీ చేస్తున్నారు.

బానిసలుగా మార్చే కుట్ర

'శోషిత్ సమాజ దళం' స్టేట్ ప్రెసిడెంట్‌గా చేసిన రఘునీరమ్ శాస్త్రి మాట్లాడుతూ 'మనకి ముక్తి మార్గం మత శాస్త్రాలు, ఆలయాలు, మసీదులతో లభించదు. ఉన్నత చదువు, ఉద్యోగం, ఉపాధి, మంచి ప్రవర్తన, నిజాయితీతోనే లభిస్తుంది. తీర్థయాత్రలు, వ్రతాలు, పూజలు, పునస్కారాలు, కర్మకాండలతో విలువైన సమయం వృధా చేయడమే తప్ప వేరేమీ కాదు. మత గ్రంథాల పఠనం, యజ్ఞ యాగాదుల్లో పాల్గొనడం, ఆలయాల్లో మొక్కులతో మన పేదరికం ఎన్నడూ తొలగిపోదు' అని చెప్పారు. 'అదృష్టం, దేవునిపై ఆధార పడవద్దు. మిమ్మల్ని మీరు రక్షించుకోవాలి. ఏ మతమైతే మనల్ని మనుషులుగా అర్థం చేసుకోలేదో అలాంటి మతం మతమే కాదు. చిన్నా పెద్దా తేడా ఉన్న మతం మతం కాదు. అది బానిసగా మార్చే ఒక కుట్ర' అని చెప్పారు.

స్వర్గ సుఖం

వృత్తిరీత్యా ఇంజనీర్ అయిన సునీల్‌కుమార్ భారతి మాట్లాడుతూ 'మతాలన్నీ పేదలను గొప్పగా అభివర్ణిస్తాయి కానీ పేదరికం పోగొట్టే విషయం మాట్లాడవు. ఫత్వాలుగానీ, మత ఆదేశాలు కానీ దీన్ని రూపుమాపడానికి ఎందుకు జారీ చేయలేదు?'

'ఈ భక్తిని అడ్డుపెట్టుకుని సాధువులు, ఫకీర్లు మౌల్వీలు, పూజారులు, పాదర్లు కష్టజీవుల సంపాదనపై ఎదుగుతున్నారు. పరలోకం సంగతి ఏమిటోగానీ, ఈ మత ప్రాంతాల్లో లక్షల సంఖ్యలో పనిపాటా లేనివాళ్లు, పని దొంగలు ఈ లోకంలోనే స్వర్గ సుఖాలు అనుభవిస్తున్నారు' అని చెప్పారు. ●

మ.అఫ్జల్

సరోగేట్ మదర్

అబీదా పేదరికంలో మగ్గుతోంది. కేవలం ఆమె భర్త జైనుల్ సంపాదనతో ఇల్లు గడిచేది. జైనుల్ బట్టలు కుట్టేవాడు. ఎంతో కష్టంగా ఇల్లు గడిచేది. మరోవైపు కొన్ని రోజుల నుంచి అతని కంటి చూపు చాలా తగ్గింది. చాలా ఏళ్ల నుంచే అతనికి కంటి సమస్య ఉంది.

అబీదా జైనుల్‌కి చూపు తగ్గటం, కళ్లు బలహీనమై పోవటంతో చాలా ఆందోళన చెందుతుండేది.

అబీదాకు ఇద్దరు పిల్లలు. ఇద్దరూ స్కూల్‌లో చదువుతున్నారు. ఇంటి పరిస్థితులు బాగా లేకపోవటంతో ఇద్దరు పిల్లలనూ సరిగా చదివించలేకపోతోంది.

అబీదా ఆలోచనలో పడింది. జైనుల్ కంటికి ఆపరేషన్ పూర్తయితే చూపు మెరుగవుతుంది. పని ఎక్కువ చేయగలడు అనుకుంది. కానీ ఇందుకు డబ్బు లేదు. కంటి ఆపరేషన్‌కు కనీసం 50,000 రూపాయలు ఖర్చవుతాయి.

అబీదా తన పొరుగున ఉన్న జైనబ్‌ని ఏదైనా పని కోసం అడుగుతుండేవి. కానీ సరైన పని దొరికేది కాదు.

ఒక రోజు పొరుగింటి జైనబ్ అబీదాకు సరోగేట్ మదర్ గురించి చెప్పింది. నిజానికి జైనబ్ స్నేహితురాలు ఒకరు సరోగేట్ మదర్‌గా మారి 2 లక్షల రూపాయలు సంపాదించేది. ఇందులో గర్భాన్ని అద్దెకు ఇచ్చేది. తన గర్భంలో వేరొకరి పురుముడి శిశువును పెంచాల్సి ఉంటుంది.

పొరుగింటి జైనబ్ ఈ విషయం చెప్పగానే అబీదాకు ఆసక్తి కలిగింది. ఆమె కూడా సరోగేట్ మదర్‌గా మారాలనుకుంది. ఇటువైపు జైనుల్ ఆరోగ్యం మరింత పాడైపోతోంది. అబీదా కూడా పొరుగింటి జైనబ్ సరోగేట్ మదర్ కోసం మరింత ప్రేరేపిస్తోంది.

తనతో అబీదా 'ఇందుకు నాకు అనుమతి దొరకదు' అంది.

జైనబ్ ఆమె భర్తను అడగమంది. అబీదా సరోగేట్ మదర్ అయ్యే విషయం గురించి భర్తకు చెప్పింది. అతడు అది వినగానే మండలిస్తూ 'ఏమీ అవసరం లేదు. ఇది మనకు వద్దు. ఎలాగైనా సరే నేను ఇల్లు నడిపిస్తాను' అన్నాడు.

'అయినా ఇందులో తప్పేముంది? జైనబ్ స్నేహితురాలు ఒకరు సరోగేట్ మదర్‌గా మారి హాయిగా బతుకుతోంది. ఈ డబ్బుతో నీ కంటి ఆపరేషన్ కూడా జరుగుతుంది. పిల్లల చదువులు కూడా బాగా సాగుతాయి. ఇప్పుడు సరోగేట్ మదర్ అయ్యేందుకు ఎవరి దగ్గరా పడుకోనక్కర్లేదు. ఇదంతా డాక్టర్లే చేస్తాడు' అంటూ అబీదా భర్తకు వివరించింది.

'బంధువులు, ఇరుగు పొరుగు ఏమంటారు? అందరూ నిన్ను ఆటపట్టిస్తారు. నాపై ఉమ్మేతారు' అన్నాడు జైనుల్.

'లేదు. ఇందులో తప్పేమీ ఉండదు. ఇది చెడ్డదేమీ కాదు. ఎంతోమంది మహిళలు నేడు సరోగేట్ మదర్స్‌గా సంపాదిస్తున్నారు'

'ఈ పనంతా నిశ్శబ్దంగా జరిగిపోతుంది. ఎవరికీ ఏమీ తెలియదు. దీంతో డాక్టర్లకు లక్షల రూపాయలు దొరుకుతాయి. దళారులు కూడా లక్షల్లో సంపాదిస్తారు. అన్నింటికంటే ముఖ్య విషయం ఏమిటంటే నా కారణంగా ఒక జంటకు సంతానభాగ్యం కలుగుతుంది' అంది.

అబీదా చాలా నచ్చజెప్పటంతో ఇంటి పరిస్థితిని చూసి జైనుల్ చివరికి సరేనన్నాడు.

ఒక సంవత్సరంలో అబీదా ఒక బాబుకి జన్మనిచ్చింది. కానీ శిశువు హాస్పిటల్‌లో చనిపోయాడు. ఆమె మనసులో సంతోషం అణచుకొని తిరిగొచ్చేసింది. కానీ శిశువు ఎవరు, ఇప్పుడెలా ఉన్న సంగతి మాత్రం ఆమెకు తెలియదు.

అబీదా సరోగేట్ మదర్‌గా మారి భర్త కంటి ఆపరేషన్ చేయించింది. పిల్లల్ని మంచి స్కూల్‌లో చేర్పించింది. ఆమె ఇంటి ఖర్చు కూడా బాగా నడవసాగింది.

కొన్ని రోజుల తర్వాత లడ్డూ తినిపిస్తూ అబీదా జైనుల్‌తో 'ఇదిగో తినండి స్వీట్' అంది.

'ఎందుకు?' అడిగాడు జైనుల్.

'నేను మీ బిడ్డకు తల్లినవుతున్నాను. వేరొకరి బిడ్డకు కాదు' అంది.

జైనుల్ సంతోషం ఈసారి రెండింతలైంది. ●

ధ్రువ కుమార్ నిర్భీక్

నైక్సా బార్బర్

నైక్సా మనసులో బాధపడుతూ తన ఇంటికి చేరుకున్నాడు. జుగల్ చెడుగా ప్రవర్తించిన తీరు అతన్ని దెబ్బ తీసింది. అతడు మనసులోనే ఆలోచించాడు. అసలు తాను అతని దగ్గరికి ఎందుకు వెళ్లినట్లు? అతడి దగ్గరికి వెళ్లాల్సిన విధిలేని పరిస్థితి ఎందుకు వచ్చినట్లు? అతడు తన కుటుంబ పరిస్థితి గురించి కూడా వాకబు చేయలేదు. అమ్మెలా ఉంది? చెల్లెలు వీరో ఎలా ఉంది? చిన్నోడు కాకూ ఎలా ఉన్నాడు? ఏదీ కూడా జుగల్ అడగలేదు. జుగల్ అలా ప్రవర్తిస్తాడని తెలిస్తే తాను అసలు వెళ్లకపోయేవాడు. వీరో చనిపోతే జుగల్‌కి ఏం అవుతుంది?

నైక్సా జుగల్ ఇంతగా మారిపోతాడని అనుకోలేదు. జుగల్‌ని ఎంతో పేదరికంలో చదివించాడు. అతడి కోసం ఎంతో కష్టపడ్డాడు. ఎన్నిసార్లు పస్తులున్నాడు. అతన్ని చదివించి ఇంతవాణ్ని చేసాడు. పెద్దకొడుకు అని అనుకున్నాడు. పెరిగి పెద్దయ్యాక ఇంటి పరిస్థితి మారుతుంది అనుకున్నాడు కానీ...

నైక్సా భార్య నన్హీ సార్‌తో మాట్లాడి తమ కథ చెప్పి జుగల్‌ని ప్రభుత్వ ఉద్యోగిని చేసింది. ప్రభుత్వం రిజర్వేషన్ సౌకర్యం ఇచ్చింది. కాబట్టి అతను ఆ కోటా కింద ఉద్యోగం ఇప్పించడానికి ఏమాత్రం ఆలస్యం చేయలేదు. పోలీసు డిపార్ట్‌మెంట్‌లో జుగల్‌ని కానిస్టేబుల్ ఉద్యోగంలో పెట్టించాడు.

నన్హీ ఇంట్లో పూటకు లేని పరిస్థితి ఉన్నా సార్‌ని మరచిపోలేదు. సార్ నన్హీతో సంతోషంగా ఉన్నాడు. అతడు జుగల్‌ని ప్రభుత్వ ఉద్యోగంలో పెట్టించాడు. కానీ ఇప్పుడు ఆ జుగల్ అమెను అమ్మ అని పిలవడానికి కూడా సిగ్గుపడతాడు.

ప్రభుత్వం పేదలు, అణగారిన వర్గాల జీవితాలు బాగు పడానికి ఎక్కువ తక్కువ, అంటరానితనం, వివక్ష, పేద, ధనిక తారతమ్యం తొలగించడానికి ఎన్నో సౌకర్యాలు ఏర్పాటు చేసింది. కానీ అంటరానితనం, వివక్ష, జాతి, మతం, ఉన్నత నిమ్న తేడాలు తొలగిపోవడానికి బదులు అవి మరింత పెరిగిపోతున్నాయి. మొదట్లో ధనవంతులు పేదవాళ్లను అంటరాని వాళ్లను చేసారు. వివక్ష చూపించారు. ఈ రోజు తెలియకుండానే ఎంతమంది జుగల్ లాగా తన తల్లిదండ్రులు, అన్నా చెల్లెళ్లు, బాబాయి పిన్నిల మధ్య తేడా చూపించడం మొదలు పెట్టారు.

రిజర్వేషన్ మెట్లు ఎక్కి ప్రభుత్వ ఉద్యోగి అయిన కొడుకు తన తండ్రిని తండ్రిగా, తల్లిని తల్లిగా, చెల్లెలుని చెల్లిగా, తమ్ముడిని తమ్ముడుగా పిలవడానికి సిగ్గుపడుతున్నాడు. వారి డ్రెస్సింగు, వారి ప్రవర్తన వారు నిలబడే, కూర్చుండే తీరు, వాళ్ల ఆచార సంప్రదాయాలు, మాట తీరును వ్యతిరేకించేవారు.

నైక్సా తాను కలలో కూడా అనుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగి అయిన తర్వాత కొడుకు జుగల్ తనను తండ్రి అని చెప్పుకోవడానికి కూడా ఇష్టపడడని, తనను ఇంటి నౌకరు అని పరిచయం చేస్తాడని అనుకోలేదు.

నైక్సా తన కొడుకు జుగల్ ప్రభుత్వ ఉద్యోగి అయితే ఇంటి దారిద్ర్యం వెళ్లిపోతుందని అనుకున్నాడు. చెట్టంత కొడుకు తమకు వృద్ధాప్యంలో ఆదుకుంటాడని అనుకున్నాడు. కానీ అతడు కనీసం చెల్లెలు వీరో గురించి కూడా అడగలేదు.

వీరో ప్రతి సంవత్సరం రక్షాబంధనం రోజు అన్నయ్య జుగల్ చేతికి రాఖీ కట్టి నుదురుపై బొట్టు పెట్టాక తాను తినేది. అమె అతన్ని దాదాదా అని పిలుస్తూ అతని చుట్టూ తిరిగేది. అతడి కోసం ఎదురుచూస్తూ ఉండేది. కానీ జుగల్ ఆ అమాయకురాలిని పొరపాటున కూడా ఎలా ఉన్నావు అని అడగకపోయేది. ఈ రోజు ఆమె తీవ్రమైన వ్యాధితో బాధ పడుతోంది. ఆమెకు చికిత్స తప్పనిసరిగా చేయించాలి. ఆమె కూడా తాను కోలుకోవాలని అనుకుంటోంది. కానీ ఆమె సంతోషకర జీవితం పొందుతుందా?

నైక్సా బాధతో భారమైన మనసుతో ఇంటికి తిరిగి వచ్చాడు. రాగానే నన్హీ 'మన జుగల్ ఎలా ఉన్నాడు?' అని అడిగింది. 'చాలా సంతోషపడి ఉండవచ్చు. అతను ఎంతో మర్యాదగా చూసుకొని ఉండవచ్చు' అని అంది.

నైక్సా అమె మాట విని 'వాడు చాలా పెద్ద వాడైపోయాడు. అతడు ఇప్పుడు జుగల్ నాయా కాదు, కాకూర్ జుగల్ ప్రతాప్‌సింగ్. ఇప్పుడు వాడిని జుగల్ నాయా అని పిలవద్దు. ఇప్పుడతనికి నన్ను నాన్న అని పిలవడం కూడా ఇష్టం లేదు. పిలవడానికి సిగ్గుపడుతున్నాడు' అని చెప్పాడు.

'ఏమిటీ...?' ఆశ్చర్యంతో నన్హీ అడిగింది.

'అతను నన్ను చాలా అవమానపరచాడు. నేనట అతని నౌకర్ని అట. అలా చెప్పాడు. పొలంలో పని చేసే వాన్నట. కూలీ తీసుకుపోవడానికి నేను వచ్చానని చెప్పాడు' అని నైక్సా చెప్పాడు.

'ఏంటీ వాడలా చెప్పాడా? ఇంతగా మారిపోయాడా జుగల్...' నన్హీ ఆశ్చర్యంతో అంది. తర్వాత 'ఆ నష్టజాతకున్ని ఇందుకే కన్నామా?' అని అంది.

ముగ్గురు అన్నదమ్ముల్లో చిన్న వాడు నైక్సా. ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్యే నన్హీ ఉంది. జుగల్ అందరికంటే పెద్ద కొడుకు. వీరో మధ్యలో పుట్టింది. చివరి వాడు కాకూ. భూములు ఏమీ లేవు. జనాలకు క్షవరం చేసి ఇల్లు నడిపేవాడు.

(బార్బర్)గా నైక్సా గ్రామంలో ఉన్న వాళ్లకు కటింగ్ చేసేవాడు. పంట కోతకు వచ్చినప్పుడు పొలాలకు వెళ్లి గోధుమలు, ఇతర ధాన్యాలు ఏరుకొని తెచ్చుకునేవాడు. వాటిని తూర్చారబట్టి చేస్తే 5 శేర్లు ధాన్యం వచ్చేది. గ్రామంలో వేయి కుటుంబాలు ఉండేవి. ఒక్క కుటుంబం నుంచి 5 శేర్ల చొప్పున వెయ్యి కుటుంబాల నుంచి 5 క్వింటాళ్ల ధాన్యం పోగయ్యేది. తినడానికి ధాన్యం లభించేది. కానీ ఇతర ఇంటి ఖర్చులకు డబ్బులు ఉండేవి కావు. ధాన్యం అమ్మి ఇతర ఖర్చులు చూసుకునేవాడు.

నైక్సా భార్య నన్హీ సిటీలో ఉండేది. చుట్టుపక్కల వాళ్ల ఇళ్లలో వంట చేసి ఇల్లు గడవడానికి సహాయపడుతూ ఉండేది. నన్హీ సిటీలో ఒక పోలీసు

ఆఫీసర్ రమాశంకర్ తివారీ బంగ్లాలోనూ వంట చేయడానికి వెళ్లేది. ఆమె వంట బాగా చేస్తుంది. దాంతో రమాశంకర్ సంతోషంగా ఉండేవాడు. ఒక రోజు ఆమె రమా శంకర్‌తో తన కొడుకు జుగల్‌కి ఉద్యోగం ఇప్పించమని అడిగింది. అతడు సరే అన్నాడు. అవకాశం దొరకగానే అతడు జుగల్‌ని కానిస్టేబుల్‌గా పెట్టించాడు.

పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం పెట్టించగానే జుగల్‌కి పెళ్లి కూడా జరిగి పోయింది. పెళ్లైన తర్వాత జుగల్ సిటీలోనే ఉండటం మొదలుపెట్టాడు. అతడు తన పేరు జుగల్‌నాయిని మార్చి ఠాకూర్ జుగల్ ప్రతాప్ సింగ్‌గా రికార్డుల్లో రాయించుకున్నాడు. ఇప్పుడందరు అతన్ని ఠాకూర్ సాహెబ్ అని పిలుస్తారు.

జుగల్ గ్రామానికి వచ్చినప్పుడు తనను తాను పోలీసు ఇన్‌స్పెక్టర్ అని చెప్పుకునేవాడు. నైక్సా నాయీ కూడా తన కొడుకు పోలీసు ఇన్‌స్పెక్టర్ అని ఛాతీ విరుచుకుని చెప్పేవాడు.

ఇప్పుడతను సాధారణ వ్యక్తి కాదు. తన కొడుకు పోలీసు ఇన్‌స్పెక్టర్ అయ్యాడు. తన మనసులో కొడుకు పోలీసు స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ అని అనుకునేవాడు. ఇప్పుడు తాను ఎవరి బెదిరింపులకు లొంగేది లేదు. చేయి చాచి డబ్బులు అడిగే పని లేదు.

కొడుకుతో తాను వంద అడిగితే అతడు వేయి ఇస్తాడు. మరి ఎందుకు ఇతరుల ముందు చేయి చాచాలి? అడిగితే కూడా తన కొడుకు ముందు గౌరవం పోతుంది. లేదు లేదు అలాంటి పని చేయను. దాంతో కొడుకుకి అవమానం కలుగుతుంది.

ఒక రోజు కూతురు వీరో అనారోగ్యానికి గురైంది. ముందు ఊర్లో చికిత్స చేయించారు. కానీ ఆమె కోలుకోకపోవడంతో ఊళ్లో వాళ్లు ఆమెను సిటీకి తీసుకువెళ్లమని సలహా ఇచ్చారు. సిటీకి తీసుకెళ్లడానికి డబ్బులు ఏర్పాటు చేసుకోవాలి.

నైక్సాకి గ్రామంలో ఎవ్వరి దగ్గరి నుంచి అప్పు తీసుకుపోవడం ఇష్టం లేదు. అప్పు తీసుకుంటే జనం ఏమంటారు? కొడుకు పోలీసు ఇన్‌స్పెక్టర్ తండ్రేమో ఖర్చుల కోసం తిరుగుతున్నాడు. కూతురికి చికిత్స ఇప్పించడానికి కొడుకు దగ్గర డబ్బులకేం కొదవ లేదు. వందలు వేలు నిమిషాల్లో అతను సంపాదిస్తాడు. అతని దగ్గరికి వెళితే ఐదారువేలన్నా వస్తాయి.

మర్నాడే నైక్సా కొడుకు పని చేసే పోలీసుస్టేషన్‌కి వెళ్లాడు. ఒక పోలీసు అతను వచ్చి 'ఎవరిని కలవాలి?' అని అడిగాడు.

నైక్సా 'ఇన్‌స్పెక్టర్‌గారిని' అని చెప్పాడు.

'ఏ ఇన్‌స్పెక్టర్‌ని?' పోలీసు ఎదురు ప్రశ్న వేసాడు.

నైక్సా ఎంతో సహజంగా 'జుగల్ ఇన్‌స్పెక్టర్‌ని' అని చెప్పాడు.

పోలీసులు ఒకరి ముఖం ఇంకొకరు చూసుకున్నారు. తర్వాత మరొక పోలీసు వచ్చి 'ఇక్కడ ఎవరూ జుగల్ ఇన్‌స్పెక్టర్ లేరు. ఒక కానిస్టేబుల్ మాత్రం ఉన్నాడు' అని చెప్పాడు.

నైక్సా 'అవునవును... అతడే' అన్నాడు.

ముందు కలిసిన పోలీసు నవ్వుకుంటూ 'హలో ఇన్‌స్పెక్టర్‌గారూ, మిమ్మల్ని మీ నాన్నగారు గుర్తు చేస్తున్నారు' అని అన్నాడు.

జుగల్ వచ్చాడు. నైక్సాను చూడగానే అగ్ని మీద గుగ్గిలమైపోయాడు. అతడు నైక్సాను ఒంటరిగా పిలిచి బాగా తిట్టాడు.

'ఇక్కడికెందుకు వచ్చావు. నా పరువు తీసావు కదా. వెళ్లు ఇక్కడి నుంచి. వచ్చాడు పెద్ద మనిషి. ఏమాత్రం బుద్ధి లేదు' అన్నాడు. తర్వాత జుగల్ నైక్సాను పోలీసుస్టేషన్ నుంచి బయటకు తీసుకు వెళుతుండగా ఒక కానిస్టేబుల్ 'ఎవరీయన? ఎందుకు అతన్ని తిడుతున్నావు ఠాకూర్ సాహెబ్?' అని అడిగాడు.

జుగల్ 'మా ఇంటి నౌకరు. డబ్బులు తీసుకోవడానికి వచ్చాడు. పొలంలో ధాన్యం నూరించాను. ఇప్పుడు తిండికి డబ్బులు కావాలి. నేను మనియార్డరు చేద్దామనుకున్నాను. కానీ ఇతనేమో నేరు తెరుచుకుని ఇక్కడికి వచ్చాడు' అన్నాడు.

నైక్సా ఇది విని చాలా బాధపడ్డాడు. అతను వెంటనే 'సాహెబ్, నేను మంగలిని. వృత్తి మీద గౌరవం ఉన్నవాన్ని. అబద్ధం నేను చెప్పను. భూమి తలకిందులైనా నిజమే చెబుతాను. నేను ఈయనికి నౌకరిని కాను. వాళ్లమ్మ నౌకరు కావచ్చు. నా మాట మీద నమ్మకం లేకపోతే మీరు మా ఊరికి వచ్చి చెక్ చేసుకోవచ్చు' అని అన్నాడు.

నైక్సా మాట విని పోలీసులు ఆశ్చర్యపోయారు. జుగల్‌వైపు కోపంగా చూడం మొదలుపెట్టారు.

అలసిపోయిన అడుగులతో మరింత కుంగి పోయిన మనసుతో నైక్సా ఊరివైపు దారి తీసాడు.

చూస్తుండగానే నైక్సా, జుగల్ విషయాలు స్టేషన్ మొత్తం విస్తరించాయి. పోలీసు స్టేషన్‌లో నియమితులైన ప్రతి ఒక్క పోలీసుకి జుగల్ అసలు విషయం తెలిసిపోయింది. ఇప్పుడు అతని సహ ఉద్యోగుల ప్రవర్తన మునుపటిలా లేదు. ఠాకూర్ సాహెబ్ అని పిలవడం మానేసారు. గతంలో వాళ్లు ఎంతో గౌరవించేవారు. కానీ ఇప్పుడు వెనుక ముందు అతనిపై కామెంట్ చేయడం మొదలుపెట్టారు.

ఒక రోజు జుగల్ ఆలోచనలో మునిగి ఉన్నాడు. మారిపోయిన సహ పోలీసుల ప్రవర్తనతో తాను అపరాధిగా మారిపోయాడు. ఆ రోజు తండ్రితో మంచిగా ప్రవర్తించి ఉంటే తనకు ఈ పరిస్థితి రాకపోయేది.

మర్నాడు జుగల్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌కి 15 రోజులు సెలవు అర్జీ పెట్టుకున్నాడు. అతడు మంజూరు చేసాడు. జుగల్ తన గ్రామానికి వెళ్లి తండ్రికి క్షమాపణ చెప్పాలనుకున్నాడు. సెలవులో ఉన్నప్పుడు తనకు ఏదైనా వేరే పోలీసుస్టేషన్‌కి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని ఇక ముందు ఎప్పుడూ అలా తప్పు చేయకూడదు అనుకున్నాడు.

గ్రామంలో వీరో అనారోగ్యం పెరుగుతూపోయింది. డబ్బులు సర్దుబాటు కాకపోవడంతో నైక్సా వీరోకి చికిత్స చేయించలేకపోయాడు. ఆమెకు చికిత్స చేయించడానికి ఎవరి దగ్గర అప్పు తీసుకో కూడదనుకున్నాడు. అడిగితే ఊళ్లో వాళ్లు ఏమనుకుంటారో, కొడుకు ఇన్‌స్పెక్టర్ అయి ఉండి కూతురి చికిత్స కోసం అప్పు చేస్తున్నాడని వాళ్లు అనుకుంటారేమోనని ఆగిపోయాడు.

చికిత్స జరగకపోవడంతో ఒక రోజు వీరో తట్టుకోలేక ప్రాణాలు విడిచింది. వీరో చనిపోయిన వార్త దూదిపింజలా ఊరంతా పాకిపోయింది. చికిత్సకి డబ్బులు లేక పోవడంతో వీరో చనిపోయిన విషయం తెలిసి ఊరు ఊరంతా సానుభూతి ప్రకటించింది.

నైక్సా దగ్గర వీరో అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా డబ్బులు లేవు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు వారే ముందుకు వచ్చారు. అంతిమ సంస్కారాలు మొదలయ్యాయి. వీరో శవం తీసుకువెళుతున్నారు. ఇంతలో సేవారామ్ 'ఇన్‌స్పెక్టర్ కూడా వచ్చాడు' అని అన్నాడు.

'ఎవరా ఇన్‌స్పెక్టర్?' నైక్సా అడిగాడు.

'అరే అదే మీ జుగల్' సేవారామ్ చెప్పాడు.

పాడెపై వీరో శవాన్ని పెడుతున్న నైక్సా ఒక్కసారి ఆగిపోయాడు. జుగల్ వీరో శవాన్ని చూసి నిర్ఘాంతపోయాడు. తల్లి ఏడుస్తూ ఉంది. ఆమె పరిస్థితి హృదయ విదారకంగా ఉంది.

మరుక్షణంలో ప్రజలు వీరోను పాడెపై పెట్టేసారు. ఒకవైపు జుగల్ మరోవైపు నైక్సా పాడె ఎత్తుకున్నారు. వీరో అంతిమ సంస్కారం ముగించేసి జనం తిరిగి వెళ్లిపోయారు. ఈ మధ్యలో జుగల్ వీరో అనారోగ్యం, ఇంటి యజమాని పరిస్థితి, నైక్సా ఆర్థిక ఇబ్బందులు తెలిసేసరికి అతడు తట్టుకోలేక స్పృహ తప్పి నేలపై పడిపోయాడు.

జుగల్ స్పృహ తప్పి పడిపోగానే జనంలో కలవరం మొదలైంది. తర్వాత ఏదో విధంగా జుగల్ స్పృహలోకి వచ్చాడు. దాంతో జనం ఊపిరి పీల్చుకున్నారు.

నైక్సాకు ఈ విషయం తెలిసింది. గుంపును చీల్చుకుంటూ లోపలికి వచ్చాడు. కొడుకుతో 'బాబూ, నాకు తెలుసు నేను నీ దగ్గరికి వచ్చినప్పటి నుంచి నువ్వు టెన్షన్‌లో పడ్డావని తెలుసు. కానీ ఏదో ఒక రోజున నిజం ముందుకు వస్తుంది. తప్పుడు మాటలతో రక్త సంబంధాలను తెంచుకోలేము'

'జరిగిందేదో జరిగిపోయింది. బాధపడకు. నువ్వు నన్ను తండ్రిగా భావించకున్నా సరే, నువ్వు నా కొడుకువే. ఎప్పటికీ అలాగే ఉంటావు. నాకు నీపై ఎలాంటి హక్కు లేదు. కానీ నీకు నాపై ఉన్న హక్కును ఎవ్వరూ లాక్కోలేరు. నువ్వు నా కొడుకువి. ఎప్పటికీ కొడుకువే' అని అన్నాడు.

నైక్సా మాటలు విని జుగల్ ఏడుస్తూ క్షమించమని అడిగాడు. నైక్సా ముందుకు వచ్చి జుగల్‌ని ఆలింగనం చేసుకున్నాడు.

పిచ్చివాడా, జరిగిందేదో జరిగి పోయింది. తప్పులు పిల్లలే చేస్తారు. పిల్లలు తప్పు చేయకుంటే ముసలి వాళ్లు చేస్తారా' అని అన్నాడు.

గుంపు మెల్లగా తగ్గిపోవడం మొదలుపెట్టింది. అందరూ వెళ్లిపోయారు. జుగల్‌ని తీసుకుని నైక్సా తన ఇంటికి వెళ్లిపోయాడు. ●

కారాగారం

డా.సంగీతా బల్వంత్

మహిళా, శిశు అభివృద్ధికి సంబంధించిన శాసనమండలి సంయుక్త కమిటీ అధ్యక్షుడిగా నేను సమితితో కలిసి విభిన్న జిల్లాల్లో, విభిన్న భాగాల్లో క్షేత్ర స్థాయి తనిఖీలకు వెళ్లాను. అదే క్రమంలో బిజ్‌నౌర్ జిల్లాలో వైద్యం, శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమం, విద్య తదితర విభాగాల తనిఖీ తర్వాత మేము జిల్లా జైలుకి వెళ్లాం.

జిల్లా జైలుకి మేము 2018 నవంబర్ 17న ఉదయం చేరుకుంటున్నారు. కానీ 2018 నవంబర్ 16న కార్యక్రమం సమయానికి ముందే పూర్తయిపోవటం వల్ల మేము 16 సాయంత్రమే జిల్లా కారాగారానికి చేరుకున్నాం. నిర్ణీత సమయం కంటే ముందు వెళ్లినప్పటికీ జైలు సూపరింటెండెంట్ చాలా పద్ధతిగా మొత్తం జైలుని తనిఖీ చేయించారు. మేము తనిఖీలో ఉండగా అప్పటికే మైకు, బల్లలు, కుర్చీ, కార్పెట్స్ అన్నీ వేసి ప్రాంగణాన్ని సభా స్థలంగా మార్చేసారు. బల్లపై కొన్ని ఫీల్డ్‌లు, మెడల్స్ కూడా పెట్టారు.

జైలర్ ఆకాశ్ శర్మ ఆహ్వానం అందిస్తూ 'పూజ్య అధ్యక్షుల వారికి నమస్కారం. జైలులో కొన్ని రోజుల క్రితం కాంపిటీషన్స్ నిర్వహించటమైంది. ఇందులో విజేతలకు మీ చేతుల మీదుగా పురస్కారాలు అందించాలని మా విన్నపం' అన్నాడు.

'సరే నేను అందచేస్తాను. ఏయే అంశాల్లో పోటీలు జరిగాయి?'

'సార్, సింగింగ్, రంగోళీ, డ్యాన్స్, క్యారమ్స్, చెస్, వ్యాస రచన పోటీలు నిర్వహించాము'

'ఇన్ని పోటీలా... చాలా గొప్ప విషయం' మాట్లాడుకుంటూ మేము వేదిక దాకా చేరుకొని మా స్థానాల్లో కూర్చున్నాం.

జైలర్‌గారు తన చేతికి మైకు తీసుకొని యాంకరింగ్ మొదలుపెట్టారు. అన్నింటికంటే ముందు దీపం వెలిగించినాకు, సమితి సభ్యులందరికీ దండలు వేయించారు.

ఆ తర్వాత ఆయన సింగింగ్, డ్యాన్స్ పోటీల ప్రథమ విజేతలను పిలిపించేందుకు నన్ను అనుమతి కోరారు. నేను చిరునవ్వుతో సరే అన్నాను.

అప్పుడాయన సింగింగ్‌లో మొదటి బహుమతి పొందిన మహమ్మద్ ఇక్బాల్‌ని పిలిచారు. అతడు నవ్వుతూ మైకు చేతిలోకి తీసుకొని పాట మొదలుపెట్టాడు. అందరూ అతనివైపే చూడసాగారు.

మహమ్మద్ ఇక్బాల్ తన పాటతో అందరి దృష్టిని ఆకర్షించాడు. విషాదంలో మునిగిన వ్యక్తి తన గాథ వినిపిస్తున్నట్లు ఉంది.

ముఖంపై స్వల్పంగా గడ్డంతో టీ



మీద ఆశ పోయింది. జీవితంలో విరక్తి చెంది ఎప్పుడూ చనిపోవాలనే ప్రయత్నం చేసేవాడు. కానీ ఇప్పుడు ఇతడు బాగైపోయాడు'

పాట పూర్తయ్యాక మహమ్మద్ ఇక్బాల్ మేడమ్ మీరందరినీ నా చుట్టూ చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉంది. మరో విషయం చెప్పాలనుంది. నేను జీవితంలో ఓడిపోయాను. వీరే (జైలర్‌గారివైపు చూపుతూ) నాకు జీవించేందుకు ధైర్యాన్నిచ్చారు' అన్నాడు.

మహమ్మద్ ఇక్బాల్ తన జీవిత ఉద్దేశం జైలర్‌గారికి చెప్పగా 'ప్రపంచంలో నేటికీ మంచి వాళ్లకు కొరత లేదు' అన్నాడు. ఇదంతా నిజమేననిపించింది.

మహమ్మద్ ఇక్బాల్ తర్వాత డ్యాన్స్‌లో మొదటి నెంబర్ పొందిన యువకుడు తన ప్రదర్శన చూపించాడు. అద్భుతంగా డ్యాన్స్ చేసాడు. అతడు చోరీ కేసులో జైలుకొచ్చాడు. వయసు 21 ఏళ్లు ఉంటాయి.

సింగింగ్, డ్యాన్స్ పోటీల మొదటి విజేతలు ప్రదర్శన తర్వాత వేర్వేరు పోటీల్లో గెలిచిన వారికి షీల్డ్, ప్రమాణ పత్రాలు అందించారు.

ఈలోగా నాలో ఎవరో జైలర్ మంచి సింగర్ అనటం గుర్తొచ్చింది. ఇది తెలుసుకుని నేను అతన్ని పాడమన్నాను. ఆయన వెంటనే పాట మొదలుపెట్టాడు. జైలర్‌గారి పాట కార్యక్రమానికి మరింత శోభని అద్దింది.

కార్యక్రమం చివర్లో నా ప్రసంగంలో అందరు విజేతలకు అభినందనలు తెలిపి, గెలవని అభ్యర్థులకు ప్రతిభను మరింత మెరుగు పర్చుకోమని సూచించాను.

ఈ కార్యక్రమం తర్వాత కూడా నాలో ఆలోచన సాగుతూ ఉంది. మహమ్మద్ ఇక్బాల్ నిజంగా నేరం చేసారా లేక ఇతన్ని ఇరికించారా? వాస్తవం అతనికే తెలియాలి.

కానీ ఈ ఒక్క మహమ్మద్ ఇక్బాల్‌ని కాదు, ఇలాంటి వేలాది మహమ్మద్ ఇక్బాల్‌ల ఆలోచనల్లో మార్పు తెచ్చి వారికి జీవితమనే పోరాటాన్ని సాగించేందుకు దారి చూపించాలి. ఈ బాధ్యత అందరి మీద ఉంది. ఇలా జైళ్లలో చాలా జరుగుతున్నప్పుడు కారాగారాలకు పరివర్తన కేంద్రాలుగా పేరు మార్చాలని నా అభిప్రాయం. దీంతో ఖైదీలు మంచి పౌరులై, నేర ప్రవృత్తిని వదిలేయగలగాలి.

నేను ఖైదీలకు ప్రత్యేకంగా ఒక విషయం చెప్పాను. 'మీరు జైలు నుంచి బయటికొస్తే జీవితంలో జరిగిన తప్పులపై కన్నీళ్లు కార్చటానికి బదులు గుణపాఠం నేర్చుకొని కొత్తగా మొదలు పెట్టాలి.

'మహమ్మద్ ఇక్బాల్ చెప్పినట్లు మీ ముఖాలు చూసినప్పుడే మేము మీ మధ్య ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మీరంతా ఒక హాస్టల్‌లా ఇక్కడ ఉంటున్నారు'

కార్యక్రమం పూర్తయిన తర్వాత మేము వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఖైదీలంతా చేతులు జోడించి నిల్చున్నారు. ఒకరు 'మీరు రావటం మాకెంతో ఆనందదాయకం' అన్నారు.

ఇంకొకరు 'మళ్లీ రావాలి' అన్నారు. ఇలాగే ఇంకొకరు 'ధన్యవాదాలు' తెలిపారు.

ఇలాంటి వారి ఉద్వేగపూరితమైన మాటల మధ్య మేము జైలు నుంచి బయటికి వచ్చాము. కానీ వారి స్నేహం, గౌరవం, అక్కడి అద్భుతమైన ఏర్పాట్లు ఇప్పటికీ నా మనసులో తాజాగా నిలిచి ఉన్నాయి. ●

షర్టు, లోయర్ ధరించిన 37-35 ఏళ్ల ఇక్బాల్ చాలా సరళ స్వభావి. అతని ముఖంలోని భావాల్లో లోపల దాగి ఉన్న విషాదం స్పష్టంగా కనిపిస్తోంది. అతడు హిందీలో పాడాడు.

'బాకీ సబ్ సప్‌నే హోతే హై, అపనేతో అపనే హోతే హై' మధ్యలో కొన్ని లైన్లు 'సారీ బందీశోంకో తూ పల్ మే మిటాదే'

బీత్ గుజరే లమహోంకీ సారీ బాతే తడపాతీ హై.

దిల్ కీ సుర్క్ దీవారోంపర్ బస్ యాదే హీ రహ్ జాతీహై'

ఇవి వింటుంటే పాట మహమ్మద్ ఇక్బాల్ కోసమే రాసినట్లు ఉంది. అతడు తన గడిచిన కాలాన్ని గుర్తు చేసుకుంటున్నాడు. ఆ బంగారు క్షణాల నిన్నటి రోజుని మళ్లీ కోరుతున్నాడు. కానీ ఇప్పుడు తన వారంతా దూరమైపోయారు. వారి జ్ఞాపకాలతోనే ఇప్పుడు అతడు జీవితం సాగిస్తున్నాడు.

'ఆజా ఆ భీజా ముజ్‌కో గలేసే లగా లే' లైన్లు వింటుంటే అతని మనసులోని దుఃఖం కుటుంబ సభ్యులను వెతుకుతోంది.

పాట పూర్తయ్యాక మేమంతా గట్టిగా చప్పట్లు కొట్టాం. అందరూ అతడి పాటను ప్రశంసించారు. జనానికి ఇదే ప్రేమ, స్నేహంతో జీవిత శ్వాస నడుస్తోంది.

మహమ్మద్ ఇక్బాల్ పాడటం మొదలుపెట్టినప్పుడు జైలర్ గారు అతడి గురించి నాకు చెబుతూ 'ఇతడు మర్డర్ కేసులో జైలుకొచ్చాడు. ఇంటి నుంచి కలవటానికి ఎవ్వరూ రారు. ఎంతో దుఃఖంతో, ఒత్తిడిలో ఉండేవాడు. బతుకు

ప్రతిధ్వని

కాత్యాయనీ సింగ్



రాత్రి సమయం నాలుగువైపుల చీకటి. ఆకాశంలో నక్షత్రాలు మిణుకు మిణుకు మంటున్నాయి. వీర్ స్నేహితులతో కలిసి మందు తాగుతున్నాడు.

'వీర్, నీకు తెలుసా ఛాయ, రవిల ప్రేమ ఆట నడుస్తోంది. కొత్త సరుకు. మనకు దొరికితే మనం కూడా వాడి చూసే వాళ్లం. తక్కువ కులంలో పుట్టినా ఛాయకు రాకుమారి లాంటి రంగు రూపం వచ్చాయి' వేద్ ఆహ అంటూ చెప్పాడు.

'వదిలెయ్, మనం తక్కువ కులంతో తలదూర్చం. నాకు అయితే ఒకటే. ఏదైనా గులాబీ కంటే తక్కువ కాకూడదు' వీర్ నిర్లక్ష్యంగా చెప్పాడు.

'తల దూర్చమని ఎవరు చెప్పారు. శరీరంతో ఆడుకో తర్వాత వదిలేసెయ్. ఎవరు జీవితాంతం వెంట ఉంటారు. నువ్వే ఏదో ఒకటి చేయగలవు' అని చెప్పి విశాల్ నవ్వడం మొదలుపెట్టాడు. మద్యం మత్తు వారందరి మెదళ్లపై స్వారీ చేయడం మొదలుపెట్టింది. ఒక గంటసేపు స్నేహితులందరు వీర్‌కి నచ్చజెప్పారు. వీర్ మనసులో ఛాయ శరీరం జుర్రుకోవాలనిపించింది.

'ఈ రోజు ఛాయ ఇంట్లో ఒంటరిగా ఉంది. వీర్ వాళ్ల అమ్మా, నాన్నలు వేరే ఊరికి వెళ్లారు. చిన్న తమ్ముడు ఊళ్లోనే ఒక నాటకం చూడడానికి వెళ్లిపోయాడు. మంచి అవకాశం. గ్రామంలో నిశ్శబ్దం ఆవహించింది. ఎవరూ తెలుసుకోలేరు' అని చెప్పి రాజ్ పకపక నవ్వడం మొదలుపెట్టాడు.

ఆకస్మాత్తుగా వీర్ లేచి నిలబడ్డాడు 'పదండి ఈ రోజు ఆట ఆడేద్దాం. కానీ ఈ రోజు కేవలం నేను. రేపు మీరు' అన్నాడు. స్నేహితులందరు ఆవేశంతో వీర్ వెనకాల నడిచారు.

ఛాయ ఇంటికి చేరుకున్నాక వీర్ ఆగిపోయాడు. 'ఒకవేళ మా ఇంటామెకు ఈ విషయం తెలిస్తే నన్ను వదిలేసిపోతుంది. మీకు తెలుసు కదా. ఆమే నా జీవితం. ఆమె లేకుండా నేను ఊపిరి కూడా పీల్చుకోలేను. పదండి. వెనక్కి వెళ్లిపోదాం' అతను ఏడుపు గొంతుతో చెప్పాడు.

కొద్దిసేపు మౌనం తర్వాత రాజ్ 'ఎవరికీ తెలియదు వీర్, నాటకమండలి పాటల, పద్యాలు, సౌండ్ మధ్య ఎవరికీ ఏమీ వినిపించదు. ఆట స్థలం క్లియర్‌గా ఉంది' అని చెప్పి ఒక స్నేహితుడు నవ్వేసాడు.

వీర్ వణుకుతున్న కాళ్లతో వెనుక వైపుదారి గుండా గోడ దూకేసి ఛాయ ఇంట్లోకి చొరబడ్డాడు. నెమ్మదిగా వరండాలోకి వచ్చి గదిలోకి దూరగానే ఛాయ ఆశ్చర్యపోయింది.

'వీర్ అన్నయ్యా నువ్వు ఇక్కడ? ఇంత రాత్రి? ఏమైనా పని ఉందా? అమ్మానాన్నలు ఇంట్లో లేరు' భయంభయంగా ఛాయ గొంతులో నుంచి మాట బయకు వచ్చింది.

'నోరు మూసుకో. అల్లరి చేయొద్దు. ఎక్కువ మాట్లాడితే నీ ప్రాణాలు తీసేస్తా. తక్కువ జాతి దానివి. ఆ ఫ్యాషన్ చూడు. టీషర్ట్, హాఫ్ ప్యాంట్‌లో తిరుగుతావు. 'హాట్' అనిపించుకోవాలని నీకు చాలా షోకు. చదువు పేరుతో అబ్బాయిలతో రాసలీలలు. చెడిపోయిన జాతి సంతానం' ఛాయకు వీర్ గొంతు భయపెట్టడం మొదలుపెట్టింది.

'అన్నయ్యా మా అమ్మానాన్నలను ఏమీ అనొద్దు. నాతో, వారితో నీకేంటి సంబంధం. నాకెటి చెప్పు. మీరు ఇంత రాత్రి మా ఇంటికి ఏం చేద్దామని వచ్చారు? మీరు ఇక్కడి నుంచి వెళ్లిపోండి. లేకపోతే నేను గట్టిగా అరిచి అందరినీ పిలుస్తాను'

'అలాగా పిలువ్. అందరినీ పిలువు. నేను కూడా చూస్తాను. ఎవరు వస్తారో నిన్ను రక్షించడానికి' అన్నాడు వీర్ ముఖం పెద్దగా పెట్టి.

'అరె, ఏం చేస్తున్నారన్నయ్యా? మీరు నా చేతులెందుకు కట్టేస్తున్నారు?'

వీర్ కడుతూనే ఉన్నాడు. ఏమీ వినడం లేదు. ఛాయ ఎంతో సులభంగా అతని స్వాధీనంలోకి వచ్చింది.

భయంతో ఛాయ శరీరం, మనసు కంపించడం మొదలుపెట్టాయి. ఆమె కళ్లు మూసుకుంది. వీర్ ఆమెను మంచంపై పడేసాడు. ఆమె విలవిల్లాడిపోయింది. జరగబోయే సంఘటన తలచుకుని భయపడిపోయింది. గొంతులోని ఆవేదన ఇప్పుడు కళ్ల నుంచి ప్రవహించడం మొదలుపెట్టింది.

ఛాయ చేతులు కట్టేసి ఉన్నాయి. కానీ నోరు మాత్రం తెరిచే ఉంది. 'రక్షించండి... రక్షించండి...' అరుపులు గదిలో ప్రతిధ్వనించడం మొదలుపెట్టాయి. వీర్ నవ్వాడు. ఆమె తొడలు పట్టుకుని అతడు ఆమె పెదవులవైపు వంగాడు.

'చచ్చిపోతాను వీర్... అలా చేయవద్దు. తర్వాత నువ్వు పశ్చాత్తాప జ్వాలలో మసైపోతావు. నేను నిన్ను అన్నయ్య అని పిలుస్తున్నాను.' ఛాయ మరింత ప్రాధేయపడటం మొదలు పెట్టింది.

కానీ వీర్ ఆమె పెదవులను బలవంతంగా ముద్దాడుతూ మొత్తం శరీరాన్ని తన చేతులతో నలపడం మొదలుపెట్టాడు. అతడు ఆమె సల్వార్‌పై చేయి వేసాడు. నిర్దాక్షిణ్యంగా నాడా లాగేసాడు.

'నేను నీ కాళ్లు పట్టుకుంటాను వీర్ అన్నయ్యా, అలా చేయకు' రోదిస్తూ ఛాయ బతిమిలాడుతూ ఉంది. వీర్‌లో పశుత్వం ఆవహించింది. అతడు ఛాయ శరీరం మొత్తం పళ్లతో గాట్లు పెడుతూ పళ్లతో లాగడం మొదలుపెట్టాడు. కొద్దిసేపట్లోనే వీర్ తన పని ముగించుకుని ఆమెతో విడిపోయాడు.

'ఇప్పుడు నువ్వు ఎవ్వరికీ ముఖం చూపించలేవు. నీ శరీరం ఒంపుసొంపులు చూసుకుని గర్వపడుతున్నావు. పోలీసుస్టేషన్‌కి వెళ్లు. పంచాయతీకి వెళ్లు. ఏమైనా చేసుకో. అన్నీ వృథా. ఎందుకంటే నీకు తెలుసు. నన్నెవరూ ఏమీ చేయలేరు'

అని తొట్రుపడుతూ బయటికి వెళ్లిపోయాడు.

ఛాయ కాళ్లు చేతులు చైతన్యరహితంగా మారాయి. ఆమెకు ఏమీ అర్థం కాలేదు. తొడల మధ్య గాయం మనసుని చీల్చేస్తుంది.

కానీ కొద్దిసేపటి తర్వాత ఛాయ లోపల జ్వాలలు ఎగిసిపడటం మొదలు పెట్టాయి లేదు లేదు. తాను ఓడిపోయేది లేదు. విరిగిపోయేది లేదు. ధైర్యం చేయవలసిందే.

ఒకవేళ తాను ధైర్యం కోల్పోతే వీర్ ఇంకో అమ్మాయితోనూ ఇలాగే చేస్తాడు. తన కన్నీళ్లను బాధను తన శక్తిగా మార్చుకోవాలి'

వాచీ చూసింది. ఉదయం 4 గంటలవుతోంది. ఛాయ లేచింది. పోలీస్‌స్టేషన్‌కి దారి తీసింది. తడబడుతున్న అడుగులతో కన్నీటి బాధతో అక్కడికి నడుచుకుంటూ వెళ్లింది. ఉదయం ఆరుగంటలైంది. అది ఆమెకు తెలియనే తెలియదు. సగం చచ్చిపోయిన ఛాయ అక్కడ కూర్చుండిపోయింది.

సబ్ ఇన్‌స్పెక్టర్ ఇంకా రాలేదు.

'అన్నయ్యా ఒక గ్లాసు మంచినీళ్లు దొరుకుతాయా?' ఛాయ గుట్కా నములుతున్న ఒక కానిస్టేబుల్‌ని అడిగింది.

గ్లాసు ఆమె ఒకే ఒక్క గుటకతో నీళ్లు తాగేసింది. ఎన్నో జన్మల నుంచి దాహం వేసినట్లుగా తాగింది.

అప్పుడు సబ్ ఇన్‌స్పెక్టర్ వచ్చిన శబ్దం వినిపించింది. మునిగిపోయే నావకు ఆసరా లభించినట్లనిపించింది.

ఛాయ కళ్ల నుంచి కన్నీటి ధారలు మొదలయ్యాయి. ఆమె వెక్కి వెక్కి ఏడవటం మొదలుపెట్టింది.

సబ్ ఇన్‌స్పెక్టర్ ఆమె భుజాలపై ప్రేమగా చేయి వేసి అడిగాడు 'ఏమి చెప్పాలనుకుంటున్నారో అది ప్రశాంత మనసుతో చెప్పండి. నువ్వు ఇంతదాకా ఎలాగూ వచ్చావు. కానీ ఇప్పుడు నువ్వు భద్రంగా ఉన్నావు కదా' అన్నాడు.

ఛాయ కుదుటపడింది. చున్నీ తలపై వేసుకుంది. ఆమె కళ్లు వాటంతట అవే మూతపడ్డాయి. జరిగినదంతా చెప్పాక ఆమె ఒక్కసారిగా అచేతనంగా మారిపోయింది.

సబ్ ఇన్‌స్పెక్టర్ ఛాయను తీసుకుని గ్రామానికి వెళ్లాడు. గ్రామం మొత్తం నిశ్శబ్దం ఆవరించింది. అందరి నోట ఒకటే మాట వెలువడింది. 'వీర్ అలా ఎందుకు చేసాడు' అని.

పోలీసులు అన్ని చోట్ల వీర్ కోసం వెతికారు. కానీ అతని అడ్రస్ దొరకలేదు. అన్ని సాక్ష్యాలు, ఆధారాలు అతనికి వ్యతిరేకంగా ఉన్నాయి.

కోర్టు 24 గంటల గడువు ఇచ్చింది. ఈ గడువులోపల వీర్ కోర్టుకి హాజరు కాకపోతే అతనిపై సెర్చ్ వారంట్ జారీ చేస్తామని హెచ్చరించింది.

వీర్‌కి ఈ విషయం తెలియగానే అతడు ఆందోళన చెందాడు. ఆ తుచ్ఛమైన అమ్మాయికి ఇంత ధైర్యమా అనుకున్నాడు. అతని కళ్లు చింతనిప్పు కణికల్లా మారాయి. కానీ అరెస్టు భయం. 18 గంటల వ్యవధిలో వీర్ కోర్టుకి హాజరయ్యాడు.

కోర్టులో వీర్‌ని చూసి ఛాయ స్తబ్ధుగా మారిపోయింది. అతని సూటి చూపులను పట్టించుకోకుండా ఆమె ముందుకు వెళ్లిపోయింది.

కోర్టు లోపలికి వచ్చి ఛాయ కుర్చీలో అలసిపోయి కూర్చుంది. శరీరమైతే 5-6 రోజుల్లో బాగవుతుంది. కానీ మనసు జీవితాంతం బాగుపడదు. గుండెకు తగిలిన గాయం పిండేస్తున్నది. ఇప్పుడు తనకు 19 సంవత్సరాలు కూడా లేవు. ఇదొక మాయని మచ్చ. కోర్టు బోనులో నిలబడి ఆమె లాయరు అడిగిన ప్రతి ప్రశ్నకు జవాబు ఇస్తోంది.

సరిగ్గా అప్పుడే ఒక ప్రశ్న ఛాయ మనసుని కదిలించేసింది. 'మీరు ముందుగానే లవ్ గేమ్ ఆడటంలో నెంబర్‌వన్. ఒకసారి మీరు అబార్షన్ కూడా చేయించుకున్నారు. మా దగ్గర సాక్ష్యం ఉంది. మెడికల్ రిపోర్ట్‌లో ఇది తేలింది. ఎన్నో ఫోటోలు మా ఫైల్‌లో ఉన్నాయి. మీ హిస్టరీ ఒక తెరచిన పుస్తకం. దానిపై మరొక చరిత్ర రాసారు. ఇది కొత్త విషయమేమీ కాదు...?' అన్నాడు లాయరు.

లాయర్ వాదనలు ఛాయ గొంతు నొక్కడానికి ఎన్నో ఉన్నాయి. కానీ ఆమె ధైర్యం కూడగట్టుకుని 'మీరు ఏ విషయమైతే ప్రస్తావిస్తున్నారో వాటి విషయంలో నేను హామీ ఇస్తున్నాను. స్త్రీ గర్భాశయం ఆమె అధీనంలో ఉంటుంది. దానిపై పూర్తి హక్కు ఆమెకే ఉంటుంది. దీన్ని బలవంతంగా లాక్కోవడం బలాత్కారం అవుతుంది. వీర్ అలాంటి పనే చేసాడు. అతడు నా శరీరాన్నే కాదు, నా మనసుని కూడా రక్తసిక్తం చేసాడు' అని చెప్పింది.

'లాయరుగారూ, మీ ఇంట్లోనూ చెల్లెళ్లు, కూతుళ్లు ఉంటారు. మీరు కూడా వారి ప్రవర్తన సర్టిఫికెట్‌ని ఇలాగా పంచుతారా?' అని ఛాయ కనురెప్పల కింది నుంచి వస్తున్న కన్నీళ్లను కళ్లలోనే దిగమింగుకునే ప్రయత్నం చేసింది. కానీ వెచ్చటి కన్నీరు ఆమె ముఖాన్ని తడిపేసింది.

ఛాయ అలసిపోయి ఉంది. ఈ సిగ్గులేని ప్రశ్నలతో ఈ మాటల బలాత్కారంతో ఆమె అలిసిపోయింది. ఆమె ప్రజల అనుమానపు చూపులతో అలసిపోయింది. కానీ ఆమెలోని ధైర్యం ఆమెను అలసిపోనివ్వలేదు.

ఇంటికి వచ్చాక ఛాయ గదిలోకి వెళ్లి పడుకుంది. మంచంపైన ఉన్న తన పరుపు ముళ్లతో నిండినట్లు అనిపిస్తోంది. అటు ఇటు దొర్లినా కష్టంగా ఉంది. అసహనంతో కూడిన రాత్రి. ఒక్కొక్క క్షణం గడవడం యుగంగా మారింది.

రవి ముఖం ఆమె తడిసిన కళ్లలో కదలాడింది. తెల్లని ముఖం, వెడల్పైన నుదురు, కొటేరు లాంటి ముక్కు, మత్తెక్కించే కళ్లు... ఎంతో అందంగా ఉంటాడు రవి.

ఛాయ లేచి కిటికీ దగ్గరికి వెళ్లింది. ఇప్పుడు కూడా తనకి అలాగే ప్రేమ దొరుకుతుందా రవితో? ప్రశ్నించుకుంది.

నా విషయంలో ఏం జరిగిందో అతనికి తెలుసా? అతడు సిటీ నుంచి తిరిగి వచ్చాడా? అని ఆలోచిస్తూ ఛాయ అద్దం ముందుకు వెళ్లి నిలబడింది. ఆమె శ్రద్ధగా తన ముఖం చూసుకుంది. అడుగడుగున వీర్ వింత క్షణాలే కనిపిస్తున్నాయి.

ఈ గుర్తులను చూసి రవి ఛాయను పదిలేస్తాడా, ఏమో ఆమె ఎగురుకుంటూ వెళ్లి అతని చేరుకుంటుండవచ్చు. అతని బాహువుల్లో ఒదిగిపోతుండవచ్చు. ఆమె బాధతో కూడిన గాయాలపై రవి ప్రేమ మలాము రాయవచ్చు. ఛాయ, నేను నీ వెంట ఉన్నాను. నమ్మకం కోల్పోవద్దు' అని చెప్పనూ వచ్చు.

ఛాయ తన బెడ్‌పైకి తిరిగి వచ్చింది. ఆమె కళ్లు మూసుకుని స్వప్నలోకాలకు వెళ్లాలనుకుంది.

కేసు నడుస్తూ పోయింది. ఛాయ ధైర్యం చూసి అందరూ అవాక్కైపోయారు. ఒక బలాత్కార బాధితురాలిని సమాజం ఎప్పుడూ ఒక విధి వంచితురాలి రూపంలో చూడాలనుకుంటుంది. కానీ ఛాయ ఒక శక్తిశాలి అమ్మాయిగా నిలబడింది.

ఒక ఉదయం కొత్త కాంతిని తీసుకు వచ్చింది. తీర్పు ఛాయ పక్షంవైపే వచ్చింది. వీర్‌కి జీవిత కాల జైలు శిక్ష పడింది.

వీర్ గర్జిస్తూ 'తుచ్ఛ జాతి ఇక్కడి నుంచి నన్ను పంపించండి. అప్పుడు చూడు నేను నీ వంశం నాశనం చేస్తాను. అహంభావి నువ్వు. నీ గర్వం అంతా తీసి పడేస్తా' అన్నాడు.

ఛాయ అతన్ని చూస్తూ ఆలోచిస్తూ ఉంది.

'నువ్వు ఎంత బెదిరించినా, ఏమైనా అనుకో. కానీ ఇప్పుడు నేను ఏవగింపు, ప్రేమతో చాలా పైకి వెళ్లాను. మన బలహీనతే మనకు శాపం.

కానీ ఏ రోజు అయితే ఆత్మగౌరవం కాపాడుకునే రోజు వస్తుందో అప్పుడు మనం బలంగా మారుతాం. చెడ్డ పేరు వస్తుందన్న భయం కూడా మనల్ని బలహీన పరచ లేదు. మన పోరాటం ప్రజలకు సిగ్గుపడే విషయం కావచ్చు. కానీ మనం మన ఆత్మవిశ్వాసం బలంతోనే యుద్ధం చేస్తాం. ఎట్టి పరిస్థితిలోనూ విజయం సాధిస్తాం' అని అనుకుంది. ●

ఈ ఈలూ ఈలూ ఏంటి?

ప్రిన్స్ సయీద్

మే ధింపుల సంఘటనలు పెరిగి పోవడంతో అందోళన చెందిన పోలీసు విభాగం గత వారంలో 'ఆపరేషన్ మజ్ను, క్యాచ్' పేరుతో ఒక గొప్ప ఘనకార్యం చేసారు. స్కూలు, కాలేజీ, చౌరస్తాలలో సివిల్ డ్రెస్‌లో పోలీసులు పూర్తి బందోబస్తుతో డ్యూటీ నిర్వహించారు.

ఈ ఆపరేషన్ సక్సెస్ చేయడానికి మహిళా కానిస్టేబుళ్ల సహాయం కూడా తీసుకున్నారు. వారి బాధ్యత ఏమంటే వాళ్లు సీతాకోకచిలుకల్లా మారిపోయి ఇక్కడ అక్కడ తిరగాలి. అప్పుడు వేధింపులకు పాల్పడేవారు. తమ అలవాటు ప్రకారం వారిని వేధిస్తే, వెంటనే వారిని అరెస్టు చేయాలి.

ఆపరేషన్ అనుసరించి ఇందులో సహకరిస్తున్న మహిళా కానిస్టేబుళ్లను, వారు వేధింపు అకతాయిలను భరిస్తున్నందుకు వారంలో రెండుసార్లు బ్యూటీపార్లర్‌కి తీసుకువెళ్లే బాధ్యత పోలీసులపైనే ఉంది.

ఈ విషయం తెలియగానే మహిళా కానిస్టేబుళ్లు వెంటనే రంగంలోకి దిగడానికి తయారైపోయారు. వారి ఉత్సాహం, ఆతృత చూసి నేను ఏం అర్థం చేసుకున్నానంటే, తల్లి కావడంలో ఉన్న సుఖంకన్నా ఎక్కువ మజా ఈ వేధింపులలో ఉందేమో అనిపించింది.

'ఆపరేషన్ మజ్ను క్యాచ్' సందర్భంగా పోలీసుల పౌరుషత్వం పెరిగి పోయింది. ప్రతి అరగంట, గంటకు ఎవరో ఒక మజ్ఞును తమ అదుపులోకి తీసుకుని వస్తున్నారు. దాంతో మజ్ఞుల తల్లిదండ్రులు పోలీసు స్టేషన్‌కి క్యూలు కడుతున్నారు. ఇచ్చిపుచ్చు కోవడాలు జరిగాక తమ పిల్లలను పోలీసుస్టేషన్ నుంచి బయటకు తెచ్చుకుంటున్నారు.

నిన్న జరిగిన విషయం. నా ముందు ఒక కానిస్టేబుల్ మరియల్ నుంచి ఒక అబ్బాయిని పట్టుకుని పోలీసు స్టేషన్‌కి తీసుకువచ్చారు. అతన్ని సబ్ ఇన్‌స్పెక్టర్ ముందు హాజరు పరిచి 'సార్ చూడండి. ఇతను ఇయర్ ఫోన్ పెట్టుకున్నాడు' అని చెప్పారు. నేను చూసాను 'అతను చెవికి హియరింగ్ ఎయిడ్ అంటే చెవి మెషీను పెట్టుకున్నాడు. నేను 'ఇది హియరింగ్ ఎయిడ్' అని చెప్పాను.

ఇన్‌స్పెక్టర్ నా మాట ఎక్కడ వింటాడు నన్ను చీవాట్లు పెడుతూ 'నీకర్థం కాదు, ఇది ఇయర్‌ఫోన్. మన ఇండియాలోనూ ప్రస్తుతం ఇలాంటి ఇయర్ ఫోన్ తయారుచేస్తున్నారు. చూడడానికి ఇది హియరింగ్ హెడ్ లాగానే ఉంటుంది. కానీ ఇది ఇయర్ ఫోన్' అని చెప్పాడు.

దీనికి జవాబుగా నేను ఏదో చెప్పబోయేంతలో అప్పుడే మరొక కానిస్టేబుల్, అతనితోపాటు ఒక మజ్ఞు వచ్చాడు. వస్తూనే అతను 'సార్ వీడు ఈలూ ఈలూ, ఓయ్, ఓయ్ అంటున్నాడు' అని చెప్పాడు.

'అలాగా' అని అంటూ ఇన్‌స్పెక్టర్ లేచాడు. లేవగానే ఆ యువకుని చెంప వాయించాడు. తర్వాత తెలిసింది. అతను మూగవాడు. నోరు తెరిస్తే ఆబూ ఆబూ అంటున్నాడు. కానిస్టేబుల్ చెప్పినట్లు ఓయ్ ఓయ్ గానీ, ఈలూ ఈలూగానీ అనడం లేదు.

ఒక కానిస్టేబుల్ అయితే హద్దు దాటేసాడు. అతనికి ఎవరూ దొరకలేదు. చివరికి ఒక ముసలి వ్యక్తిని పట్టుకున్నాడు. నేను ఇతనేం చేసాడని అడిగాను.

దానికతను 'వీడు ఈలూ ఈలూ గాడ్‌ఫాదర్ అయిపోయాడు. జనం తమ చేతులకు మెహందీ పెట్టుకుంటారు. కానీ ఇతను జుట్టుకి మెహందీ రాసుకుని గర్ల్స్ కాలేజీ ముందు తిరుగుతుంటాడు' అని చెప్పాడు.

ఇదంతా నడుస్తూ ఉండగానే అకస్మాత్తుగా ఒక సంఘటన జరిగింది. దాంతో పోలీసుస్టేషన్ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఒక యువకుడు ఒక యువతిని పట్టుకుని పోలీసుస్టేషన్‌కి వచ్చాడు.

అతడు కోపంతో బూతులు తిడుతున్నాడు. అమ్మాయిని ఇన్‌స్పెక్టర్ ముందు హాజరుపరిచి కోపంగా అతను 'సార్, ఈ అమ్మాయి నన్ను బలవంతం చేస్తోంది' అని చెప్పాడు.

'ఏమిటి? ఇన్‌స్పెక్టర్‌తో సహా అక్కడ ఉన్నావారంతా ఆశ్చర్యపోయారు.

'అవును సార్' అతను చెప్పడం మొదలుపెట్టాడు.

'మార్కెట్‌లో ఒక పాన్ బండి దగ్గర నేను నిలబడి ఉన్నాను. పాన్ బండి అతనితో నేను ఏదో అడుగు తున్నాను. ఇంతలో నా చూపులు ఈమె మీద పడ్డాయి'

'ఈమె నాకు కొద్ది దూరంలో నిలబడి విచిత్రమైన చూపులతో నన్ను తొంగి చూడటం మొదలుపెట్టింది. నేను తటపటాయించాను. నా దృష్టిని మరోవైపు మరల్చాను. అప్పుడు ఆమె నా దగ్గరికి వచ్చింది. నా చుట్టే తిరగడం మొదలుపెట్టింది'

'నేను మళ్లీ ఆమెవైపు ఏమాత్రం దృష్టి పెట్టలేదు. అయినా ఈమె కన్ను కొడుతూ సైగలు చేయడం మొదలుపెట్టింది'

'నేను ఆలోచించాను. ఇలా అయితే వినదు అనుకున్నాను. ఈమెకు గుణపాఠం నేర్పించాల్సిందే. సో నేను ఈమెను ఇక్కడికి తీసుకువచ్చాను' అని చెప్పాడు.

'గుడ్' ఇన్‌స్పెక్టర్ అన్నాడు. 'కానీ ఒకటి చెప్పు. ఆమె అంటే వేధిస్తుంటే మరి నువ్వెందుకు వెంట పడలేదు. కారణమేంటి?' అని అడిగాడు.

'నేనేమైనా అలాంటి ఇలాంటి అబ్బాయిననుకున్నారా సార్, పరువు ప్రతిష్ట ఉన్న వాడిని. ఈమె కొంచెం పద్ధతిగా ఉంటే ఏమీ కాకుండేది' అన్నాడు.

'అలాగా' ఆగి ఇన్‌స్పెక్టర్ అతనితో

నువ్వెళ్లు. మేము ఈమె సంగతి చూసుకుంటాం' అని చెప్పాడు.

తర్వాత ఆ అబ్బాయిని వెళ్లమని చెప్పాడు.

అతను వెళ్లిపోగానే ఇన్‌స్పెక్టర్ ఆ అమ్మాయితో 'నేను చెప్పాను కదా ఆపరేషన్ డ్యూటీకి వెళ్లేముందు బ్యూటీపార్లర్‌కి తప్పకుండా వెళ్లమని చెప్పానా. కానీ నువ్వు నా మాట వింటేగా' అన్నాడు.

నేను ఆశ్చర్యపోతూ 'ఈమె బ్యూటీ పార్లర్ చుట్టూ తిరగాల్సిన పనేముంది?' అని అడిగాను.

'ఏయ్ మిస్టర్' ఇన్‌స్పెక్టర్‌కి తన మాటలు నేను వింటున్నానని అర్థమైంది. దాంతో నన్ను అతను దబాయిస్తూ 'నువ్వు ఇప్పటిదాకా ఇక్కడ ఎందుకు నిలబడి ఉన్నావ్? ఇక్కడి నుంచి వెళ్లి పో' అన్నాడు.

ఇన్‌స్పెక్టర్ బెదిరింపులతో నేను పోలీసుస్టేషన్ నుంచి వెళ్లిపోవడమే మంచిది అనుకున్నాను. మనకు ఏం తెలుసు ఇన్‌స్పెక్టర్ నాపై ఈ అమ్మాయిని వేధించిన కేసు పెట్టవచ్చు.

పోలీసుస్టేషన్ నుంచి బయటపడి నేను నేరుగా ఇంటికి చేరుకున్నాను. రాయడానికి నాకు ఎక్కడ ఏ సమస్య దొరకలేదు. అందుకే నాపై నాకే కోపం వచ్చింది. మా ఆవిడ చున్నూకి స్నానం చేయించి బయటకు వచ్చింది. ఆమె జుట్టు ఆరబెడుతోంది. నేను అక్కడే ఒక కుర్చీలో వాలిపోయాను.

మా ఆవిడ, చున్నూల దృష్టి ఇప్పటి వరకు నాపై పడలేదు. నేను కళ్లు మూసుకుని ఆలోచనలో మునిగిపోయాను. సరిగ్గా అప్పుడే చున్నూ అన్న ఒక మాట నాలో వెయ్యి వోల్టుల కరెంట్ ఉత్పత్తి చేసినట్లయ్యింది. వాడు తన తల్లితో 'మమ్మీ ఈ ఈలూ ఈలూ ఏమిటి?' అని అడిగాడు.

వాళ్లమ్మ ఒక్క క్షణం మౌనం వహించింది. తర్వాత 'చూడా ఈ ఈలూ ఈలూ ఒక రకమైన పురుగు పేరు. ఎలాగైతే పురుగులు కూరగాయలను తినేసి చెడగొడతాయో అలాగే ఈ రోగం కూడా మనిషిని బోలుగా మార్చేస్తుంది' అని చెప్పింది.

ఇది విని చున్నూ 'మమ్మీ నీకు ఈలూ ఈలూ అర్థం తెలుసు కదా. ఇంత ప్రమాదకరమైన రోగం కదా. మరి నువ్వు డాడీకి ఈ విషయంలో ఎందుకు చెప్పవు?' అని అడిగాడు.

'మీ డాడీకి తెలుసురా. ఈలూ ఈలూ అర్థం ఏమిటో' నా భార్య ఈ మాట ఎంతో నమ్మకంగా చెప్పింది.

'లేదు మమ్మీ' చున్నూ చెప్పాడు. 'డాడీకి ఈలూ ఈలూ అంటే ఏమిటో తెలియదు. ఒకవేళ తెలిస్తే డాడీ రూబీ ఆంటీతో ఈలూ ఈలూకి అర్థం ఏమిటని ఎందుకు అడుగుతాడు?' అన్నాడు.

'రూబీ ఆంటీతోనా?' నా భార్యతో పాటు నా చెవులు కూడా నిక్కపొడుచు కున్నాయి.

'అవును మమ్మీ. నిన్న డాడీ నన్ను తీసుకుని స్కూలుకు వెళుతున్నప్పుడు దారిలో రూబీ ఆంటీ కలిసింది. నన్ను ప్రేమతో దగ్గరికి తీసుకున్నప్పుడు డాడీ ఆమెతో ఈలూ ఈలూ అంటే ఏమిటని అడిగాడు. ఏంటీ ఈలూ ఈలూ'

చున్నూ మాట పూర్తి కాకముందే నేను అక్కడి నుంచి మాయమైపోయాను.

కొద్ది రోజుల తర్వాత 'ఆపరేషన్ మజ్ను క్యాచ్' పూర్తయింది. ఇప్పటి వరకు ఆ ప్రచారం గురించి ఎలాంటి ప్రస్తావన వినలేదు.

ఒక రోజు అకస్మాత్తుగా మా సిటీలో మారిపోయిన రంగు చూసి నా పంచేంద్రియాలు మూగబోయాయి.

నేను పరుగెడుతూ, రొప్పుతూ నేరుగా పోలీస్ స్టేషన్ వెళ్లాను. ఇన్‌స్పెక్టర్ తన కుర్చీలో కూర్చొని కళ్లు మూసుకుని ఉన్నాడు. నేను అతని చేయి పట్టుకున్నాను. దాదాపుగా నాపైపు అతన్ని లాగుతూ 'సార్ త్వరగా పదండి. ఈ రోజు అత్యాచారం జరిగిపోయింది' అని అన్నాను.

'ఏమైందో విషయం చెప్పు?' ఇన్‌స్పెక్టర్ తన చేయి విదిలించుకుంటూ 'ఇంత హడావిడి ఎందుకు చేస్తున్నావ్' అని అడిగాడు.

'విషయం అలాంటిది సార్... నేను చెప్పాను. ఈ రోజు సిటీలోని అమ్మాయి, అబ్బాయిలకు ఏమైందో ఏమో తెలియదు. ఎవరిని చూసినా వాళ్లు చేతిలో గులాబీ పట్టుకుని ఒకరి వెనుక ఒకరు పరుగెడుతున్నారు' అన్నాను.

'అది మాత్రమే కాదు, కొంతమంది జులుస్ లాగా జెండాలు బ్యానర్లు పట్టుకుని నినాదాలు ఇస్తూ తిరుగుతున్నారు. వాళ్లు తమ సంస్కృతిని నాశనం చేయనివ్వం' అంటూ నినాదాలు ఇస్తున్నారు.

'సార్, ఎవరో ఎక్కడో ఎవరినో బలవంతంగా వేధించారని నాకు అనిపిస్తోంది. ఏమైనా ఉపద్రవం జరగవచ్చు' అన్నాను.

నా మాటలు విని ఇన్‌స్పెక్టర్ కంగారు పడి లేస్తాడని అనుకున్నాను. కానీస్టేబుళ్లను పిలిచి జీపు రెడీ చేయమని చెబుతాడనుకున్నాను. వెంట నన్ను కూడా తోడు తీసుకెళతాననుకున్నాను.

కానీ నా నమ్మకం వమ్ము అయ్యింది. అతడు తన స్థానంలో ప్రశాంతంగా కూర్చొని చిరునవ్వు నవ్వుతున్నాడు. అతని ముఖంలో ఒక సాధారణ మనిషి ముఖంలో ఏం కనిపిస్తాయో అదే కనిపించాయి. తన ఎదురుగా ఉన్న వాళ్లను పిచ్చివాళ్లుగా భావించి చూస్తున్నట్లు అనిపించింది.

ఇది చూసి నేను వెనుకా ముందు అయ్యాను. నా పరిస్థితి చూసి ఇన్‌స్పెక్టర్ పిచ్చోడా ఈ రోజు ఫిబ్రవరి 14. ఈ రోజు ఎవరిపై కూడా మనం వేధింపు ఆరోపణల కేసు పెట్టలేము.

ఈ రోజు వేధింపులకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందని అనుకో' అన్నాడు. మరి ఆ జులుస్ ఏమిటి... ఆ నినాదాలు మేము మా సంస్కృతిని ఆడుకోవడం సహించ లేం. అంటే ఏమిటి?' నేను గట్టిగా అడిగాను.

'నీలాంటి పిచ్చివాళ్లే వాళ్లు కూడా' ఇన్‌స్పెక్టర్ వేదాంత ధోరణితో చెప్పాడు.

'తమ తల్లిదండ్రులు, ఇల్లు, కుటుంబం మన మర్యాదల గురించి ఆలోచన లేని వాళ్ల దేశం, సంస్కృతి అంటూ చాటింపు వేస్తున్నారు. దీంతో ఇప్పటి ప్రజలు ఏం నేర్చుకుంటారు?' అన్నాడు.

నేను నోరు మూసుకుని పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వచ్చేసాను. ఇంకేం చేస్తాను మరి? ●

రమేశ్ మనోహర



సంబంధం

SE April 2020

'ఒడిలో పిల్లవాడున్న ఆ ఆవిడను చూసావా?'

'అవునవును చూస్తున్నా... ఎవరామె?'

'అయ్యో, నీకు ఈమె తెలియదా?' మొదటి మహిళ అడిగింది.

'అవును. నాకు తెలియదు' రెండో మహిళ తిరస్కారంగా చెప్పింది.

'ఈమె పవన్ సేఠ్ రెండో భార్య. మొదటి భార్య చనిపోయింది. అప్పుడు ఆయన ఈమెను చేసుకున్నాడు'

'ఏమిటీ ఎక్కడ పవన్ సేఠ్ ఎక్కడ ఈమె...' ఆశ్చర్యపోతూ రెండో మహిళ చెప్పింది. 'ఈమె ఒడిలో ఉన్న పిల్లవాడు. ఆ పవన్ సేఠ్ కొడుకు కాదు'

'అయితే ఎవరి కొడుకు?'

'పవన్ సేఠ్ వయసు చూసావా. నోట్లో పళ్లు లేవు. పొట్టలో పేగు లేదు' రెండో మహిళ దెప్పి పొడుస్తూ చెప్పింది.

ఇద్దరిలో వయసులో ఎంత తేడా ఉంది. ఈ అమ్మాయి అతన్ని ఎలా పెళ్లి చేసుకుంది?'

'ఈ అమ్మాయి విధవరాలు అని విన్నాను' మొదటి స్త్రీ చెప్పింది.

'విధవ అయితే ఏమైంది. వయసు చూసి పెళ్లి చేస్తారు'

'ఈమె పవన్ సేఠ్‌ని చూసి పెళ్లి చేసుకోలేదు'

'మరి ఏం చూసి పెళ్లి చేసుకుంది' ఆ స్త్రీ అడిగింది.

'అతనికున్న బోలెడంత ఆస్తి చూసి'

ఆ తర్వాత మాట నిర్మల వినలేకపోయింది. ఏ దుకాణానికి వెళ్లాలని తాను మెట్లు ఎక్కుతుందో సరిగ్గా ఆ మెట్ల నుంచే ఇద్దరు మహిళలు కిందకి దిగుతున్నారు. ఆమెను చూసి ఆ ఇద్దరు మాట అక్కడే ముగించారు. వాళ్లిద్దరి మాటలు విన్న తర్వాత నిర్మల దుకాణం లోపలికి వెళ్లకుండానే వెను తిరిగి వచ్చి కారులో కూర్చుంది.

డ్రైవర్ ఆశ్చర్యపోయి 'ఏంటీ మేడమ్, మీరు దుకాణం లోపలికి ఎందుకు వెళ్లలేదు?' అని అడిగాడు.

'తొందరగా పద బంగ్లాలోకి' నిర్మల అతని మాట వినకుండానే ఆర్డరు జారీ చేసింది.

తర్వాత డ్రైవర్ ఇంకేమీ అడగలేకపోయాడు. అతను మౌనం వహించి కారు స్టార్ట్ చేసాడు.

నిర్మల ఒడిలో ఒక సంవత్సరం పిల్లవాడు నిద్రలో మునిగి ఉన్నాడు. కానీ కారులో కూర్చున్న తర్వాత కూడా ఆమె మనసు వారిద్దరు మహిళలు అన్న మాటలపై దృష్టి పెట్టింది. ఆ స్త్రీలు చెప్పిన దంతా నిజమే. నిర్మల ఉదాసీనంగా మారిపోయింది.

నిర్మల పవన్ సేఠ్‌ని రెండో పెళ్లి చేసుకుంది. మొదటి భార్య నేటికి మూడేళ్ల క్రితం చనిపోయింది. తన ఒడిలో ఉన్న పిల్లవాడు రామ్‌లాల్‌కి పుట్టినవాడు. రామ్‌లాల్ వయసులో అందంగా ఉంటాడు.

నిర్మల పెళ్లి చేసుకుని పవన్ సేఠ్ ఇంటిలోకి అడుగుపెట్టగానే మొదటిసారి ఆమె చూపు రామ్‌లాల్‌పై పడింది. అప్పటి నుంచి ఆమె అతనిపై ఆకర్షితురాలై పోయింది. కానీ తాను పవన్ సేఠ్‌ని పెళ్లి చేసుకుంది. అందుకే ఆమె కాళ్లకు బంధం పడింది.

నిర్మల వితంతువు అన్నది నిజమే. ఇప్పుడు ఆమెకు 34 ఏళ్ల నడుస్తున్నాయి. తాను 20 ఏళ్ల ఉన్నప్పుడు రాజేశ్‌తో పెళ్లి చేసారు. అతనికి ఏ పని లేదు. ఉద్యోగం అన్వేషణలో ఉన్నాడు. ఇక్కడ అక్కడ ట్యూషన్లు చెప్పుకుంటూ తన జీవితాన్ని నడుపుకుంటూ వస్తున్నాడు.

నిర్మల అత్త గయ్యాళి. ప్రతిసారి ఆమె తన పెత్తనం చూపించే ప్రయత్నం చేస్తుండేది. చిన్న చిన్న పొరపాట్లకు అనవసరంగా మీద పడి అరిచేది. అది ఆమె స్వభావంగా మారిపోయింది. కానీ ఆ రోజు కాలుడు ఆమెపై పగ పట్టాడు. ఆమె జీవితాన్ని ఛిద్రం చేసాడు. ఒక కారు రాజేశ్‌ని గుద్దేసి వెళ్లిపోయింది. అప్పటికి ఆమె పెళ్లై 7 నెలలు కూడా గడపలేదు. ఆమె వితంతువు అయిపోయింది. సంప్రదాయం ప్రకారం అన్ని క్రతువులు ముగిసాక నిర్మల అత్త ఆమెను ఇంటికి పట్టిన దెయ్యంగా ప్రచారం చేసి ఇంటి నుంచి వెళ్లగొట్టింది. ఇంట్లోకి రాగానే నా కొడుకుని మింగేసింది అని ఆరోపించింది.

అత్తగారి ఇంటి నుంచి విధవగా బయలుదేరిన నిర్మల తప్పని పరిస్థితిలో తన అమ్మ వాళ్లింటికి చేరుకుంది. తల్లిదండ్రులకు, అన్నయ్యకు ఆమె

భారంగా మారిపోయింది. తర్వాత ఆమె ఒక ప్రైవేటు స్కూలులో టీచర్‌గా జాయిన్ అయ్యింది. అలా ఆమె వైధవ్య జీవితం గడుపుతూ పోయింది. 14 సంవత్సరాలు గడిచిపోయాయి.

సామాజిక కట్టుబాట్లు అనుసరించి ఆమె రెండో పెళ్లి చేసుకోలేదు. ఆమె జీవితాంతం విధవగానే బతకాలి. ఇలాంటి పరిస్థితుల్లో ఆమె ఎన్నోసార్లు ఆలోచించింది. ఇప్పుడంటే అమ్మా, నాన్నలు ఉన్నారు. తర్వాత వాళ్లు చనిపోతే తాను అన్నయ్య దగ్గర ఎలా ఉంటుంది. ఈ బాధ ఆమెను నిరంతరం వేధించేది.

నిర్మల తాను అమ్మా నాన్నల నుంచి వేరుగా ఉందామని ఎన్నోసార్లు అనుకుంది. కానీ ఒక విధవ ఒంటరిగా జీవించడం చాలా కష్టమవుతుంది. మానవ మృగాలున్న సమాజంలో తోడేళ్లు ఆమెను తినడానికి సిద్ధంగా ఉంటాయి.

కొంతమంది మగవాళ్ల చూపులు ఇప్పటికీ ఆమెపై పడుతూనే ఉంటాయి. తల్లి, తండ్రి కూడా ఆమెను చూసి బాధపడేవారు. విషయం కేవలం తమ గురించి వాళ్లు ఆలోచిస్తున్నారన్నది కాదు.

ఆమె తల్లిదండ్రులు నిర్మల జీవితం ఎలా గడుస్తుందని ఆలోచన చేసేవారు. నిర్మలకు రెండో పెళ్లి చేస్తే ఎలా ఉంటుంది అని అనుకునేవారు. కానీ సమాజపు సంకెళ్లు వారిని బంధించి వేసాయి.

ఈ పెనుగులాటలో సమాజంలోని కొందరు కాంట్రాక్టర్లు పవన్ సేథ్ విషయం నిర్మల తండ్రి ముందు ప్రస్తావించారు.

నిర్మల తండ్రికి పవన్ సేథ్ బాగా డబ్బున్న వాడని తెలుసు. అతని పెద్దన్న మనోహర్ సేథ్‌కి మంచి పేరు ఉంది. కానీ ఇద్దరు అన్నదమ్ముల మధ్య 30 సంవత్సరాల క్రితం ఆస్తి తగాదాల విషయంలో రాకపోకలు ఆగిపోయాయి. ఇప్పటి వరకు ఇద్దరి మధ్య మాటలు లేవు.

నిర్మల తండ్రికి పవన్ సేథ్‌కి 64 సంవత్సరాలకు పైనే ఉంటాయని తెలుసు. మరి అసంబద్ధపు పెళ్లి ఎలా జరుగుతుంది?

సమాజంలోని కాంట్రాక్టర్లు నిర్మల తండ్రికి ఒకే విషయం అర్థం చేయించే ప్రయత్నం చేసారు. ఇది నిర్మల జీవితానికి సంబంధించిన ప్రశ్న. పవన్ సేథ్‌తో ఆమె సంతోషంగా ఉంటుంది అని చెప్పారు.

అప్పుడు నిర్మల తండ్రి ఒక ప్రశ్న లేవదీసాడు. 'పవన్ సేథ్ నది ఒడ్డున నిలబడి ఉన్నాడు. అతను ఎప్పుడైనా అలల తాకిడికి కొట్టుకుపోవచ్చు. అలాంటప్పుడు నిర్మల మళ్లీ విధవగానే మిగిలిపోతుంది' అని అన్నాడు. అది విని కాంట్రాక్టర్లు నిర్మల తండ్రికి 'చూడు ఆమె తప్పకుండా విధవ అవుతుంది. కానీ సేథ్ ఆస్తిపాస్తులకి ఆమె యజమానురాలు అవుతుంది' అని నచ్చజెప్పారు.

అప్పుడు నిర్మల తండ్రి తన కూతురుతో 'నిర్మలా నీ కోసం సంబంధం వచ్చింది' అని చెప్పాడు.

ఆమెకు అర్థమై కూడా ఏమీ తెలియనట్లు 'సంబంధం నా కోసమా' అని అడిగింది.

'అవును నిర్మలా, నీ కోసమే'

'కానీ నాన్నా, నేను ఒక విధవను. విధవకు రెండో పెళ్లి జరగదు' తన తండ్రికి నచ్చజెబుతూ అంది నిర్మల.

'అవును. జరగదు. నాకు తెలుసు. కానీ నువ్వు ఇలా జీవితాంతం ఎలా గడుపుతావోనని ఆలోచిస్తే నాకు భయమేస్తోంది'

'మిగతా భర్త పోయిన వాళ్లు ఎలా జీవిస్తున్నారో నేనూ అలాగే జీవిస్తాను నాన్నా' అని నిర్మల చెప్పగానే ఆమె తండ్రి ఆలోచనలో పడిపోయాడు.

అప్పుడు నిర్మల తానే 'కానీ నాన్నా, నేను మీ మనసుని బాగా అర్థం చేసుకోగలను. మీరు వయసు పైబడిన పవన్ సేథ్‌తో నాకు పెళ్లి చేయాలనుకుంటున్నారు' అని చెప్పింది.

'అవునమ్మా, అక్కడ నీ జీవితం హాయిగా కొనసాగుతుంది. విధవ జీవితం నుంచి విముక్తి లభిస్తుంది' అని తన మనసులోని మాటను చెప్పేసాడు నిర్మల తండ్రి. అప్పుడు ఆమె కూడా సరేనంటూ 'నాన్నా మీరు ఏ రకమైన టెన్షన్ పెట్టుకోవద్దు. నేను పెళ్లి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను' అని చెప్పింది.

ఇది విని ఆమె తండ్రి ముఖం వెలిగిపోయింది. తర్వాత పవన్ సేథ్‌తో నిర్మల రెండో పెళ్లి జరిగిపోయింది.

నిర్మల పవన్ సేథ్ బంగ్లాలోకి వచ్చేసింది. దుకాణం చూసుకోవడానికి, ఇల్లు చూసుకోవడానికి వేర్వేరు నౌకరు ఉన్నారు. ఇంటి నౌకరు రామ్‌లాల్‌ల 20 సంవత్సరాల యువకుడు. మిగిలిన వాళ్లంతా నడి వయసు స్త్రీలు.

పవన్ సేథ్‌తో నిర్మల బెడ్‌పైకి వెళ్లినప్పుడు అతను తొందరగా చల్లారిపోయే వాడు. రాజేష్‌తో గడిపిన రాత్రుల్లాగా ఉండకపోయేది. పవన్ సేథ్‌తో అంత మజా దొరకకపోయేది.

పవన్ సేథ్ ఎన్నోసార్లు ఆమెతో 'నిర్మలా నువ్వు నా రెండవ భార్యవి. వయసురీత్యా చూస్తే నువ్వు కూతురుతో సమానం. నా మొదటి భార్యకి గనక పిల్లలు పుట్టి ఉంటే వాళ్లు నీ అంత ఉండేవాళ్లు. నేను నీ నుంచి సంతానం కోరుకుంటున్నాను. నువ్వు నాకు ఒక బిడ్డనివ్వు' అని అనేవాడు.

'బిడ్డను కనడం నా ఒక్క దాని చేతిలో లేదు' నిర్మల తన మాట చెబుతూనే 'అయినా నేను

ఇప్పుడు పొందండి మొత్తం బాడీ ఫేషియల్ మెరుపు

ఒక్క సింగిల్ ఫేషియా బార్‌తో

ఫేషియా బాడీ ఫేషియల్ బార్‌తో ఇప్పుడు ఒక అద్భుతమైన స్నానపు అనుభూతిని పొందండి. ఇందులో కుంకుమపువ్వు, చందనం, అలోవెరా, కర్పూరం లాంటి ప్రకృతి కానుకల అపూర్వమైన మిశ్రమం ఉంది. ఫేషియా బాడీ ఫేషియల్ బార్ ఇతర సబ్బులతో పోలిస్తే మీ చర్మానికి రక్షణ, నిగారింపు, సున్నితత్వం, యవ్వనాన్ని ప్రసాదిస్తుంది. అంతేగాక ఇందులోని ఆకట్టుకునే పరిమళం రోజంతా మిమ్మల్ని తాజాగా, చురుగ్గా ఉంచుతుంది. ఇక ఇప్పుడు భారతదేశపు అత్యంత విలాసవంతమైన స్నానపు అనుభూతిని పొందేందుకు సిద్ధమవ్వండి.

Saffron Sandal Aleo Vera Camphor

AYURVEDIC facia

BODY FACIAL BAR

ఇప్పుడు ప్రతి రోజూ బాడీ ఫేషియల్

12 years of trust

Available at all leading Cosmetics, General, Medical & Ayurvedic Stores.
Helpline : 095166 16688 • Buy online : www.ratanayurvedic.com

చూస్తాను' అని అంది ఒక్కసారి.

'ఏం చూస్తున్నావు?' ఆమెను చూస్తూ అడిగాడు పవన్ సేథ్.

'మన పెళ్లి జరిగి 6 నెలలు గడిచాయి. కానీ ఎంత ఉత్సాహం వస్తుందో అది క్షణకాలంలోనే మాయమవుతున్నది'

'ఇప్పుడు నేను వయసు పైబడి ఉన్నాను. అయినా కూడా నాకు సంతానం కావాలి' పవన్ సేథ్ కళ్లలోని సైగలను ఆమె అర్థం చేసుకుంది. అప్పటి నుంచి నౌకరు రామ్‌లాల్‌తో మాట్లాడటం మొదలుపెట్టింది.

నిర్మల అతన్ని ఏదో ఒక వంకతో తన గదిలోకి పిలిపించుకునేది. కోరికతో అతన్ని గుచ్చి గుచ్చి చూసేది. ఒకసారి తన కొంగు వదిలేసేది.

ఇంకోసారి తన బ్లౌజు హుక్స్ తీసి పెట్టేది. మరోసారి తన పెట్టీకోట్, మరోసారి తన పెట్టీకోట్ తొడల వరకు పైకి లాగి ఉంచేది. ఎంత రాయిలాంటి మగవాడైనా చివరికి ఒక రోజు కరిగి పోతాడు.

ఒక రోజు రామ్‌లాల్ మేడమ్, మీరు నన్ను చూసి మళ్లీ మళ్లీ కొంగు జార విడుచుకోవడం నాకు మంచిగనిపించడం లేదు. మీరు ఎందుకలా చేస్తున్నారు?' అని అడిగాడు.

'అరే పప్పు ముద్దా, ఆమాత్రం అర్థం చేసుకోలేవా' నిర్మల చిరునవ్వు నవ్వుతూ చెప్పింది. అతని చెంపపై ముద్దు పెట్టింది.

'నేను అంతా అర్థం చేసుకుంటాను. కానీ అయ్యగారు...'

'అయ్యగారు ఏమీ అనరు' మధ్యలోనే అతని మాట కట్ చేసి నిర్మల చెప్పింది.

'యజమానితో ఎందుకు భయపడతావు?' అని అడిగింది.

ఇది విని రామ్‌లాల్ ముందు ఆశ్చర్యపోయాడు. ఆ తర్వాత నెమ్మదిగా చిరునవ్వు నవ్వాడు. అతను ఇక ఆలస్యం చేయలేదు. వెంటనే నిర్మలను హత్తుకున్నాడు. తన పెదవులతో ఆమె పెదవులను కలిపేసాడు.

నిర్మల ఏమీ అడ్డు చెప్పలేదు. తర్వాత ఏమవుతుంది. అవకాశం దొరికినప్పుడల్లా నిర్మల, రామ్‌లాల్ పడక సుఖం అనుభవించేవారు. దీంతో నిర్మలలో చెలరేగే కామోద్రేకం చల్లారి పోయేది. ఒక రోజు ఆమె కడుపు పండింది.

పవన్ సేథ్ ఎంతో సంతోషించాడు. మొదటి సంతానమే మగబిడ్డ. పవన్ సేథ్ సంతోషానికి హద్దుల్లేకుండాపోయింది.

నిర్మలను, బాబును చూసుకోవడానికి ఒక ఆయాను పెట్టుకున్నారు. ఎప్పుడు పని మీద మార్కెట్‌కెళ్లినా, ఇంకెక్కడికైనా వెళ్లినా నిర్మల తన బాబును ఆయా దగ్గర వదిలేసేది. కానీ ఈ రోజు ఆమెలో మాతృత్వం మేల్కొన్నది. అందుకే ఆమె వెంట తీసుకెళ్లింది.

'మేడమ్, బంగ్లా వచ్చింది' డ్రైవర్ అనగానే నిర్మల ఒక్కసారిగా తన పాత జ్ఞాపకాల నుంచి బయటపడింది. ఆమె కారు దిగుతున్నప్పుడు డ్రైవర్ 'మేడమ్, షాపింగ్‌కని వెళ్లి ఆ షాప్‌కి వెళ్లకుండా ఎందుకు తిరిగి వచ్చారు?' అని అడిగాడు.

'నా మూడ్ మారిపోయింది' నిర్మల జవాబు ఇచ్చింది.

'మూడ్ మారలేదు మేడమ్ నాకంతా అర్థమైంది' అని చెప్పి డ్రైవర్ నవ్వాడు.

'నీకు ఏం అర్థమైంది మాన్‌మల్?' కోపంతో అంది నిర్మల.

'ఈ పిల్లవాడి విషయంలో ఆ మహిళలు...'

'చూడు మాన్‌మల్ నువ్వు నీ హద్దుల్లో ఉండు' మధ్యలోనే మాట కట్ చేసి చెప్పింది నిర్మల.

'అలాగే మేడమ్, నేను మీ డ్రైవర్ అన్న సంగతి మరచిపోయాను' క్షమించమని అడుగుతూ చెప్పాడు మాన్‌మల్.

'కానీ అసలు విషయం నోటి దాకా వస్తోంది' అన్నాడు.

'నోటి దాకా వచ్చే ఆ అసలు విషయం ఏంటి?' నిర్మల అడిగింది.

'అదే మేడమ్ వాళ్లిద్దరు ఆడవాళ్లు పిల్ల వాడిని చూసి ఈ అబ్బాయిది సేథ్ రక్తం కాదు, అది నౌకరు రామ్‌లాల్‌ది అని అన్నారు కదా' మాన్‌మల్ ఉన్నది ఉన్నట్లుగా చెప్పాడు.

దాంతో నిర్మల కోపంతో ఊగి పోయింది. చూడు మాన్‌మల్ నువ్వు మా నౌకరువి. నీ హద్దుల్లో నువ్వు ఉండు. ఇతరులలాగా మా సంబంధం విషయంలో మాట్లాడే అవసరం లేదు' అని చెప్పి నిర్మల కారు నుంచి దిగేసింది.

నిర్మల హాలులోకి రాగానే ఆయా వచ్చి పిల్లవాడిని ఆమె దగ్గరి నుంచి తీసుకుంది. మాన్‌మల్ మళ్లీ ముసి ముసిగా నవ్వాడు. ●

సీమా ఠాకుర్

గ్రామీణ బాలికల్లో పెళ్లికి ముందు సెక్స్

'నీకు ఈ విషయం తెలుసా లేదా డాలీ, సురేష్‌ల మధ్య కొంతకాలం నుంచి ఎఫైర్ నడుస్తోంది'

'నిజమా?'

'అవును. నిజం. వారి మధ్య ఇంకా చాలా జరిగింది. అర్థమవుతుందా నీకు? ఇద్దరి మధ్య అంతా జరిగిపోయింది'

'అయ్యయ్యో, ఈ రోజుల్లో సిగ్గు అనేదే లేకుండా పోయింది. ఇవన్నీ పెళ్లికాక ముందేనా? పూర్తిగా చెడిపోయింది ఆ పిల్ల'

'నిజమే, కానీ మనమేం చేస్తాం. నేనైతే ఏదైనా పెళ్లయ్యాకే చేస్తాను. అయినా డాలీలా నాలో అలాంటి కోరికలు రగలటం లేదు'

సెక్సు గురించి మా ఇరుగు పొరుగున ఎప్పుడూ ఇలాంటివే చర్చలు జరుగుతుంటాయి. పెళ్లికి ముందే సెక్సులో పాల్గొనే అమ్మాయిలు ఇక్కడ వ్యభిచారులతో సమానం. కాకపోతే పెళ్ళయిన 2 నెలలకే కడుపొస్తే అందులో సిగ్గుపడేది ఏమీ లేదు, ఎందుకంటే పెళ్లి అనేది ఒక రకంగా సెక్సు చేయటానికి పర్మిషన్ లాంటిది ఎంత చేసినా, ఎలా చేసినా చెయొచ్చు, కానీ పెళ్లికి ముందు వద్దు బాబోయ్'

బీహార్ గ్రామాల్లో పాట్నాలోని ఎయిమ్స్ చేసిన సర్వేలో తేలిందేమిటంటే కనీసం 30 శాతం మంది అబ్బాయిలు, 15 శాతం మంది అమ్మాయిల్లో పెళ్లికి ముందు సెక్సుల్లో పాల్గొన్నట్లు అంగీకరించారు. సర్వేలో ఇంకా ఏం చెప్పారంటే చాలామంది అమ్మాయి, అబ్బాయిలు, ఊరి బయటికి వెళ్లి సెక్సును ఆనందిస్తుంటారు.

ఆ సర్వే చేసిన వారిలో అలోక్ రంజన్, ప్రజ్ఞా కుమార్, శమ్‌షాద్ అహ్మద్, సంజయ్ పాండే, రోజర్‌లు పాల్గొన్నారు.

చాలామంది పెద్ద వయసు మహిళలు చిన్న వయసు కుర్రాళ్లతో సెక్సులో పాల్గొంటున్నట్లు కూడా సర్వేలో చెప్పుకొచ్చారు.

పెళ్లికి ముందు సెక్సు విషయంపై సమాజపు ఆలోచనలు, దీని నుంచి పుట్టుకొచ్చిన భయం కారణంగా ఏర్పడిన సమస్యలే అమ్మాయిలకు కష్టాలను తీసుకొస్తుంటాయి.

చత్తీస్‌గఢ్‌లోని పుల్నా గ్రామంలో 16 ఏళ్ల ఒక అమ్మాయికి కడుపులో తీవ్రమైన నొప్పి కలిగినప్పుడు డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే ఆమె తల్లి కాబోతోందని చెప్పారు.

ఇది తెలుసుకుని ఆమె తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. తీవ్రంగా కొట్టి ఆమెను ఏడిపించారు. అంతేగాక చదువు మాన్పించి ఇంట్లో కూర్చోబెట్టారు.

నిజానికి గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ 18 ఏళ్ల వయసు రాగానే అమ్మాయిని అత్తారింటికి పంపిచేస్తుంటారు. అబ్బాయిలకు పెళ్లి వయసు కనీసం 21 ఏళ్లుగా భావిస్తారు. కానీ మొబైల్‌ఫోన్, టెలివిజన్‌లో ఇంత హాట్ గర్ల్స్‌ని అబ్బాయిలు చూస్తే మనసు సెక్సు కోసం ఉరకలేస్తుంది.

చెన్నైకి చెందిన 'హిందూ' పత్రిక 2010 నాటి రిపోర్టులో కొన్ని విషయాలు

తెలిపింది. ఆరోగ్యశాఖ నివేదిక ప్రకారం ప్రతి ఆరుగురిలో ఒక అబ్బాయి, అమ్మాయి పెళ్లికి ముందు సెక్సు చేసినట్లు తెలిపింది. వీరిలో ఎక్కువ మందికి సెక్సు సమయంలో వయసు 18 ఏళ్లకు తక్కువ.

దేశంలో 25 కోట్లమంది అమ్మాయి, అబ్బాయిల్లో సెక్సు కోరికల్ని కాదనటం కష్టమే, కానీ మతతత్వ ప్రభుత్వాలు సెక్సు గురించి ఏదైనా స్కూళ్లలో చెప్పటానికి అనుమతి ఇవ్వవు. ఎందుకంటే పండితులు, పూజారులు కోప్పడతారని. వారు సెక్సు చేస్తారు. కానీ ప్రచారం చేసుకోరు.

'అబ్బాయిలంటే అలాగే ఉంటారు' అంటూ 'ఇలా చేయటానికి సిగ్గుగా లేదు' 'దారి తప్పి వచ్చింది', 'నీలాంటి పిల్లని పుట్టకముందే చంపేయాల్సింది' లాంటి మాటలు అమ్మాయిలే వినాల్సి వస్తుంది. సెక్సు చేసి వచ్చినట్లు తెలిస్తే అమ్మాయి తల పగలకొట్టేస్తారు. అందుకే పెళ్లికి ముందు అమ్మాయిలు సెక్సు చేయాలనుకుంటే కొన్ని విషయాలను బాగా అర్థం చేసుకోవాలి.

అబ్బాయిల ఆలోచన ఎలా ఉంటుంది?

అబ్బాయిలతో సెక్సు చేయబోయేటప్పుడు ముఖ్యంగా పెళ్లికి ముందు సెక్సు చేస్తున్న అమ్మాయిల ఆలోచనా ధోరణి ఏమిటో తెలుసుకుందాం. మాట వరుసకి అబ్బాయిలు 'డార్లింగ్ అందరూ చేస్తుంటారు. మనం కూడా చేద్దాం. పెళ్ళయ్యాక కూడా చేసేదే కదా' అంటారు. కానీ ఇదే యువకుడు తన చెల్లి పెళ్లికి ముందు సెక్సు చేసిందని తెలిస్తే గొంతు పిసికేయటానికి కూడా వెనుకాడడు.

అలాగే సెక్సు చేసేటప్పుడు అబ్బాయికి ఒక ఆలోచన ఉంటుంది. తాను సెక్సు చేయబోతున్న అమ్మాయి కన్య అయి ఉంటుందని భావిస్తాడు. కన్య అంటే యోనిలోని హైమన్ పొర చిరగని అమ్మాయి. భారతీయ సంస్కృతి ప్రకారం ఆమెను ముందెవ్వరూ ముట్టకపోతే పవిత్రురాలు అంటారు.

సెక్సు చేయబోయే అబ్బాయికి బెడ్‌పై రక్తం కనపడకపోవటంతో అమ్మాయి కన్య అయినప్పటికీ అతనికి కాదనిపిస్తే అతడు అవమానాలకు గురి చేస్తాడు. ఆ తర్వాత కుటుంబంలో అమ్మాయి పరిస్థితి భయానకమవుతుంది.

ప్రదేశంపై దృష్టి పెట్టండి

పెళ్లికి ముందు సెక్సుని ఇంట్లోనైతే చేయలేరు. దగ్గర్లోని హోటల్లోకి వెళ్లి చేసేంత డబ్బు ఉండదు. ఇక మిగిలింది పొలాలు, స్కూళ్లు, పశువుల దొడ్లు, అర్ధరాత్రి ఇంటి వెనుకా. కానీ వీటి పరిణామాలు చాలా తీవ్రంగా ఉండొచ్చు.

తమిళనాడులోని ఒక ప్రభుత్వ పాఠశాలలో బడి గంటలైపోయాక అక్కడి టీచర్ అంగన్‌వాడీ మహిళతో సెక్సు చేస్తూ పట్టుబడినందుకు జనం వాళ్లిద్దరినీ విపరీతంగా కొట్టి గ్రామంలో పరువు తీసేసారు.

గ్రామీణ ప్రాంతాల్లో అమ్మాయి విద్యావంతురాలైనా నగరాల్లోని అమ్మాయిలంత ఫ్రీగా ఉండరు. సెక్సు విషయంలో మాత్రం రిజర్వుడుగా ఉంటారు. ఒకవేళ సెక్సు చేస్తూ పట్టుబడితే ఎదురయ్యే పరిణామాలను బహుశా ఆమె కూడా ఊహించలేకపోవచ్చు. అందుకే సెక్సు చేస్తే పట్టుబడటానికి వీల్లేని ప్రదేశాన్ని జాగ్రత్తగా ఎంచుకోండి.

కష్టాల్లో చిక్కుకోకండి

ఏ అబ్బాయితో అమ్మాయి సెక్సు చేస్తుందో అతడు ఆమె బాయ్‌ఫ్రెండ్ లేదా బంధువు, పొరుగింటి వ్యక్తి, సోదరి

మరిది లేదా సోదరుడి స్నేహితుడు కావచ్చు. అమ్మాయి సెక్సు ప్రేమతో లేదా మజా కోసం కూడా సెక్సు చేయవచ్చు. కానీ మన సమాజంలో మజా కోసం సెక్సు చేయటమనేది కేవలం అబ్బాయిలకే అనుమతి ఉంది. అమ్మాయిలకు ఇది ఇబ్బందులు కొని తెస్తుంది.

సెక్సు చేసేటప్పుడు అబ్బాయి ఏదైనా కొత్తగా ట్రై చేద్దామని, బ్లూ ఫిల్మ్‌లోలా చేసేందుకు అడిగినట్లయితే అమ్మాయి అలాంటివి చేసేందుకు ముందు ఆలోచించాలి.

పాపులేషన్ కౌన్సిల్‌కి చెందిన 2,500 మందిపై చేసిన సర్వేలో తేలిందేమిటంటే పెళ్లికి ముందు తెలిసో తెలియకో సెక్సు చేస్తున్నప్పుడు 7 శాతం మంది మాత్రమే కండోమ్ వాడుతున్నారు.

ఒకవేళ అబ్బాయి అడిగాడని అమ్మాయి కండోమ్ లేకుండా సెక్సు చేస్తే ఆమె తల్లి అవ్వచ్చు లేదా ఇన్‌ఫెక్షన్, ఎయిడ్స్ లాంటి ప్రమాదకర రోగాలు అంటుకోవచ్చు. కొత్త భంగిమలు ట్రై చేసే ప్రయత్నంలో అంగాలకు గాయాలు అయ్యే అవకాశముంది.

ఎవరికీ చెప్పొద్దు

సెక్సు చేస్తే సంతోషం కలుగుతుంది. అమ్మాయిలు తరచుగా పరస్పరం సెక్సుపై జోరుగా చర్చించుకుంటూ ఉంటారు. పెళ్ళయిన తర్వాత అమ్మాయిలు గ్రూపుగా కూర్చొని ఒకరి నొకరు టీజ్ చేస్తూ 'రాత్రి ఏం జరిగిందో చెప్పవే', 'ఎన్నిసార్లు చేసారు', 'నువ్వు అలా కూడా చేసావా', 'నేనైతే చేయను' మొదలైన మాటలు అంటుంటారు.

కానీ పెళ్లికి ముందు సెక్సు చేస్తే బహుశా ఏ అమ్మాయి కూడా దీన్ని ఇంట్లో వాళ్లకు లేదా ఇతరులకు తెలియాలని అనుకోదు. కాకపోతే మనసులో విషయం దాగదు. దగ్గర స్నేహితులు లేదా పొరుగింటి వదినకు సెక్సు చేసిన విషయం చెప్పేస్తుంది.

సెక్సు చేసిన వ్యక్తిలో ఈ విషయం దాగనట్లే విన్న వ్యక్తి కూడా ఆ సంగతిని దాచుకోలేదు. ఆమె నేడు లేదంటే రేపు ఎవరో ఒకరికి తప్పక చెప్పేస్తుంది.

ఒకవేళ మీరు సెక్సు చేసిన విషయం అందరికీ తెలియకూడదను కుంటే దీన్ని మీతోపాటు మీ ప్రియుడి వరకే దాచిపెట్టండి.

అబ్బాయిలు గుర్తుంచుకోవాలి

అబ్బాయిలు సెక్సు గురించి చేసే ఆలోచనలు ఎంతో భిన్నంగా ఉంటాయి. సెక్సు చేసేందుకు వాళ్లు అబద్దాలు కూడా ఆడతారు. తన ప్రేయసిపై ఒత్తిడి కూడా తెస్తారు.

కొన్నిసార్లు విషయం పూర్తిగా వ్యతిరేకమవుతుంది. అమ్మాయి అబ్బాయిని సెక్సు కోసం ప్రేరేపిస్తుంది. కానీ వీటన్నింటిలో అబ్బాయి ఆలోచనలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటాయి.

సోహన్ తన పొరుగింట్లో ఉన్న పింకీని ఎన్నోసార్లు అడిగాడు. అతడు ఆమెను 'ఒకసారి చేసేద్దాం. ఒక్కసారికి ఏమీ కాదు, ఎవ్వరికీ దీని గురించి ఏమీ తెలియదులే' అంటూ పింకీని ఒప్పించాడు. ఇద్దరు చాటుగా సెక్సు చేసుకున్నారు.

సెక్సు చేసిన తర్వాత సోహన్ పింకీని మళ్లీ సెక్సు చేయటానికి అడిగాడు. వాళ్లిద్దరూ మొబైల్‌లో పరస్పరం మాట్లాడుకుంటూ ఉండేవారు.

ఒక రోజు సోహన్ పింకీతో 'నువ్వు గతంలో ఎవరితోనైనా సెక్సు చేసావా' అని అడిగాడు.

పింకీ లేదని జవాబు చెప్పగా సోహన్ 'ఏ అమ్మాయైనా తొలిసారి సెక్సు చేసేటప్పుడు ఇంత ఆనందం పొందలేదని' అన్నాడు.

ఇది విని పింకీ ఇంకెప్పుడూ సోహన్ కోరినా సెక్సుకు ఒప్పుకోలేదు. దీంతో సోహన్ తన మిత్రులందరితో ఈ విషయం చెబుతూ పింకీ చాలా కన్నింగ్ లేడీ అని చెప్పేవాడు.

సోహన్ చేసినట్లు ఏ అబ్బాయైనా చేయొచ్చు. కానీ అబ్బాయిలు అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే అమ్మాయిలు కూడా సంతోషంగా సెక్సు చేయగలరు. దీనిపై ఓపెన్‌గానూ ఉండగలరు. అమ్మాయి భయంగా, కంగారుపడుతూ చేస్తున్నట్లు నటించాల్సిన అవసరం లేదు. ఆమె కూడా సంతోషంగా సెక్సు చేసే హక్కు ఉంటుంది. ఈ విషయంలో ఆమెను అవమానించటం సరికాదు. ●

ఈ రోజు కూడా నేను 'పింక్ గర్ల్'నే

– తాప్సీ పన్నూ

తాప్సీ పన్నూ పేరు నేడు హిందీ చిత్రసీమలో సక్సెస్‌ఫుల్ హీరోయిన్ల లిస్టులో చేరిపోయింది. అవుట్‌సైడర్ అయినప్పటికీ తాప్సీపన్నూ ఓపిగ్గా, ఒక్కొక్క మెట్టు సక్సెస్ నిచ్చెన ఎక్కుతూ వచ్చింది. ఈ ప్రయాణంలో ఎన్నో ఎగుడుదిగుళ్లు వచ్చాయి. కానీ వాటిని ఆమె ఛాలెంజ్‌గా తీసుకుంది.

దర్శకుడు సుజిత్ సర్కార్ చిత్రం పింక్' తాప్సీ పన్నూ జీవితానికి ఒక టర్నింగ్ పాయింట్. ఇందులో జనం ఆమె ప్రతిభను గుర్తించారు. ప్రేక్షకుల ప్రేమే తనకు గొప్ప అవార్డు అని, ఆ బలంతోనే ఈ స్థాయికి వచ్చానంది.

ఇటీవల తాప్సీ పన్నూ హిందీ చిత్రం 'థప్పడ్' రిలీజైంది. దీనిపై ఆమె చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా తాప్సీతో జరిపిన సంభాషణ ముఖ్యాంశాలు.

నిజ జీవితంలో ఎప్పుడైనా 'థప్పడ్' (చెంపదెబ్బ) కొట్టారా?

నేను ఎవ్వరినీ చెంప దెబ్బ కొట్టలేదు. ఇలాంటి అవసరమే రాలేదు. ఒకరిని కొట్టడం నాకు అస్సలు నచ్చదు. మా అమ్మానాన్నలు కూడా ఎన్నడూ నన్ను కొట్టలేదు. నేను మాటలతోనే అన్ని పనులు చక్కదిద్దుకుంటాను.

'థప్పడ్' చిత్రంలో నటించటానికి ప్రత్యేక కారణం ఏమిటి?

'ముల్క్' చిత్రం షూటింగ్ సమయంలో ఇదే తరహా చిత్రం ఒకటి చేయాలన్నాను. దీంతో కథ సిద్ధమైంది. ఆ తర్వాత కొంచెం డెవలప్ చేసారు. ఇందులో గృహహింస మాత్రమేగాక పురుషులు మహిళల గురించి ఆలోచించే అనేక విషయాలను చూపించే ప్రయత్నం చేసారు.

ఒక అమ్మాయిగా మీరు కుటుంబంలో ఇలాంటి మాటలు వినాల్సి వచ్చిందా?

అవును. వినాల్సి వచ్చింది. మా అమ్మ 'నోరు మూస్తే అంతా ప్రశాంతం' అంటూ ఉండేవారు. నాకు ఆ మాట ఏమాత్రం నచ్చేది కాదు. అందుకే ఈ చిత్రం చేసాను. నన్ను కుటుంబంలో అందరూ వాగుడుకాయ అనేవారు.

సినిమాలు మీ జీవితాన్ని ఎలా మార్చాయి?

మొదట్లో నాకు త్వరగా కోపం వచ్చేది. కానీ ఇప్పుడు సహించటం నేర్చుకున్నాను. ముఖ్యంగా నాకు ఇండస్ట్రీలో పరిచయాలు లేవు. ఇలాంటప్పుడు ఇక్కడ పని చేయాలంటే మారాల్సిందే. మహిళలు ఎప్పుడైనా పురుషుల కంటే ఎక్కువ సహిస్తారు. ఈ సహనశీలత మెచ్యూరిటీతోపాటు పెరుగుతుంది.

పెళ్లిలో రాజీపడటం, కలిసి నడచుకోవటం గురించి చెబుతుంటారు. మీరు పెళ్లయితే ఎందులో రాజీ పడతారు?

నేను ఆత్మగౌరవ విషయంలో రాజీపడను. ప్రేమ వస్తూ పోతుంటుంది. కానీ గౌరవం ఒకసారి పోతే తిరిగి రాదు. ప్రేమ పునాదులు కూడా గౌరవం మీదనే నిలబడుతాయి.

మీరు నెగిటివ్ విషయాల నుంచి ఎలా బయటపడతారు?

నాకు అసలే టైమ్ తక్కువ. కనుక ఎవ్వరి నెగిటివ్ విషయాలనూ పట్టించుకోను. వాటిని ఏమాత్రం చూడను. వినను. నాకు సంతోషాన్ని కలిగించే పనులనే చేయటానికి ప్రయత్నిస్తాను.

ఇప్పుడు మీకు ఏవైనా చిత్రాలకు 'నో' చెప్పటం సులభమేనా?

అవును. కాకపోతే దానికి కారణం తప్పక చెబుతాను. వేరే విషయాలు చర్చించను. కొత్త దర్శకులతో పని చేసే ముందు వారి రికార్డుని తప్పక చూస్తాను. ప్రముఖ దర్శకులతో పని చేసేటప్పుడు కూడా నేను కథను బాగా అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తాను.

నేడు దేశమంతటా సీఏఏ, ఎన్ఆర్సీపై ఆందోళనలు జరుగుతున్నాయి. దీని గురించి మీ అభిప్రాయాలు ఏమిటి?

నేను ఎల్లప్పుడూ అహింసను ప్రోత్సహిస్తాను. ప్రభుత్వం ఏదైనా నాకు సంబంధం లేదు. హింసను వ్యాప్తి చేసే వాళ్లు ఎక్కడి నుంచి వస్తారో తెలియదు, కానీ వారి ప్రభావం విద్యార్థులు, సామాన్య పౌరులపై పడుతుంది. ఏ క్యాంపస్‌లో అటాక్ జరిగిందో, కొన్నేళ్ల క్రితం నేను అదే క్యాంపస్‌లో చదువుకొని వచ్చాను.

అందుకే ఈ ఘటనలు నాకు బాధ కలిగించాయి. ఎందుకంటే ఒక క్యాంపస్‌లో ఇలాంటి హింస జరగటం బాధాకరం. ఏ ప్రభుత్వమైనా నిలబడి మరొకరిని చంపమని చెప్పదు. రాజకీయమైన ఆటలు నడుస్తుంటాయి. కానీ వాటికి విద్యార్థులు, సాధారణ ప్రజలని అంటగట్టడం సరికాదు.

అవార్డులపై మీకు నమ్మకం ఉందా?

2016 నాకు బాధాకరమైన సంవత్సరం. అంతకుముందు అవార్డులపై నమ్మకం బాగుండేది. 'పింక్' విడుదలయ్యాక అందరూ నాతో మీకు అవార్డు తప్పక వస్తుందన్నారు. కానీ అలాంటి ఛాయలు కూడా నాకు కనిపించలేదు. ఇప్పటికీ నన్ను జనం పింక్ గర్ల్' అని పిలుస్తున్నారు.

సుజిత్ సర్కార్ కూడా అవార్డ్ కోసం నన్ను డ్రెస్సు కుట్టించుకోమన్నారు. ఆ కుట్టించిన డ్రెస్సులు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. కానీ అవార్డు మాత్రం రాలేదు.

ఆ తర్వాత వాటిపై మనసు విరిగి పోయింది. 'సౌండ్ కి ఆంఖ్' చిత్రానికి అవార్డు లభించింది. సంతోషం కలిగింది. కానీ ఇప్పుడు ఆ థ్రిల్ లేదు.

- సోమా ఘోష్ ●

'ఇండియన్-2' సెట్‌లో భారీ ప్రమాదం

సౌత్ ఇండియన్ సూపర్ స్టార్ కమల్ హాసన్ రాబోయే చిత్రం 'ఇండియన్-2' షూటింగ్ చెన్నైలోని ఈవీపీ స్టూడియోలో జరుగుతోంది. సినిమా షూటింగ్ కోసం ఒక భారీ సెట్ రూపొందించారు. ఫిబ్రవరి 19న రాత్రి 'ఇండియన్-2' సినిమా సెట్‌లో గుండెలు అదిరే ఒక దుర్ఘటన జరిగింది. సెట్ రూపొందిస్తున్నప్పుడు క్రేన్ పై నుంచి ఒక లైట్ సెటప్ క్రూ ఒక్కసారిగా కింద పడింది.

సోషల్ మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం క్రేన్ పడిపోవడంతో ముగ్గురు అసిస్టెంట్ డైరక్టర్లు మృతి చెందారు. పదిమందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. డైరెక్టర్ శంకర్ దుర్ఘటన జరిగిన ప్రదేశానికి దగ్గరలోనే పని చేస్తూ, ఏదో విధంగా బయటపడ్డాడు.

ఇంత పెద్ద దుర్ఘటనలో 29 సంవత్సరాల పర్సనల్ అసిస్టెంట్ మధు, 34 సంవత్సరాల అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ చనిపోయారు. కమల్‌హాసన్ వెంటనే అక్కడికి చేరుకున్నాడు. క్షతగాత్రులను ఆసుపత్రికి పంపించే ఏర్పాట్లు చేసాడు.

ఈ విషయం గురించి కమల్ హాసన్ ట్విట్టర్‌లో 'నేను ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొన్నాను. వాటిని తట్టుకున్నాను. కానీ ఇది అన్నింటికంటే భయంకరమైనది. నేను ముగ్గురు అసిస్టెంట్లను కోల్పోయాను. వారి కుటుంబసభ్యులకు వచ్చిన కష్టం నేను పడే బాధ కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా ఉంటుంది. మా అందరి తరపున డీప్ కండోలెన్స్ చెబుతున్నాను' అని రాసాడు. 'ఇండియన్-2' సినిమా 1996లో విడుదలైన కమల్‌హాసన్ 'ఇండియన్'కి సీక్వెల్. ఇందులో కమల్‌హాసన్‌తోపాటు కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్‌సింగ్, సిద్ధార్థ్ కనిపించనున్నారు.

'బూందీరాయితా' ఫస్ట్ లుక్ లాంచ్

బాలీవుడ్‌లో సినిమా పోస్టర్ లేదా ఫస్ట్ లుక్ లాంచ్ చేయడం చాలా పాతదే. 25-30 సంవత్సరాల క్రితం కూడా చాలామంది సినిమా నటులు తమ స్క్రిప్ట్, కాస్టింగ్ ఫైనల్ చేసుకుని ఫోటో షూట్ చేయించే వాళ్లు. తమ సినిమాకి సంబంధించి అందమైన డిజైన్లు తయారు చేయించి ఫోటో సెట్ తయారుచేసే వారు. ఆ తర్వాత వాళ్లు సినిమా కోసం ప్రొడ్యూసర్, ఫైనాన్షియర్, డిస్ట్రిబ్యూటర్‌లను కలిసి తగిన ఏర్పాట్లు చేసుకునే వారు. ఇలా ఎంతోమంది సినిమాలు చేసారు.

ముంబై అంధేరీ (పశ్చిమం)లోని సినీసిటీలో కమల్ చంద్రా డైరెక్ట్ చేసిన సినిమా 'బూందీరాయితా' అందమైన పోస్టర్ ఫస్ట్ లుక్ లాంచ్ చేసారు. ఈ సినిమాలో హిమాంశు కోహ్లి, సోనాలీ సైగల్, రవి కిషన్ ముఖ్య పాత్రలో కనిపిస్తారు. నీరజ్ సూద్, అల్కా అమీన్, రాజేశ్ శర్మ, కుల్‌దీప్ భండారీ, నరేశ్ వోహరా, తనూజా గుప్తా, ఇస్లిన్ ప్రసాద్ కూడా ఉన్నారు.

ఈ సినిమాను రవి ఎస్.గుప్త నిర్మించాడు. కుల్‌దీప్ భండారీ సినిమాకి కో ప్రొడ్యూసర్. ఈ సినిమా రాధికా ఫిల్మ్స్ బ్యానర్ కింద తయారైంది. దీని ప్రచార బాధ్యతలు యూనివర్సల్ పీఆర్‌కి చెందిన పరాగ్ దేశాయ్ తీసుకున్నారు.

- శామీ.ఎమ్.ఇర్ఫాన్ ●

లేఖలు



మార్చి నెల సంచికలో కవర్ స్టోరీ 'కులాల ప్రస్తావనే లక్ష్యంగా పౌరసత్వ సవరణ చట్టం' ఎంతో విశ్లేషణాత్మకంగా కొనసాగింది. పౌరసత్వ చట్టం ఇప్పుడు ఎంత చర్చనీయాంశమైందంటే దీని గురించి ప్రపంచ దేశాల్లోనూ ఆలోచన మొదలైంది. ఇది కొందరికి ఇబ్బందిగా అనిపించినా, భవిష్యత్ తరాల కోసం అవసరమే. దీని అమలు వెనుక భాజపా ఎజెండా ఉందని చెప్పుకున్నా అసలు సిసలైన భారతీయులకు మాత్రం సరైన ప్రయోజనం లభిస్తుంది.

- రాజశేఖర్, వనపర్తి

●

మార్చి 'సలిల' ఎంతో బాగుంది. ఈ సంచికలో మోసాలకు గురయ్యే అబ్బాయిల గురించిన వ్యాసం చదివి ఆశ్చర్యపోయాము. 'పెళ్లి' పేరుతో ఆడపిల్లలు ఇంత మోసం చేసే స్థాయికి వెళ్లడం విచారకరం. పెళ్లిని కూడా వ్యాపారంగా మార్చివేయడం దురదృష్టకరం. అబ్బాయిల బలహీనతను అడ్డుగా పెట్టుకుని అమ్మాయిలు, అమ్మాయిల తల్లిదండ్రులు కూడా ఈ మోసాలలో పాలు పంచుకోవడం సిగ్గు చేటు.

- శివశ్వేత, నరసాపురం

●

'చెప్పనా లేము, భరించనూ లేము' ఆర్టికల్ చాలా బాగుంది. ఇలాంటి విషయాలు ఎవరూ ఎక్కడా బయటకు చెప్పుకోలేరు. చెప్పుకుంటే ఎక్కడ తాము బయట పడతామేమోనన్న భయం. సెక్స్ విషయాలు రకరకాల మాధ్యమాలతో ఇప్పటి తరం తెలుసుకుంటున్నా, వారికి సరైన గైడెన్స్ దొరకడం లేదు. యూట్యూబ్‌లలో పరిష్కారాలు ఫలించడం లేదన్నది డాక్టర్ల అభిప్రాయం. ఇలాంటి వాటికి కేవలం ముద్రణా మాధ్యమమే చక్కని పరిష్కారంగా నిలుస్తుంది. దీనికి సాధికారత కూడా ఉంటుంది. ఈ పని పీరియాడికల్స్ చేయగలుగుతాయి. 'సలిల'లో ఇంత ఇన్‌ఫర్మేటివ్ ఆర్టికల్ ఇవ్వడం అభినందనీయం.

- వెంకట నారాయణ, సూర్యాపేట

●

'సలిల'లో కథలు బాగుంటున్నాయి. 'పడవ ఎక్కిన బండి' కథ ఆలోచనాత్మకంగా ఉంది. ఒక స్త్రీ తలచుకుంటే ఎంత పనిచేస్తుందో, తన శత్రువుని సైతం ఎలా విస్మయానికి గురిచేస్తుందో ఈ కథ తెలియచేసింది. ఒకరు తనకు నష్టం కలిగించాలని చూసినా తాను మాత్రం ఒక న్యాయమూర్తిలా ప్రవర్తించడం అభినందనీయం.

- ఎమ్.చంద్రశేఖర్, నెల్లూరు

●

'సలిల' మార్చి సంచికలో 'పోస్టర్ వార్‌లో ఎన్నికల సందడి' చదివాక మాకు ఆ ఎన్నికల యుద్ధమంతా కళ్ల ముందు కనిపించినట్లు అనిపించింది. నిజమే. ప్రచారంలో పోస్టర్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఇక స్లోగన్లు అయితే 'స్లో-గన్' లాగా పనిచేస్తాయి. మన దేశంలో స్వాతంత్ర్య పోరాటకాలం నుంచి ఈ స్లోగన్‌లు ఎంతో ప్రభావవంతంగా పని చేసాయి. ఇప్పటికీ చేస్తున్నాయి కూడా. ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య చనిపోయి నప్పుడు పేరున్న ఒక దినపత్రిక ఒక స్లోగన్‌తో మొదటి పేజీలో పెద్ద వెడ్డింగ్‌తో బ్యానర్ ఐటం పెట్టింది. 'గరీబోళ్ల బిడ్డ నిను మరవదు ఈ గడ్డ' అని పెట్టిన ఈ హెడ్డింగ్‌కి విపరీతమైన స్పందన వచ్చింది. అభిమానులు అందరూ ఆ పేపర్‌ని ప్రముఖంగా చూపిస్తూ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. స్లోగన్ నేరుగా కావచ్చు. పరోక్షంగా కావచ్చు అది చాలా ప్రభావవంతంగా పని చేస్తుంది.

- రాజశేఖర్, హైదరాబాద్

●

'సలిల'లో సంపాదకీయాలు ఎంతో బాగుంటున్నాయి. 'ఐశ్వర్య రాజేష్' ఇంటర్వ్యూ బాగుంది. వెండి తెర ప్రపంచం బిట్స్ బాగున్నాయి. 'బికినీలో ఊరించే అందాలుసూపర్బ్. కాల్‌గర్ల్స్ స్టోరీలో గ్రామీణ ప్రాంతాల వెనుకబడిన వర్గాల యువకులు ఎలా వారి వలలో పడతారో చాలా చక్కగా తెలియచెప్పారు. అభినందనలు.

- సుకుమార్, విశాఖపట్టణం ●

STOMAFIT®

ట్యాబ్లెట్ & లిక్విడ్

SUNCARE
A WHO GMP COMPANY
SURE SAFE SECURE

పొట్టను ఫిట్‌గా ఉంచుకోండి... పొట్ట ఫిట్... మీరు ఫిట్

ప్రభావవంతమైన బిస్మత్

పెప్టిక్ అల్సర్, హెచ్.పైలోరీ సంబంధిత ఇతర సమస్యలకు మార్కెట్‌లో ఉన్న యాంటీ బయోటిక్ మందులు, యాంటాసిడ్‌లు కొంతసేపు ఉపశమనం కలిగిస్తాయి, కానీ సమస్య అలాగే ఉండిపోతుంది. ఇలాంటప్పుడు స్టోమాఫిట్‌లో గల బిస్మత్ సమస్యను పెరగకుండా ఆపటంతో పాటు, దాన్ని తగ్గించటానికీ సహాయపడుతుంది. దీన్ని వాడాక జీర్ణక్రియ కూడా చురుగ్గా పని చేయటం మొదలవుతుంది.

ఆస్ట్రేలియాకు చెందిన డా॥బెరీ.జె.మార్షల్ ఈ మందులోని క్రియాశీల రసాయనం బిస్మత్‌ను వాడి హెచ్.పైలోరీని మూలాల నుంచి తొలగించటంలో సఫలీకృతమైనందుకు 2005లో మెడిసిన్ విభాగంలో నోబెల్ పురస్కారం పొందారు.

మొదటి డోసుతోనే ఫలితాలు ప్రారంభం

2 చెమ్చాలు / 2 ట్యాబ్లెట్లు రోజుకు 3 సార్లు తిన్న తర్వాత అరకప్పు నీటితో 4 వారాలు వాడండి.

అజీర్తి గ్యాస్ ఎసిడిటీ నుంచి విముక్తి

100 మి.లీ., 200 మి.లీ., 450. మి.లీ.లలో లభిస్తుంది

Please contact for more information :
SUNCARE FORMULATIONS PVT. LTD.
Ph.: 8447977889/999, 011-46108735, Mail : info@stomafit.com
For Free Home Delivery 8447977999

Licenced to Post Without Pre Payment (REGISTERED)RNI DELTEL/2003/9233DL(C)-14/1097/2018-20 Saras Salil (Telugu) April
P.O. SRT Nagar, ND-55 Posting Dt. 27 to 03, Published on 15/03/2020 Pgs. 32

PARLE®

Snack & Win#

GRAND PRIZE

ROYAL ENFIELD
INTERCEPTOR 650

MORE THAN 100 EXCITING PRIZES DAILY

MOVIE VOUCHERS

T&C apply. Images are for visual representation only. Actual products may differ from those shown above.

*For Net Weight Parle's Wafers Piri Piri 27g, **For Net Wt. Parle Chatkeens Moong Dal 30+6g, ***For Net Wt. Parle FullToss Tangy Tomato 50g